పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 38 | శనివారం 9-5-2026 | పేజీలు 12 | వెల 5/-

# ఏడాదిన్నరలో కృష్ణా జలాలు

## రెండు నెలల్లో వికారాబాద్-కృష్ణా రైల్వే లైను

- టేకుల్‌కోడ్ వద్ద సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం
- లగచర్ల పార్కుకు పెద్ద పెద్ద పరిశ్రమలు
- 'కొడంగల్'ను బంగారు తునక చేసుకుందాం
- నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- కొడంగల్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్
- 3 ఆలయాల పునరుద్ధరణ, 430 పడకల ఆస్పత్రి
- నిర్మాణ పనులకు మంత్రులతో కలిసి భూమిపూజ



**వికారాబాద్, మే 8 మీడియా టుడే**
"పెద్ద కుర్చీయే ఉంది. ఏ పని కావాలన్నా చేసుకోవచ్చు. రెండేళ్లలో కొడంగల్ నియోజకవర్గాన్ని బంగారు తునకలా.. దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ఏడాదిన్నరలోపు పూర్తి చేసి కృష్ణా జలాలను కొడంగల్‌కు తీసుకు వస్తామని చెప్పారు. ఈ పథకం పనులు వేగవంతం చేసేందుకు భూసేకరణ బాధ్యతను మంత్రి శ్రీహరికి అప్పగిస్తే నెల రోజుల్లోనే 98 శాతం పూర్తి చే శారన్నారు. ఎత్తిపోతల పథకానికి ఇక ఎలాంటి అడ్డంకులు లేవని, ఎప్పుడంటే అప్పుడు నిధులు మంజూరు చేస్తామని, కొడంగల్ భూములు కృష్ణా జలాలతో తడవాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కొడంగల్‌లో రూ.110 కోట్లతో శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు సీఎం రేవంత్ శుక్రవారం భూమి పూజ చేశారు. దౌల్తాబాద్‌లో రూ.2.16 కోట్లతో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, కోస్గిలో రూ.2 కోట్లతో వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణం, హకీంపేట్‌లో రూ.255 కోట్లతో నిర్మించనున్న 430 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులకు ఆయన అక్కడే భూమి పూజ చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. "కొడంగల్ నుంచి అనేక మంది వలసలు పోయారు. ఇది రాష్ట్రంలోనే ఎత్తయిన ప్రాంతం. నీళ్లు వచ్చే అవకాశం లేదు. కందులు తప్ప వడ్లు పండించే పరిస్థితి లేదు. ఇందిరమ్మ ఇళ్లు కూడా కట్టుకోలేని అమాయకత్వం కొడంగల్ ప్రజలది. ఇప్పుడు దేశంలో అభివృద్ధి చెందిన నియోజకవర్గాన్ని ఎవరైనా చూడాలనుకుంటే కొడంగల్‌కు వెళ్లి రావాలనిపించేలా.. ఇతరులు అసూయ పడేలా అభివృద్ధి చేసుకుందాం" అని పిలుపునిచ్చారు. వికారాబాద్ రైల్వే లైన్ ప్రక్రియ 90 శాతం పూర్తయిందని, మరో రెండు నెలల్లో రైల్వే లైన్ పనులు కూడా ప్రారంభం కానున్నాయని చెప్పారు. కొడంగల్ ప్రాంతంలో సున్నపు రాయి నిక్షేపాలు అధికంగా ఉన్నాయని, ఆరు నెలల్లో టేకుల్‌కోడ్ వద్ద సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం కాబోతోందని, తద్వారా ఎంతో మందికి ఉపాధి లభించనుందని తెలిపారు. రెండేళ్లలో దేశంలోని పెద్ద, పెద్ద పరిశ్రమలు లగచర్ల మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్‌కు రానున్నాయని, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి కోస్గి వరకు 330 ఫీట్ల రహదారి నిర్మాణం జరగనుందని చెప్పారు. కొడంగల్ ప్రాంతం ఇప్పుడు ఎడ్యుకేషన్ హబ్‌గా మారబోతోందని, లగచర్ల వద్ద 220 ఎకరాలను కేటాయిస్తున్నామని తెలిపారు. మెడికల్, ఇంజనీరింగ్, నర్సింగ్ కాలేజీలు, పాలిటెక్నిక్, సైనిక్ స్కూల్ వంటి విద్యా సంస్థలు కొడంగల్‌లో ఏర్పాటవుతున్నాయని, ఉన్నత చదువులకు రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు కొడంగల్‌కు వచ్చేలా చేస్తున్నామని చెప్పారు. అన్ని అభివృద్ధి పనులను 2027 డిసెంబరుకు పూర్తి చేయాల్సిందేనని అధికారులను ఆదేశించారు. కొడంగల్‌లోని శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయం తెలంగాణతోపాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రజలకు కూడా పేదల తిరుపతిగా పేరుగాంచిందని గుర్తు చేశారు. ఆలయ పునర్నిర్మాణ పనుల్లో భాగం కావడం తన జన్మలో మళ్లీ రాని అవకాశమని, ఈ దేవాలయం పేరు ప్రతిష్ఠలను జాతీయ స్థాయిలో నిలబెట్టడానికి పునర్నిర్మాణం ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. తిరుపతిలో ఏ సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహిస్తారో అదే సంప్రదాయం ప్రకారం కొడంగల్ దేవాలయంలో పూజలు కొనసాగాలని స్పష్టం చేశారు.

# బెంగాల్ సీఎం.. సువేందు

- బీజేపీఎల్పీ నేతగా ఎన్నిక
- ప్రకటించిన అమిత్ షా
- గవర్నర్‌ను కలిసిన సువేందు
- నేడు కోల్‌కతాలో ప్రమాణం
- హాజరు కానున్న ప్రధాని మోదీ



**కోల్‌కతా, మే 8: మీడియా టుడే**
పదిహేనేళ్లుగా అధికారంలో ఉన్న తృణమూల్ కాంగట?(్రను ఓడించి పశ్చిమబెంగాల్‌లో విజయం సాధించినబీజేపీ.. సువేందు అధికారిని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రకటించింది. శుక్రవారం ఇక్కడ జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో.. పార్టీ సీనియర్ నేత, బెంగాల్‌లో బీజేపీ మాజీ అధ్యక్షుడు దిలీప్ ఘోష్ సువేందు అధికారి పేరును ప్రతిపాదించారు. ఈ భేటీకి కేంద్రహోం మంత్రి అమిత్ షా పరిశీలకుడిగా, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ సహ పరిశీలకుడిగా హాజరయ్యారు. సమావేశం అనంతరం.. పశ్చిమబెంగాల్ బీజేపీ శాసన సభా పక్ష నేతగా సువేందు అధికారి ఎన్నికైన ట్టు అమిత్ షా ప్రకటించారు. రాష్ట్రంలో కమ్యూనిస్టుల పాలనలో ఏర్పడిన భయానక వాతావరణం మమత హయాంలో మరింత దారుణంగా తయారైందని.. ఓటు వేయడమే అసాధ్యంగా మారిన పరిస్థితి ఏర్పడిందని.. అలాంటి పరిస్థితుల్లో బీజేపీని, తమ నాయకుడు నరేంద్ర మోదీని నమ్మి, ఇంతటి ఘనవిజయాన్ని అందించిన పశ్చిమ బెంగాల్ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. "ఇది శామాప్రసాద్ ముఖర్జీ ప్రభుత్వం" అని పేర్కొన్నారు. సువేందు అధికారి కూడా భావోద్వేగంతో.. 'ఇది భొయ్ అవుట్ భరోసా ఇన్ సమయం' అని వ్యాఖ్యానించారు. 'భయం పోయి నమ్మకం రావాలి' అనే సమయం వచ్చిందని దీని అర్థం. తనకు ఈ అవకాశాన్ని కల్పించిన అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో తొలిసారిగా పశ్చిమ బెంగాల్‌ను అధికా రంలోకి తెచ్చిన అమిత్ షాను.. ఆధునిక భారతంలో అభినవ చాణక్యుడిగా అభివర్ణించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ నాయకుడు నరేంద్ర మోదీ బెంగాల్ ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చారని.. వాటిన్నింటినీ నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని పేర్కొన్నారు. కాగా.. శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన రెండు గంటల్లోపే .. సువేందు అధికారి బెంగాల్ గవ ర్నర్ ఆర్ఎన్ రవిని కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతి కోరారు. ఇక.. కోల్‌కతాలోని చారిత్రక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం ఉదయం 11 గంటలకు సువేందు అధికారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయ నున్నారు. ప్రధాని మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు.

## మోదీ సభతో రాష్ట్ర రాజకీయాల్లో

# పెనుమార్పులు!

- 2, 3 నెలల్లోనే మార్పులు చూస్తారు
- మోదీ సభను విజయవంతం చేయండి
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పిలుపు
- మోదీతో కలిసి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం రేవంత్



**హైద్రాబాద్,మే 8 మీడియా టుడే**
రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులకు ప్రధాని మోదీ పర్యటన అంకురార్పణ చేయబోతోందని బీజేపీ నేతలు చెబుతున్నారు. ఆయన పర్యటన తర్వాత రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారబోతున్నాయని అంటున్నారు. అది కూడా రెండుమూడు నెలల్లోనే జరగబోతోందని పేర్కొంటున్నారు. వ్యూహాత్మకంగానే ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో మోదీ బహిరంగసభను ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు. బెంగాల్‌లో పార్టీ విజయ బావుటా ఎగురవేయబోతున్నట్లు స్పష్టత వచ్చిన రోజే తెలంగాణలో సభను ఖరారు చేసినట్లు ఆ పార్టీ ముఖ్యనేత ఒకరు చెప్పారు. అస్సాం, బెంగాల్‌లో సాధించిన విజయ పరంపరను తెలంగాణలో కొనసాగించేందుకు అంతర్గత కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. 'రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు అనుసరించబోయే కార్యాచరణలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ దశలవారీగా పర్యటించబోతున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌తో పాటు పార్టీ అగ్రనాయకులు విస్తృత పర్యటనలు చేయబోతున్నారు. ఇక్కడ పార్టీ కార్యక్రమాలను అగ్రనాయకులు స్వయంగా పర్యవేక్షించనున్నారు' అని పార్టీ కీలక నేత ఒకరు వెల్లడించారు. ఆదివారం సాయంత్రం సికింద్రాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో జరిగే సభలో ప్రధాని పాల్గొంటారు. ప్రధాని మోదీ రాష్ట్రంలో దాదాపు రూ.8 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఆదివారం మధ్యాహ్నం 2.40 గంటలకు ప్రత్యేక విమానంలో ఆయన హైదరాబాద్ చేరుకుంటారు. హెచ్ఐసీసీలో జరిగే అధికారిక కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచే జహీరాబాద్ ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ, ఎన్‌హెచ్-167 (గూడబల్లేరు-మహబూబ్‌నగర్) విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తారు. పీఎం మిత్ర మెగా టెక్స్‌టైల్ పార్కు (వరంగల్)తో పాటు మల్కాపూర్ గ్రీన్‌ఫీల్డ్ పెట్రో టెర్మినల్‌ను ప్రారంభిస్తారు. కాజీపేట-విజయవాడ మల్టీ ట్రాక్ ప్రాజెక్టు (118 కి.మీ.), కాజీపేట ఆర్‌యూబీ బైపాస్ లైన్ (21 కి.మీ.లు)ను జాతికి అంకితం చేస్తారు. ప్రధాని పాల్గొనే అధికారిక కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొంటారు. ఈ సందర్భంగా తాము తుమ్మిడిహెట్టి వద్ద బరాజ్‌ను 150 మీటర్ల ఎత్తులో నిర్మించుకొనేందుకు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ప్రధానికి సీఎం వినతిపత్రం అందించే అవకాశం ఉందని సమాచారం.

# క్షేత్రస్థాయికి కలెక్టర్లు..

- ఇక ప్రతి శుక్రవారం ఫీల్డ్ గ్రీవెన్స్ డే
- నెలలో 4 రోజులు నియోజకవర్గంలోనే..
- ప్రజాప్రతినిధులనూ కలుపుకొని పోండి
- దీనికోసం ఒకే రోజుకు వీసీలు కుదింపు
- బ్రాండ్.. ప్రజా విశ్వాసం.. రెండూ ముఖ్యమే
- టెక్నాలజీకి అలవాటుపడి సున్నితత్వం కరువు
- మంత్రులు సహా అందరి పనితీరు మారాల్సిందే
- ఫైళ్ల క్లియరెన్స్ కాల వ్యవధి బాగా తగ్గాలి
- రెండు రోజుల్లో అర్జీ డిస్పోజ్ కావాల్సిందే
- ఏం కావాలో తీసుకోండి.. ఫలితాలు చూపండి
- కలెక్టర్లకు తేల్చిచెప్పిన సీఎం చంద్రబాబు





**అమరావతి, మే 8 మీడియా టుడే**
ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లే, ప్రతి శుక్రవారం నియోజకవర్గాల్లో అర్జీలు స్వీకరించాలని కలెక్టర్లను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఆరోజును ఫీల్డ్ గ్రీవెన్స్ డేగా ఆయన ప్రకటించారు. టెక్నాలజీకి బాగా అలవాటుపడిపోవడంతో అధికారుల్లో మానవ సున్నితత్వం కొరవడుతోందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఏపీకి బ్రాండ్ రావడంతోపాటు ప్రజల్లో విశ్వాసం పెరగడం కూడా ముఖ్యమేనని రెండురోజుల సదస్సులో కలెక్టర్లకు, మంత్రులకు ఆయన దిశానిర్దేశం చేశారు. "ఫిర్యాదుల విషయంలో సింగపూర్ మోడల్‌ను అనుసరించాలి. నియోజకవర్గాల సందర్శనలో ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములను చేసుకోండి.." అని స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ కోసం ప్రజాదర్బార్‌లాంటి ఓ వేదికను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. నియోజకవర్గాల సందర్శనను కలెక్టర్లకు తప్పనిసరి చేస్తున్నామని అన్నారు. "ఒక నియోజకవర్గాన్ని ఎంచుకుని నెలలో నాలుగుసార్లు సందర్శించాలి. సమస్యల పరిష్కారానికి కలెక్టర్లే క్షేత్రాస్థాయికి వెళ్లాలి. దీనికోసం వీడియోకాన్ఫరెన్సులు ఇకపై ఒక్క రోజుకు పరిమితం చేద్దాం." అని సీఎం తెలిపారు. ఫిర్యాదును డిస్పోజ్ చేసే పద్ధతి మారాల్సిందేనన్నారు. "కొంత మంది 20, 30 రోజులు వారి వద్ద పెట్టుకుని చివరరోజున ఏదో ఒక అధికారికి పంపించి ఫిర్యాదును డిస్పోజ్ చేస్తున్నారు. అది సరికాదు. ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించుకుని అర్జీలను వేగంగా పరిష్కరించాలి. ఒకే తరహా ఫిర్యాదులు పదేపదే వస్తుంటే, ఫిర్యాదుదారును పిలిపించి కౌన్సెలింగ్ ఇవ్వాలి" అన్నారు. డిసెంబరు నాటికి వంద శాతం ప్రభుత్వ సేవలు వాట్స?ప్‌లో అందించేలా చూడాలని సీఎం నిర్దేశించారు. రాష్ట్రంలో 34 శాతం కుటుంబాలకు స్మార్ట్‌ఫోన్లు లేవని అధికారులు తెలపగా, వారందరికి ఏ విధంగా ఫోన్ సౌకర్యం కల్పించాలో ఆలోచించాలని మంత్రి లోకేశ్‌కు సూచించారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రాసీజర్స్ సులభతరం కావాలని, కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉంటే ఎంత టైమ్ వృథా అవుతుందో ఆలోచించాలని ముఖ్యమంత్రి సూచించారు. "సమీకృత సాంకేతిక విధానం వల్ల పాలన సులభతరం అవుతుంది. వాట్సాప్ గవర్నెన్సు మనమిత్ర ద్వారా పౌరసేవలపై ప్రజలకు శిక్షణ ఇస్తున్నాం. 90 శాతం ప్రభుత్వ సేవలు వాట్స?ప్‌లో అందుబాటులో ఉన్నాయి. ఆన్‌లైన్ సేవల ద్వారా అవినీతితో పాటు దుర్వినియోగాన్ని తగ్గించగలుగుతాం. అవేర్ 2.0 నుంచి వచ్చే సమాచారాన్ని క్రోడీకరించుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలి. పిడుగుల హెచ్చరికలు జారీ చేయడంలో ఇంకా పరిణతి సాధించాలి. తుఫాన్ల హెచ్చరికల సమయంలో నేరుగా మొబైళ్లకే మెసేజ్‌లు పంపించాలి. తుఫాన్ల హెచ్చరికలను స్వర్ణగ్రామ, వార్డుల ద్వారా కూడా పంపించాలి." అని సీఎం ఆదేశించారు. అర్బన్ డెవల్‌పమెంట్ అథారిటీల్లో అక్రమ కట్టడాలపై దృష్టిపెట్టాలని, అడ్మినిస్ట్రేషన్ ఒకే ప్లాట్ ఫాం నుంచి నడిచేలా చూడాలని సూచించారు. ప్రభుత్వా శాఖలకు సంబంధించిన కేపీఐలతో ఓ డ్యాష్ బోర్డు తయారు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ తెలిపా రు. రోజువారీ లక్ష్యాలను ఈ డ్యాష్ బోర్డు నుంచి గుర్తించి దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు.

# జలాల పేరిట బీఆర్ఎస్ దోపిడీ

- ఆంధ్రోళ్లను తిట్టి ఓట్లు.. ప్రాజెక్టుల పేర కమీషన్లు దండుకున్నారు
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభలో కవిత



**షాద్‌నగర్, మే 8 : మీడియా టుడే**
"ఆంధ్రోళ్లను తిట్టి ఓట్లు దండుకున్న బీఆర్ఎస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టుల పేరిట కమీషన్లు దండుకుంది. పదేళ్ల అధికారంలో జలాల పేరుతో దోపిడీకి పాల్పడింది. అంతే తప్ప.. పాలమూరు- రంగారెడ్డి జిల్లాలో ఒక్క ఎకరానికి కూడా సాగునీరు అందించలేదు. కనీసం 50 శాతం పనులు కూడా పూర్తి చేయలేదు. ప్రాజెక్టుల పేరుతో ఓ గుంటనక్క కమీషన్లు మింగేసింది. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై డిజైన్లను మార్పు చేసింది" అని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణానికి రూ.33 వేల కోట్లు ఖర్చు చేసి కనీసం 33 ఎకరాలకు కూడా సాగు నీరు అందించలేదని దుయ్యబట్టారు. రంగారెడ్డి జిల్లా జిల్లేడ్- చౌదరిగూడ మండల కేంద్రంలో శుక్రవారం 'రంగారెడ్డి- పాలమూరు ప్రాజెక్టు సాధన సభ'ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. "జూరాల నుంచి కృష్ణా జలాలను వాడుకునేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి చివరి ఆశాకిరణం కిరణ్‌కుమార్‌రెడ్డి జీవో నంబరు 72 ఇచ్చారు. కానీ బీఆర్ఎస్ బేషజాలకు పోయి సోర్స్ పాయింట్‌ను శ్రీశైలానికి మార్చింది. క్షమించరాని నేరం చేసింది. పాలమూరు, రంగారెడ్డి జిల్లా ప్రజల ఆశలను బొంద పెట్టింది. అప్రోచ్ చానల్ 140 మీటర్లు ఉండాల్సి ఉంటే.. 50 మీటర్లకు కుదించింది. ఓ గుంటనక్క కమీషన్ల కోసం ఇదంతా చేసింది" అని మండిపడ్డారు. కమీషన్ల కోసం నీళ్లు తీసుకునే ఎత్తును కూడా పెంచడం దుర్మార్గమన్నారు. సోర్స్ పాయింట్‌ను శ్రీశైలానికి మార్చడం ద్వారా మనకు ఆంధ్రోళ్లతో పంచాయితీ అవుతోందన్నారు. ఈ 12 ఏళ్లలో కృష్ణా నది నుంచి పాలమూరు ఆయకట్టుకు చుక్క నీరు అందించలేదని, రాష్ట్రంలో ఇతర ప్రాజెక్టుల పరిస్థితి కూడా ఇలానే ఉందని మండిపడ్డారు. కొన్ని జిల్లాలకు ఒక్క ఎకరానికి కూడా కొత్తగా నీళ్లు ఇవ్వలేదన్నారు. స్వరాష్ట్రం కోసం ఉద్యమించిన ప్రతి ఒక్కరూ రాబోయే రోజుల్లో నీటి యుద్ధానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తాము అధికారంలోకి వస్తే పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు కింద 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తే రంగారెడ్డి జిల్లాలో 4 లక్షలు, మహబూబ్‌నగర్ జిల్లాలో 7 లక్షల ఎకరాలకు నీళ్లు అందించవచ్చన్నారు. ఈ పనులను దసరాలోపు ప్రారంభించకపోతే పాదయాత్ర చేసి కాంగ్రెస్ ను ఎండగడతామని హెచ్చరించారు.

# అస్సాం సీఎంగా హిమాంత 12న ప్రమాణ స్వీకారం

**గువాహటి, మే 8: మీడియా టుడే**



అస్సాం ముఖ్యమంత్రిగా హిమాంత బిశ్వశర్మ ఈ నెల 12న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయన సీఎం పదవి చేపట్టనుండడం వరుసగా రెండోసారి కావడం విశేషం. అంతకుముందు బీజేపీ లెజిస్లేచర్ పార్టీ ఈ నెల 10న సమావేశమయి నాయకుడిని ఎన్నుకోనుంది. ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం లాంఛనప్రాయమే కానుంది. అనంతరం ఆయన పేరును ఆమోదిస్తూ మిత్ర పక్షాలైన బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్, అసోం గణపరిషత్‌లు తీర్మానాలు చేయనున్నాయి. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షాతోపాటు, ఎన్‌డీఏ కూటమి ముఖ్యమంత్రులు, పారిశ్రామికవేత్తలు హాజరుకానున్నారు.

# రైతులకు సర్కార్ భరోసా

**తడిసిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం**

**వరి కొనుగోలు స్వయంగా పరిశీలించిన ఆత్మ చైర్మన్ కర్ల అరుణ**

**మాజీ మండల అధ్యక్షులు చిటమట రఘు**



**ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం మే 08( మీడియా టుడే )** ఏటూరునాగారశీ అకాల వర్షాల నేపథ్యంలో వరి రైతులు ఆందోళన చెందవద్దని, తడిసిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆత్మ చైర్మన్ కర్ల అరుణ మరియు మాజీ మండల అధ్యక్షులు చిటమట రఘు ధీమా వ్యక్తం చేశారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శు క్రవారం వారు స్వయంగా పరిశీలించారు.

**క్షేత్రస్థాయిలో పరిశీలన రైతులతో ముఖాముఖి**

వర్షాల వల్ల ధాన్యం తడిసి ఇబ్బందులు పడుతున్న రైతులను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. వర్షాల నుండి ధాన్యాన్ని రక్షించుకోవడానికి అవసరమైన టార్పాలిన్లు, తూర్పాల మిషన్లను అందుబాటులో ఉంచేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు.తడిసిన ధాన్యం సేకరణఅకాల వర్షాలకు తడిసినా సరే, రైతులు నష్టపోకుండా ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. బోనస్ మరియు భరోసా సన్న వడ్లకు క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాని దేనని, రైతు భరోసా కింద ఎకరానికి రూ. 12,000 అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.రుణమాఫీ ఇప్పటికే రూ. 2 లక్షల రుణమాఫీ చేసి రైతు పక్షపాతిగా నిలిచిన చరిత్ర తమ ప్రభుత్వానిదని గుర్తుచేశారు.పంట నష్టపరిహారం ఒకవేళ అకాల వర్షాల వల్ల పంట పూర్తిస్థాయిలో నష్టపోతే, ప్రభుత్వం పరిహారం చెల్లించడానికి సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు.మంత్రి సీతక్క అండగా ఉంటారురైతులకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం మరియు స్థానిక మంత్రి సీతక్క ఎల్లప్పుడూ అండగా ఉంటారని నాయకులు పేర్కొన్నారు. అకాల వర్షాల సమయంలో రైతులు అధైర్యపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సునార్కని శ్రీను, కందుకూరి రతన్ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి.**



**ములుగు జిల్లా మే 08(మీడియా టుడే)** ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. హెచ్.మహేందర్.జి. సంబధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి తన ఛాంబర్ లో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ అంశాలపై జిల్లా అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు 13.05.2026 నుండి 21.05.2026, ప్రాక్టికల్ పరీక్షలు 22.05.2026 నుండి 25.05.2026 వరకు జరగనున్నాయని తెలిపారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని, పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసామని, పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, బందోబస్తు, ఆర్టీసీ బస్సు సౌకర్యం, పోస్టల్ సేవలు తదితర అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ జనరల్ విభాగంలో 1050 మంది, వొకేషనల్ విభాగంలో 39 మంది, ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 227 మంది, వొకేషనల్ విభాగంలో 19 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఐ.ఇ.ఓ నాయిని వీరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మే 10 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు అవకాశం

**ఈ నెల 11 నుంచి జిల్లాలో హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ప్రారంభం**

**జనగణనపై అవగాహనకు వాక్ కార్యక్రమం - జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా మే 08(మీడియా టుడే)** జన గణనలో భాగంగా మొట్టమొదటి దశ హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ఈ నెల 11వ తేదీ నుండి వచ్చే నెల 9వ తేదీ వరకు నెల రోజుల పాటు జిల్లాలో జరగనుందని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.జనగణన--2027లో ప్రతి పౌరుడు స్వయంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకునేలా జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు జనగణనపై శుక్రవారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయం వద్ద "జనగణన అవగాహన వాక్" ను చేపట్టారు. ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరై, జనగణన అవగాహన వాక్ ను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సెల్ఫ్ ఎన్యుమరేషన్ సౌకర్యాన్ని మే 10వ తేదీ వరకు తమ వ్యక్తిగత సెల్ ఫోన్ లేదా ల్యాప్‌టాప్ ద్వారా, ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చుని, పూర్తయిన తర్వాత ఒక యూనిక్ ఐడీ జనరేట్ అవుతుందని, అందరూ ఈ స్వీయ గణనలో నమోదు చేసుకోవాలని కోరారు. ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ఆ ఐడీ చూపిస్తే సరిపోతుందని అన్నారు.ఈ గృహ గణనలో భాగంగా ఎన్యుమరేటర్లు సుమారు 33 ప్రశ్నలు అడుగుతారని, ఇంట్లో మంచినీటి సౌకర్యం, కారు, టీవీ, సెల్ ఫోన్ వంటి పలు కనీస సౌకర్యాల గురించి సమాచారం నమోదు చేస్తారని తెలిపారు.ప్రజలు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని, సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలను ఆర్టీఐ చట్టం కింద కూడా ఎవరికీ ఇచ్చే అవకాశం ఉండదని తెలిపారు.ఈ హౌస్ లిస్టింగ్ 2027 ఫిబ్రవరిలో జరిగే ప్రధాన జనాభా గణనకు మొదటి దశ అని, ఎన్యుమరేటర్లు అడిగే ప్రశ్నలకు ప్రజలు సరైన సమాధానాలు చెప్పి సహకరించాలని, ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.అదే విధంగా జనగణనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన అవగాహన వాక్‌లో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్.జి,ఆర్డీఓ వెంకటేష్,వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు,తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈవోలు,సిబ్బంది,యువత, విద్యార్థులు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో జాప్యం వద్దు

**కలెక్టర్ అంకిత్- సుజాతనగర్ ఆరోగ్య కేంద్రం, ధాన్యం కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే8(మీడియా టుడే):** సుజాతనగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మిక ంగా పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, కొనుగోలు ప్రక్రియపై సమగ్రంగా ఆరా తీశారు.మొదటగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ విభాగాలు, మందుల గది, రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించారు. రక్తపరీక్షలు, ల్యాబ్ సేవలు, మందుల నిల్వలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు.అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, కొనుగోలు ప్రక్రియ, నిల్వలు, రవాణా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ధాన్యం, మొక్కజొన్న నిల్వలను పరిశీలించి కొనుగోలులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ధాన్యం తేమ శాతాన్ని స్వయంగా తనిఖీ చేసిన కలెక్టర్, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు రోజుల తరబడి కేంద్రాల వద్ద వేచి ఉండకుండా చూడాలని తెలిపారు.మొక్కజొన్న రవాణాకు లారీలు సరిపోవడం లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే తగినన్ని లారీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పి.ఆర్-126 రకం ధాన్యంలో "పిన్ పాయింట్ డ్యామేజ్" కారణంగా రైస్ మిల్లర్లు ధాన్యం స్వీకరించడం లేదని రైతులు వివరించ ́గా, సమస్య పరిష్కారానికి రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, తాగునీరు, తేమ కొలిచే పరికరాలు అందుబాటులో ఉండాలని సూచించారు. ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు తీసుకొని కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.అధికారులు కేంద్రాల్లో అందుబాటులో ఉండి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రవాణా, నిల్వ, లోడింగ్ అంశాల్లో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో భారతి, వైద్య అధికారులు డాక్టర్ రమేష్ కొనుగోలు కేంద్రం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముల్కలపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి హనుమత్ సమేత విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి మహా అన్నదాన కార్యక్రమం చేపట్టిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



**గుర్రంపోడు మండలం,నల్లగొండ జిల్లా మీడియా టు డే--** గుర్రంపోడు మండలం, ముల్కలపల్లి గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి లింగస్వామి మరియు ఆలయ కమిటీ కోరిక మేరకు వారి సమక్షంలో శ్రీ సీతారామచంద్ర స్వామి హనుమత్ సమేత విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి మహా అన్నదాన కార్యక్రమం చేపట్టిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డివీరితో పాటు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డుపల్లి లింగస్వామి,ఆలయ చైర్మన్ సిలువేరు కృష్ణయ్య,పోచంపల్లి ఉప సర్పంచ్ మర్రిపెద్ది పిచ్చమ్మ పృథ్వి రెడ్డి,శ్రీరాంపల్లి ఉప సర్పంచ్ గజ్జల శివారెడ్డి,మాజీ సర్పంచ్ మండలి రాములు యాదవ్,తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్,రెడ్డి రెడ్డి పాపిరెడ్డి,రంగనాయకమ్మ, మండలి లింగయ్య యాదవ్,రెడ్డి రెడ్డి రామిరెడ్డి,తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,శాగంవెంకటరెడ్డి, బొంగరాల నరేష్,నీలం అంజయ్య మరియు ముల్కలపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్యమే రైతుల ఆర్థికాభివృద్ధికి బలం

**ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో పశు సంవర్ధక చికిత్స**

**అవగాహన శిబిరం నిర్వహణ**

**పశువుల ఆరోగ్య పరిరక్షణపై రైతులకు అవగాహన**

**రైతులు పశుసంవర్ధక సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 8** పశువుల ఆరోగ్యమే రైతుల ఆర్థికాభివృద్ధికి బలం అని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు.శుక్రవారం, 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని నర్సాపూర్ మండలంలోని రామచంద్రాపూర్ గ్రామంలో పశు చికిత్స మరియు అవగాహన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి లిజిల్లా అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, ఈ శిబిరాన్ని ప్రారంభించి, దూడలు, గొర్రెలు, మేకలకు నులిపురుగుల నివారణ మందులు వేయించారు. అనంతరం ఖనిజ మిశ్రమాన్ని రైతులకు పంపిణీ చేశారు.ఈ శిబిరం ద్వారా పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స అందించారు. ఇందులో భాగంగా పశువులకు వైద్య సేవలు అందించగా, రైతులు పాల్గొని ఈ సేవలను సద్వినియోగించుకున్నారు.ఈ నేపథ్యంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పశుసంవర్ధక రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటిదని అన్నారు. పశువుల ఆరోగ్యం బాగుంటేనే రైతుకు ఆర్థికంగా లాభం చేకూరుతుందన్నారు.రైతులు పశువులకు సమయానికి టీకాలు వేయించడం, పోషకాహారం అందించడం, పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పశువుల్లో వ్యాధుల లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పశు వైద్య అధికారులను సంప్రదించాలని కోరారు.అలాగే సంతానోత్పత్తి సేవలను సద్వినియోగం చేసుకొని, పాల ఉత్పత్తి, పశు సంపదను పెంచుకోవాలని రైతులకు సూచించారు.ప్రభుత్వం పశుసంవర్ధక రంగ అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, రైతులు వాటిని పూర్తిగా వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.అదే విధంగా రైతులకు పశుసంవర్ధక రంగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పశువుల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వంగాల సంతోష్ గుప్త ఆధ్వర్యంలో మోదీ సభకు విస్తృత ప్రచారం

**-పరేడ్ గ్రౌండ్స్ సభ విజయవంతానికి రామంతాపూర్ బీజేపీ నాయకుల పిలుపు**



**ఉప్పల్, మే 8 (మీడియా టుడే ప్రతినిధి):** మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రామంతాపూర్ బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్త ఆధ్వర్యంలో "దేశం కోసం మోదీ - మోదీ కోసం మనం" నినాదంతో రామంతాపూర్ చిన్న చెరువు పరిసరాలు, పార్కులు, ప్రధాన రహదారుల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలను సభకు ఆహ్వానించారు.తెలంగాణకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇదే తొలి పర్యటన అని నాయకులు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, సుమారు రూ.8 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరుగనున్నాయని పేర్కొన్నారు. యువత, రైతులు, మహిళలు పెద్ద ఎత్తున సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాళ్ల బాలకృష్ణ గౌడ్, వెంపటి శ్రీనివాస్, కొంపల్లి ఉపేందర్, మామిళ్ల నందకిషోర్ యాదవ్, శాగా రవి, దర్శనాల సుధాకర్, ఉపేందర్ యాదవ్, వేముల వెంకట్ రెడ్డి, బొడ్డుపల్లి లింగం తదితరులు పాల్గొన్నారు.

## విలోచవరంలో ప్రత్యేక పశు వైద్య శిబిరం



**మంథని రూరల్ (మీడియా టుడే) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం విలోచవరం గ్రామంలో తెలంగాణ పశు గణాభివృద్ధి సంస్థ కరీంనగర్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంథని మండలం విలోచవరం గ్రామంలో ప్రత్యేక పశువైద్య శిబిరం నిర్వహించినట్లు మంథని మండల పశువైద్య అధికారి డాక్టర్ టి.రవి కుమార్ పేర్కొన్నారు. ఈ పశు వైద్య శిభిరంలో జబ్బు పడిన 53 పశు వులకు చికిత్స అందించి 112 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు (ముద్ద చర్మ వ్యాధి మరియు రేబిస్ టీకాలు), 23 పశువులకు చూడి పరీక్షలు, రెండు పశు వులకు గర్భకోష వ్యాధులకు చికిత్స, 32 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. 70% సబ్సిడీ గడ్డి జోన్నల పంపిని, పాడి పశువుల, జీవాల వేసవితాప ఉపశమన యజమాన్య పద్ధతులు, పశుపోషణ, వివిధ రకాల పశు గ్రాసాల సాగు పై పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా జిల్లా ఇన్‌చార్జ్ పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.వేణుగోపాల్, సర్పంచ్ కొండ ప్రేమలత - రవీందర్, సహాయక సిబ్బందితో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు వెటర్నరీ లైవ్ స్టాక్ సహాయకులు వెంకన్న, వాక్సీ నెటర్ అజయ్, గోపాల మిత్రలు బుద్దర్తి మల్లేష్, పానుగంటి సంజీవ్ కుమార్, కొండయ్య, రామకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

మీడియా టుడే
శనివారం, మే 9, 2026

# మత్స్య కార్మికులకు ప్రభుత్వం పెద్దపీట

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**మత్స్య కార్మికులకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు**



మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 8 శుక్రవారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయి మత్స్యకారులకు అవగాహన సదస్సు కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా మత్స్యశాఖ ఇన్చార్జి గడప దేవేందర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. మత్స్య సంపదను పరిరక్షించడం ద్వారా మత్స్యకారుల ఆర్థిక స్థితి మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మత్స్య కార్మికుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వాటిని ప్రతి మత్స్యకారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం మార్కెట్లో చేపలకు మంచి డిమాండ్ ఉందని తెలిపారు. మత్స్య సహకార సంఘం పర్సన్ ఇంచార్జి గడప దేవేందర్ మాట్లాడుతూ..ప్రతి మత్స్యకారుడు ప్రకృతి సంపదను కాపాడే బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.సరైన పద్ధతుల్లో చేపల పెంపకం చేపడితే మత్స్యకారులకు అధిక ఆదాయం లభిస్తుందని తెలిపారు.జిల్లాలో 200 మత్స్య సొసైటీలో 15,888 మత్స్య కార్మిక సభ్యులు ఉన్నారని,అందులో 25 మంది మహిళా మత్స్య కార్మికులు ఉన్నారన్నారు.ఉమ్మడి మెదక్ జిల్లా మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లేశం మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు,రుణ సౌకర్యాలు, బీమా పథకాలు, మత్స్యకార భరోసా పథకాల గురించి వివరించి ప్రతి లబ్ధిదారుడు నమోదు చేసుకోవాలని కోరారు.మత్స్యకారులకు చేపల పెంపకంలో పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులు, చెరువుల నిర్వహణ, చేపల విత్తనాల ఎంపిక, ఆహార నిర్వహణ, నీటి నాణ్యత పరిరక్షణ, వ్యాధుల నివారణ వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.అలాగే ఆధునిక సాంకేతికతను వినియోగించి చేపల ఉత్పత్తిని పెంచుకోవచ్చని వివరించారు.మత్స్యకారులు భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని, వర్షాకాలం , తుఫాను సమయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చేపల వేటకు వెళ్లే ముందు వాతావరణ సమాచారం తెలుసుకోవడం, లైఫ్ జాకెట్లు ధరించడం, పడవల భద్రతా ప్రమాణాలను పాటించడం అత్యంత అవసరమని తెలిపారు.అలాగే చెరువుల్లో అక్రమ వేట, విషపదార్థాల వినియోగం, పేలుడు పదార్థాలతో చేపల వేట వంటి చర్యలు మత్స్య సంపదకు తీవ్ర నష్టం కలిగిస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మత్స్యకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సర్పంచుల సంఘానికి కొత్త కమిటీ

**- అధ్యక్షుడిగా మందా నాగరాజు ఏకగ్రీవ ఎన్నిక - సర్పంచుల ఐక్యతతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తాం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే8(మీడియా టుడే):** బూర్గంపాడు మండలంలోని గ్రామాల అభివృద్ధి, సర్పంచుల సమస్యల పరిష్కార లక్ష్యంగా బూర్గంపాడు మండల సర్పంచుల సంఘం నూతన కమిటీని శుక్రవారం సారపాకలో ఘనంగా ఎన్నుకున్నారు. మండలంలోని పలు గ్రామాల సర్పంచులు పాల్గొన్న ఈ సమావేశంలో బూర్గంపాడు గ్రామ సర్పంచ్ మందా నాగరాజును సంఘ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.2026 మే 8 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించినట్లు సమావేశంలో ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా తాటి వాణి, బానోతు పద్మ, గుమ్మడి కృష్ణవేణి, శర్ప నాగమణి, వర్కింగ్ ప్రెసిడెంట్గా పూనం సురేందర్, కోశాధికారిగా కుంజా కొండమ్మలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మందా నాగరాజు మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులను సమన్వయం చేసుకుంటూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి సంఘం వేదికగా పనిచేస్తుందని తెలిపారు.అలాగే ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా సర్పంచులు ఐక్యంగా పనిచేయాలని పిలుపుని చ్చారు. గ్రామపంచాయతీల బలోపేతానికి సంఘం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుండి బాబురావు, బానోతు సరోజ, బొర్రా సుభద్ర, పోతునూరు సూరమ్మ, బొల్లి నిరోషా, బొల్లా సైదమ్మ, తాటి లక్ష్మి, బానోతు నరసింహ, వర్ష మంగమ్మ, రైతులు పాల్గొన్నారు.



# తుకం, రవాణా ఒకేసారి వేగంగా కావాలి

**సరిపడా సిబ్బందిని పెట్టుకోండి -ఇప్పటివరకు 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు**

**14వేల మంది రైతులకు 52 వేల కోట్ల రూపాయలు రైతుల ఎకౌంట్లో జమ.- అదనపు కలెక్టర్ నగేష్.**



**మెదక్ జిల్లా( మీడియా టుడే) మే 8** అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు, రవాణా వేగం గా జరగాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. కౌడిపల్లి మండలం మహ్మద్ నగర్ గ్రామంలోని ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలని అదనపు కలెక్టర్ నగేష్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు.ఇప్పటి వరకు ఎంత ధాన్యం వచ్చింది..ఎంత మందికి టోకెన్ ఇచ్చారు.. ఎంత కొనుగోలు చేసారు... లారీలు ఏ టైం కి వస్తున్నాయి...లోడింగ్, అన్ లోడింగ్ కి ఎంత టైమ్ పడుతుంది అని తదితర వివరాలను కలెక్టర్ కేంద్ర నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు. లారీ తో పాటు కేంద్ర నిర్వాహకులకి సంబంధించిన వారు ఎవరైన ఒక్కరు తప్పకుండా ట్రక్ తో పాటు వెళ్లి... మిల్లు లలో తొందరగా అన్ లోడ్ అయ్యేలా చూడాలన్నారు.కేంద్రాలలో గాని.... మిల్లు ల వద్ద గాని ఏమైనా సమస్య లు తలేత్తితే వెంటనే రాత పూర్వకం గా తమ దృష్టి కి తీసుకరావాలని... వెంటనే తగు చర్యలు తీసుకుంటామని రైతులకు అదనపు కలెక్టర్ సూచించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూఇప్పటివరకు 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసి 14వేల మంది రైతులకు 52 వేల కోట్ల రూపాయలు రైతుల ఎకౌంట్లో జమ. చేయడం జరిగిందన్నారు.ధాన్యాన్ని చివరికి గింజ వరకు కొంటాం రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అని వివరించారు. అకాల వర్షాలతో ధాన్యాన్ని కాపాడడానికి టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. లోడింగ్ ప్రక్రియను అతి త్వరగా చేపట్టాలని, లేబర్ ను, లారీలను అందుబాటులో ఉంచుకోవాలని, నిబంధనల మేరకు తేమ శాతం ఉండాలని, నిర్వాహకులకు సూచించారు. ఎల్లర్లు ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను త్వరగా చేసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కొనుగోలు సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ప్రభుత్వ ఆస్తుల కబ్జాలపై ఎమ్మెల్యే స్పందించాలి

**కోదాడ, మే 08 (మీడియా టుడే)-:** కోదాడ అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న ప్రభుత్వ ఆస్తుల కబ్జాలపై కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తక్షణమే స్పందించి ప్రజలకు జవాబు చెప్పాలని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. శుక్రవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పద్మావతి రెడ్డి వ్యవహార శైలి పోయినోడే మంచోడు అన్న సామెతను గుర్తుకు తెస్తున్నదని చెప్పారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములలో ఉన్న విలువైన మట్టిని టిప్పర్లతో తరలిస్తుంటే యువత అడ్డుకొని సాక్ష్యాలతో ఫిర్యాదు చేసినా ఎవరూ స్పందించట్లేదని చెప్పారు. పట్టణంలో, మండల కేంద్రాలల్లో జరుగుతున్న విలువైన భూముల, స్థలాల కబ్జాల వివరాలను యువత ఫిర్యాదు చేసినా, ప్రసార మాధ్యమాల్లో ప్రచురించినా ఎవరూ మాట్లాడట్లేదని అన్నారు. ప్రజలు సమాకూర్చిన ప్రభుత్వ బడ్జెట్ నుండి జీతభత్యాలు నెలనెలా టంచనుగా తీసుకొనే ఎమ్మెల్యేకు బాధ్యతగా ప్రజలకు చెందిన ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన నైతిక బాధ్యత తనపై ఉన్నదనే సత్యం విద్యావంతురాలైన పద్మావతిరెడ్డికి తెలియక పోవడం పట్ల విచారం వ్యక్తం చేసారు. డ్యూటీ చేయాల్సిన అధికారులు నిస్సంకోచంగా, బహిరంగంగా కబ్జాలకు పాల్పడుతున్న వారి వెనుక మాకంటే పెద్దవాళ్ళు ఉన్నారు, మేమేం చేయలేము అని చెప్తుండటం పట్ల విస్మయాన్ని వ్యక్తం చేసారు. అధికారుల కంటే పెద్దవారు అంటే ఎమ్మెల్యే అనేగా అర్థం వచ్చేది, కనుక ఎమ్మెల్యే తక్షణమే బాధ్యతతో స్పందించి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేసారు. లేని యెడల ఏరు దాటినాంక తెప్ప తగలేసినట్లు, గెలిచాను ఇక నాకు ప్రజలతో పనేంది అన్నట్లు ఎమ్మెల్యే వ్యవహరిస్తే కీలెరిగి వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.



# ఉపాధిహామీ పథకం గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక భరోసా

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ. - రైతు వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.**

**ఉపాధిహామీ కూలీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే8(మీడియా టుడే):** కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతోందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. శుక్రవారం దమ్మపేట మండల కేంద్రంలో పర్యటించిన ఆయన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో కోమాల చెరువులో నిర్వహించిన "రైతు వారోత్సవాలు" కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులు, ఉపాధిహామీ కూలీలతో సమావేశమైన ఎమ్మెల్యే పథకం ప్రధాన ఉద్దేశ్యం, గ్రామీణాభివృద్ధిలో ఉపాధిహామీ పాత్రపై వివరించారు.ఉపాధిహామీ పథకం కేవలం ఉపాధి కల్పన మాత్రమే కాదు... గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక భరోసా అని పేర్కొన్నారు.ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో కూలీలు ఆరోగ్యపరంగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వేసవి ప్రభావం దృష్ట్యా కూలీలకు మజ్జిగ పంపిణీ చేసి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం రైతువేదికలో నిర్మాణం పూర్తైన డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పరిశీలించారు. అర్హులైన పేద కుటుంబాలకు పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు జరగాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు నిజమైన అర్హులకు చేరడమే మా లక్ష్యం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బీఆర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్రరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, సర్పంచ్ పగడాల రమాదేవి, ఉపసర్పంచ్ అంగోతు శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## పల్లె నర్సింగ్ రావు ఆధ్వర్యంలో బండారి రాజిరెడ్డి ప్రథమ వర్ధంతి నిర్వహణ

**- చిలుకనగర్ డివిజన్లో ఘన నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు**



ఉప్పల్, మే 8 (మీడియా టుడే ప్రతినిధి): ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ పార్టీ చిలుకనగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు పల్లె నర్సింగ్ రావు ఆధ్వర్యంలో గురువారం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.చిలుకనగర్ డివిజన్ పరిధిలోని చిలుకనగర్ చివరస్తాలో ఏర్పాటు చేసిన బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొంపెల్లి రవీందర్ ముదిరాజ్, జల్లి మోహన్, గుడి మధుసూదన్ రెడ్డి, ఈరెల్లి రవీందర్ రెడ్డి, కొంపెల్లి రాజకుమార్, పొట్టేళ్ల రాజు, పాపిరెడ్డి, యాదగిరి, సంతోష్ రెడ్డి, సదనం చారి తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## దివంగత ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డికి ఘన నివాళులు

**- బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం**



ఉప్పల్, మే 8 (మీడియా టుడే ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బ్యాంక్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో ఉప్పల్ తొలి ఎమ్మెల్యే దివంగత బండారి రాజిరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ రాజిరెడ్డి ప్రజల నాయకుడిగా పీడిత ప్రజల కోసం పనిచేశారని కొనియాడారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.కార్యక్రమంలో ఎద్దుల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, మాస శేఖర్, అశోక్ చారి, బాలకృష్ణ గౌడ్, సదానంద చారి తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 8 మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతృదేవోభవ పథకం ద్వారా గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం గర్భిణీలు, బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలనే ఉద్దేశంతో ఈ కిట్లను అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా మూడు నెలల నుంచి ఏడు నెలల గర్భిణీలకు ఈ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, వెల్దుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, జిల్లా అధికార ప్రతినిధి మహేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కోమశెట్టి నంబూద్రి గుప్తా, జిల్లా ఉపాధ్యక్షుడు హనుమాన్గారి నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేష్, మాజీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ తో పాటు సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గంధం నాగేశ్వరావు ఆధ్వర్యంలో బండారి రాజిరెడ్డి వర్ధంతి నిర్వహణ

**రామంతాపూర్ డివిజన్లో మజ్జిగ పంపిణీ**




ఉప్పల్, మే 8 (మీడియా టుడే ప్రతినిధి): ఉప్పల్ నియోజకవర్గ తొలి ఎమ్మెల్యే దివంగత బండారి రాజిరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు రామంతాపూర్ డివిజన్లో బీఆర్ఎస్ నాయకుడు గంధం నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దారినపోయే ప్రజలకు ఉచితంగా చల్లటి మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాలకూరి శ్రీకాంత్ గౌడ్, సంబటి నరేష్, రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, సురం శంకర్, చాంద్ పాషా, కొప్పు నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ సభ విజయవంతానికి గోనె శ్రీకాంత్ ముదిరాజ్ విస్తృత ప్రచారం

**- చిల్కానగర్ డివిజన్లో కాలనీల వారీగా ఆహ్వాన పత్రాల పంపిణీ**



ఉప్పల్, మే 8 (మీడియా టుడే ప్రతినిధి): మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్లో నిర్వహించనున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ డివిజన్ అధ్యక్షుడు, కార్పొరేటర్ అభ్యర్థి గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిల్కానగర్ డివిజన్ పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహించారు. సాయిరాం నగర్, గణేష్ నగర్, మహారాజ్ ఎన్క్లేవ్, ఆదర్శనగర్, ఆనంద్ నగర్, వెంకటేశ్వర కాలనీ, కుమ్మరికుంట కాలనీల్లో కాలనీ అధ్యక్షులు, అసోసియేషన్ సభ్యులు, ప్రముఖులకు సభ ఆహ్వాన పత్రాలను అందజేశారు.ప్రధాని నరేంద్ర మోదీ దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొంటూ సభకు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోనె అంజయ్య ముదిరాజ్, వైద్యుల వీరారెడ్డి, కావాలి నర్సింహ, పారుపాటి రాంరెడ్డి, పొడిచేటి శ్రీనివాస్ రావు, ఎక్కలదేవి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదు

**మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ - చివరి దాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తాం**

**ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసి ఓట్లు అడుగుతాము - జీవన్ రెడ్డి ఫ్యూచర్ సిటీని రాజకీయం చేయడం సరికాదు**

**వరి వేస్తే ఉరే అన్న మహానుభావుడు కేసీఆర్ - పెట్టుబడులు వస్తేనే రైతులకు మద్దతు ధర ఇవ్వగలం**

**గత ప్రభుత్వం కటింగ్ పేరుతో రైతులను దోచుకుంది**





**జగిత్యాల మీడియా టుడే– మే 8**

జగిత్యాల పట్టణంలో మార్కెట్ యార్డు లో తడిసిన వరిధాన్యం, మొక్కజొన్న ను సందర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్రాత్రి కురిసిన అకాల వర్షానికి జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో తడిసిన మక్కలు, వరి ధాన్యం.తడిసిన మక్కలను పరిశీలించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్ ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని. చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని వారికి భరోసా కల్పించారు.. పనిలో పనిగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు . ఈరోజు సాయంత్రం లోపల సరిపడ గన్ని సంచులు అందుబాటులో ఉంటాయిని రాష్ట్రంలో వరి ఎస్తే ఉరే అన్న మహానుభావుడు కెసిఆర్ అని ఎద్దేవ చేశారు అలాంటి పార్టీలోకి పోయిన పెద్దాయన మాట్లాడితే మేము ఏం చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర అభివృద్ధి కోసం ఆర్థిక మూలాలు ముఖ్యమని రాష్ట్రానికి పెట్టుబడులు వస్తేనే రైతులకు మద్దతు ధర ఇవ్వగలుగుతామని జీవన్ రెడ్డి ఫ్యూచర్ సిటీని రాజకీయం చేయడం సరికాదని అన్నారు గత ప్రభుత్వ హయాంలో వరి కొనుగోళ్ళల్లో కటింగ్ పేరు మీద ఎంత దోచుకున్నారో శ్వేత పత్రం విడుదల చేస్తామని దమ్ముంటే వచ్చి మాట్లాడమనండి కేసీఆర్ దోచుకుంటుండని చెప్పింది జీవన్ రెడ్డి కదా అని ప్రశ్నించారుజీవన్ రెడ్డి సీఎంను,ఫ్యూచర్ సిటీపై విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నని మేం పని చేయకపోతే 2029లో ప్రజలు మా సంగతి చూస్తారని మేము అన్నిటికి సిద్ధంగా ఉన్నామని ఇచ్చిన హామీలను అమలు చేసీ ఓట్ల కోసం ప్రజల దగ్గరికి వెళ్తామని ప్రతిదాన్ని జీవన్ రెడ్డి రాజకీయం చేస్తున్నారని సమస్య తెలుసుకొని పరిష్కారానికి మేము ముందుకెళ్తుంటే... జీవన్ రెడ్డి ఏది పడితే అది మాట్లాడుతున్నారని అన్నారు

# ధన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి- మే 11 న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యం అడివయ్య**



**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 8**

సిపిఎం మెదక్ జిల్లా కమిటీ సమావేశం ఈ రోజు కేవల్ కిషన్ భవన్లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆడివయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వరి, మొక్కజొన్న, జొన్నల కోతలు ప్రారంభమైనయని అన్నారు.ధన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. అవసరమైన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వలన అకాల వర్షాలకు రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు.మెదక్ జిల్లాలో వరి పంట కోతలు ప్రారంభమై 20 రోజులు కావోస్తున్న ఇంకా వడ్ల కొనుగోలు కేంద్రాలు,ఏర్పాటు చేయకపోవడంతో జిల్లాలో రైతులు దళారుల ఆశ్రయించి తక్కువ ధరకు వడ్ల అమ్మకాలు చేస్తున్నారు అన్ని అరుకాలశీ పండించిన పంటకు సమయానికి ప్రభుత్వం వడ్ల కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారులు ఆశ్రయించి రైతులు నష్టపోతున్నారన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన చోట కనీసం మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేయకపోవడం జిల్లాలోని అధికారుల పనికి నిదర్శనం అన్నీ ఆయన అన్నారు. అలాగే ప్రభుత్వం తేమ శాతాని 17% కేటాయించగా కానీ రైస్ మిల్లు యాజమాన్యాలతో అధికారులు కుమ్మక్కై 10% నుండి 13% తేమ శాతంతో రైతుల చేత కంట వేయిస్తున్నారు అన్నారు. 40.600 కేజీల గాను 45 కేజీలుగా బరువును తరువు గా చూయించి కాంటను వేయిస్తున్నారు అన్నారు.వర్షాలు గత రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వడ్లు తడిసి పోయి రైతులు ఆందోళన చెందుతున్నారు అన్ని ఆయన అన్నారు. కాబట్టి లారీల ఏర్పాట్ల పై జిల్లా అధికారులు దృష్టి సాది శీచాలని, అలాగే దళారులను నియంత్రించాలన్నారు.వెంటనే కొనుగోలు సెంటర్స్ వద్ద మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, వడ్ల కొనుగోలు స్పీడ్ అప్ చేయాలని డిమాండ్ చేశారు. మే 11 న రాష్ట్ర వ్యాప్తంగా ధన్యం కొనుగోలు సమస్యలపై కలెక్టర్ కార్యాలయల ముందు ధర్నాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నర్సమ్మ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.మల్లేష్,ఏ. మహేందర్ రెడ్డి, కె.మల్లేష్, బాలమని, జల్లా కమిటీ సభ్యులు నాగరాజు,సంతోష్,అజయ్ తదితరులు పాల్గొన్నారు

# భూసార పరీక్షలకి మట్టి నమూనా సేకరణ పై అవగాహన

**శాస్త్రవేత్త అరిగెల కిరణ్**

**మీడియా టుడే గరిడేపల్లి మే8:**

గరిడేపల్లి మండలంలోని గారకుంట తండా గ్రామంలో శుక్రవారం నాడు సమగ్ర ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించినట్లు కృషి విజ్ఞాన కేంద్రం-గడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ భూసార పరీక్ష కు మట్టి నమూనా సేకరించే విధానం పై అవగాహన కల్పించారు. ప్రతి రైతు తమ నేల యొక్క భూసారాన్ని తెలుసుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలి అని, తద్వారా ఎరువుల వాడకంలో అనవసర ఖర్చులు తగ్గించి భూసారాన్ని కాపాడుకుంటూ అదిక మరియు సుస్థిర దిగుబడులు పొందవచ్చని. భూసార పరీక్షలు చేయడం ద్వారా పోషకాల పరిమాణం కాకుండా భూమిలోని చౌడు, సున్నం శాతాన్ని గుర్తించవచ్చని, రైతులు తమ పొలంలోని మట్టిని సేకరించి కే.వి.కే–గడ్డిపల్లి కి పంపించినట్లు అయితే రైతులకు భూసార పరీక్ష చేసి భుఆరోగ్య పత్రాలు అందజేస్తామని తెలిపారు. మట్టి నమూనాలు సేకరించే విధానానికి 7893989055 నెంబర్ కి కాల్ చేసి తెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నరేదర్ నాయక్, వెం కట్రామ్, పుల్లయ్య, సైదులు నాయక్ తదితరులు పాల్గొన్నరూ.




# ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీకూలీలకు చల్లటి మజ్జిగ అందజేత

**సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామంజిగౌడ్**



**మీడియా టుడే గరిడేపల్లి మే8:**

ఉపాధి హామీ కూలీలకు బట్టర్ మిల్క్ ప్యాకెట్లు అందజేస్తున్న సర్పంచ్ రామాంజిగౌడ్ ఎంపీడీవో సరోజ ఎంపీఓ ఇబ్రహీం ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గుండు రామాంజిగౌడ్ కోరారు రాయిని గూడెం లో కాల్వపల్లి మేజర్ లోఉపాధి హామీ పనులను రామాంజి గౌడ్ ప్రారంభించి మాట్లాడారు అనంతరం కూలీలకు బట్టర్ మిల్క్ ప్యాకెట్లు అందజేశారు వారితో మీరు ఉదయం పూట తొందరగా వచ్చి ఎండాకాక ముందే ఇండ్లకు పోవలెను ఇప్పుడు ఉన్న ఎండలను దృష్టిలో పెట్టుకుని దయచేసి మీరందరూ గమనించి ఈ విషయాన్ని సద్వినియోగం చేసుకోగలరని నా మనవి వారికి ఉదయం పూట వాటర్ వాళ్లకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి సునీత మేటు శ్రీకాంత్ గ్రామ పంచాయతీ సిబ్బంది సైదులు విశాఖ కోల వెంకటేశ్వర్లు మేకపోతుల వీరస్వామి గుండు రాంబాబు గుండు రాములమ్మ చిలక సోమమ్మ గుండు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ

# కార్యక్రమంలో ప్రాథమిక పశు వైద్య శిబిరం ప్రారంభం

**చిలుకూరు :-ఏప్రిల్ 8( మీడియా టుడే )**



చిలుకూరు మండల పరిధిలో శుక్రవారం రోజున ప్రాథమిక పశు వైద్య కేంద్రం చిలుకూరు నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం ను చిలుకూరు సర్పంచ్ శ్రీమతి కొల్లు పుల్లమ్మ మరియు శ్రీయుత జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ బి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య శిబిరము మరియు మేలు జాతి దూడల ప్రదర్శన వేసవి కాలం నందు పశువుల యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమంలో ఉచితముగా 63 పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల నివారణ క్యాంపు నిర్వహించడం జరిగినది. మరియు మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించి మేలు జాతి దూడలకు బహుమతులు అందజేయడం జరిగినది. అలాగే పాల పోటీలు నిర్వహించి ఈ సంవత్సర కాలంలో అధికంగా పాలు పోసిన రైతులు శ్రీమతి సుజాత మరియు సురేష్ లకు బహుమతులు అందజేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో నందు జిల్లా పశు వైద్య అధికారి శ్రీ డాక్టర్ బి శ్రీనివాసరావు మరియు డాక్టర్ పి పెంటయ్య అసిస్టెంట్ డైరెక్టర్ ఏవీహెచ్ కోదాడ,చిలుకూరు మండల పశువైద్యాధికారి డాక్టర్ కె వీరారెడ్డి చిలుకూరు మండల గోపాల మిత్రులు మరియు సిబ్బంది జిల్లా మత్స్యశాఖ అధికారి,ఇజూ మరియు మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్,మత్స్యశాఖ సైంటిస్ట్,కోదాడ అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ,చిలుకూరు సర్పంచ్ కొల్లు పుల్లమ్మ, వైస్ సర్పంచ్ నాగయ్య చిలుకూరు ెూ.ూ , చిలుకూరు మత్స్య సంఘం సొసైటీ అధ్యక్షులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# లవ్ బర్డ్ పేగులో చిక్కుకున్న గుడ్డు

**శస్త్ర చికిత్సతో తొలగింపు**

**- శస్త్ర చికిత్స అనంతరం వైద్యుడిపై అభిమానం చూపిన లవ్ బర్డ్**



**కోదాడ, మే 08 (మీడియా టుడే)–:**

కోదాడ పట్టణం లో లింగం రాంబాబు అనే జంతు ప్రేమికుడు వివిధ రకాల పక్షులు, పెంపుడు జంతువుల వ్యాపారం తో ఉపాధిపొందుతున్నాడు. రోజూ చలాకీగా గంతులేస్తూ ఎగిరే లవ్ బర్డ్ పేగులో గుడ్డు చిక్కుకొని కడుపు ఉబ్బి డల్ గా ఉండడం తో కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకువెళ్లారు. లవ్ బర్డ్ ను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంట య్య శస్త్ర చికిత్స నిర్వహించి పేగులో పగిలిపోయిన గుడ్డును జాగ్రత్తగా తొలగించారు. శస్త్ర చికిత్స అనంతరం లవ్ బర్డ్ హుషారుగా అసిస్టెంట్ డైరెక్టర్ భుజం పైకి ఎగిరి ఎంతో ఆప్యాయంగా తన దైన శైలిలో ఆప్యాయత పంచి,పక్షికి సైతం హృదయం, మనసు తో పాటు కృతజ్ఞతా భావాలు ఉన్నాయని రుజువుచేసింది.

## పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బండారి రాజిరెడ్డి వర్ధంతి నిర్వహణ మల్లాపూర్‌లో ఘన నివాళులు



**ఉప్పల్, మే 8 (మీడియా టుడే ప్రతినిధి):**

ఉప్పల్ నియోజకవర్గ తొలి శాసనస భ్యుడు దివంగత బండారి రాజిరెడ్డి తొలి వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించారు. మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాప్రా మున్సిపాలిటీ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా రాజిరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన వేసిన పునాదులు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.వి చారి ఆధ్వర్యంలో బండారి రాజిరెడ్డికి ఘన నివాళులు

**- వెంకట్‌రెడ్డి నగర్ డివిజన్‌లో వర్ధంతి కార్యక్రమం**

**ఉప్పల్, మే 8 (మీడియా టుడే ప్రతినిధి):**




ఉప్పల్ తొలి శాసనసభ్యుడు దివంగత బండారి రాజిరెడ్డి తొలి వర్ధంతి సందర్భంగా వెంకట్‌రెడ్డి నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ బి.వి చారి ఆధ్వర్యంలో ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పసుల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి రాజిరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజల హృదయాల్లో ఆయన ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నాయకుడని గుర్తు చేసుకున్నారు .కార్యక్రమంలో రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, జహంగీర్, మద్దూరి శ్రీనివాస్, అద్దంకి ఏకాంతరావు, లవంగ్ నవీన్, దుస్స గణేష్, పాండురంగారెడ్డి తదితర నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్దా నాగేశ్వరరావు పార్థివదేహానికి నివాళులర్పించిన హుజూర్నగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు




**మీడియా టుడే గరిడేపల్లి మే8:**

గరిడేపల్లి మండలం కొండయ్య గూడెం గ్రామ మాజీ ఉపసర్పంచ్ మద్దా భాస్కర్ తండ్రి మద్దా నాగేశ్వ రరావు అనా రోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన హుజూర్నగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు మాట్లాడుతూ నాగేశ్వరరావు మరణం బిఆర్ ఎస్ పార్టీకితీరని లోటు అన్నారు, ప్రజలతో ఆప్యాయంగా ఉన్నారని గ్రామ అభివృద్ధి కోసం పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేసేవారని గుర్తుచేస్తూ బిఆర్ఎస్ పార్టీ మీకు ఎల్లవేళలా అండదండగా ఉంటదని నాయకులు పిలుట్ల రఘు అన్న అన్నారు,ఈ యొక్క కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గుగూలోతు కృష్ణ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ వీరారెడ్డి శంభిరెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ వట్టే యల్లయ్య యాదవ్,మండల మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు అత్తి మధు, వెంకట్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి,సైదిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు,

## సమగ్ర పశు వైద్య చికిత్సఅవగాహన సదస్సు సర్పంచ్ బచ్చలకూరి శ్రీను

**మీడియా టుడే గరిడేపల్లి మే8:**





గరిడేపల్లి మండల పరిధిలోని కలమలచెరువులో ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా పశు వైద్య చికిత్స మరియు అవగాహన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బచ్చల కూరి శ్రీను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అవగాహన కార్యక్రమానికి పొనుగోడు మరియు గడ్డిపల్లి గ్రామాల పశు వైద్య అధికారులు సురేష్ బిందు శ్రీకాంత్ పాడి పరిశ్రమ రైతులకు వేసవికాలంలో వచ్చే వ్యాధులు వాటికి నివారణ చర్యలు పశుగ్రాసం మొదలైనటువంటి విషయాల గురించి రైతులకు మెలుకువలు అవగాహన కల్పించడం జరిగింది వివిధ గ్రామాల పాడి పరిశ్రమ రైతులు ఉమ్మడి కృష్ణారెడ్డి దాసరి లక్ష్మయ్య పోలబోయిన ధనమూర్తి గట్టి కుప్పుల వెంకటరమణారెడ్డి మొలగుండ్ల సైదిరెడ్డి దాసరి శ్రీనివాస్ అమరవరపు బాలయ్య నరేందర్ పున్న రాములు బోత్తల పాలెం గానుగొండ శీత్ల తండా గ్రామాల రైతులందరూ ఇందులో పాల్గొనడం జరిగింది.

# మెదక్ పట్టణ సమగ్రాభివృద్ధి ధ్యేయం

**మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు - జర్నలిస్టుల కాలనీలో అన్ని వసతులు కల్పిస్తాం**

**రూ.37.01 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 8**

మెదక్ పట్టణ సమగ్రాభివృద్ధి ద్యేయంగా ధ్యేయంగా ముందుకు పోతున్నామని జర్నలిస్టుల కాలనీకి అన్ని వసతులు కల్పిస్తామని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.గురువారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో సుమారు37.01 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన పలు పనులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెదక్ పట్టణ అభివృద్ధికి చేపడుతున్న సంక్షేమ ముందుకు పోతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన పనులు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉన్నాయన్నారు. మెదక్ ప్రాంత ప్రజల అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు తెలిపారు. మెదక్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు నిధులు మంజూరు చేస్తూ పనులు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గంలో అన్ని మండలాలు గ్రామాలు మున్సిపాలిటీలో అంచెలంచెలుగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. రూ.37.01 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పట్టణ ప్రాంత అవసరాలను గుర్తించి వారి కి మౌలిక వసతులు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఆయన అన్నారు. మెదక్ పట్టణంలోని ఆయా వార్డుల్లో రూ.37.01 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రోహిత్ శంకుస్థాపన చేశారు. TUFIDC, SBM పథకాల కింద, మెదక్ పట్టణంలో 37.01 కోట్ల రూపాయల వ్యయంతో మెదక్ మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు మరియు స్లాబ్‌ల నిర్మాణంకు పనులను శంఖుస్థాపన చేశారు. వార్డు నెం. 1-ఔరంగాబాద్ ప్రాంతం దీజ కమ్యూనిటీ హాల్ సమీపంలో జజ డ్రెయిన్‌లు, స్లాబ్‌లు మరియు రోడ్ల నిర్మాణంకు ?36 లక్షలు, వార్డు నెం. 2-అవుసులపల్లి మాధురి దేవయ్య ఇంటి సమీపంలో సీసీ రోడ్ల నిర్మాణం ?32 లక్షలు, వార్డు నెం. 3లో సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీల నిర్మాణం కోసం ?30 లక్షలు, వార్డ్ నెం. 5-మిలిటరీ కాలనీ, జంబికుంట, ఇందిరాపురి కాలనీలు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపంలో అభివృద్ధి పనులు ?76 లక్షలు, వార్డు నెం 19- చర్చి ప్రాంతం 100 మంది సభ్యుల కోసం +o3 వసతి గృహ నిర్మాణంకు రూ.14.77 లక్షలు, వార్డు నెం. 6 అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డుపై సీసీ రోడ్ల నిర్మాణంకు రూ.39.50 లక్షలు, వార్డు నెం. 7 ఖుత్‌బిష్లాం మసీదు రోడ్డుకు సమీపంలో, వాటర్ ప్లాంట్ దగ్గర సీసీ రోడ్ల నిర్మాణం రూ.?35 లక్షలు, వార్డు నెం. 28 కమ్యూనికాంత ఫోర్ట్ రోడ్డులో సిసి డ్రైనేజీలు మరియు రోడ్ల నిర్మాణం ?30 లక్షలు, వార్డు నెం. 14- నవాపేట ప్రాంతంలో అభివృద్ధి పనులు ?30 లక్షలు, వార్డు నెం. 12 2దీఎఖ ప్రెస్ కాలనీ ప్రధాన రహదారి ప్రవేశద్వారం వద్ద జజ డ్రెయిన్లు, స్లాబులు మరియు రోడ్ల నిర్మాణం ?160 లక్షలు, వార్డు నెం. 13 ?15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన మొత్తం రూ.37.01 కోట్ల రూపాయల విలువైన మొత్తం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రాబోయే రోజుల్లో అరె నీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు వస్తువులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవులు సీనియర్ మాల మహానాడు నాయకులకు కేటాయించాలి

**ఖమ్మం మే 8 (మీడియా టుడే)**

ఖమ్మం నగరం: మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య ఆదేశాల మేరకు ఖమ్మంలో ప్రెస్ మీట్ ఏర్పాటుచేసిన మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో దాసరి శ్రీను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవులు మాల మహానాడు 30 సంవత్సరాల సీనియర్ నాయకులకు కేటాయించాలని ఖమ్మం జిల్లా నుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చినంక మాల మాదిగలను విడదీసి ఎస్సీ వర్గీకరణ చేశారు. ఎస్సీ వర్గీకరణ వలన మాలలకు తీవ్ర అన్యాయం జరిగింది. ప్రభుత్వం మాదిగలకు లబ్ధి సేకూర్చే విధంగా తెలంగాణ గవర్నమెంట్ చేస్తుందని తెలంగాణ రాష్ట్రానికి ఏర్పడినంక ఎవరెవరు ఎంత తిన్నారు ఎవరెవరు ఎంత లబ్ధి పొందారు దాని మీద లెక్కలు తీయాలని ఎస్సీ కార్పొరేషన్ నిధులు మొత్తం మాదిగ కులస్తులు లబ్ధి పొందారని అదేవిధంగా దళిత బందు మూడెకరాల భూమి ఎస్సీ కార్పొరేషన్ నిధులు గురుకుల ఉద్యోగాలు అన్ని మాదిగ కులస్తులు లబ్ధి పొందారని తెలంగాణ రాష్ట్రంలో మాల కులస్తులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఈ సందర్భంగా దాసరి శ్రీను తెలంగాణ ప్రభుత్వానికి ఎస్సీ కార్పొరేషన్ పదవులు 30 సంవత్సరాల సీనియర్ మాల మహానాడు కులస్తులకు కేటాయి ంచాలని ఖమ్మం జిల్లా నుండి దాసరి శ్రీను తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మీడియా కన్వీనర్ పాగ యోనా, మేకల రవి, తురక సురేష్ తదితరులు పాల్గొన్నారు



# గల్లీకో బెల్ట్ షాపు ఏరులై పారుతున్న మద్యం

**మద్యం మాఫియా మాయాజాలం - పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**




**కొత్తగూడెం, మే 8 (మీడియా టుడే):** జిల్లా వ్యాప్తంగా బెల్ట్ షాపుల అక్రమ దందా రోజురోజుకూ విస్తరిస్తూ ప్రజలను మత్తు బారిన పడేస్తోంది. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా గల్లీ గల్లీలో అక్ర మంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామవరం, విద్యానగర్ కాలనీ, బైపాస్ రోడ్ల ప్రాంతాల్లో బెల్ట్ షాపులు అధిక సంఖ్యలో వెలిసినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ కిరాణా దుకాణాలు, పాన్ షాపులు, టీ స్టాళ్లు, చివరికి నివాస గృహాల నుంచే బహిరంగంగా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో బెల్ట్ షాప్ నుంచి నెలకు భారీ మొత్తంలో వసూళ్లు జరుగుతున్నాయనే ప్రచారం స్థానికంగా చర్చనీయాంశమైంది.

**ఎంఆర్‌పీకి మించి దోపిడీ.**

వైన్ షాపుల్లో నిర్ణీత సమయాల్లో మాత్రమే మద్యం లభిస్తుండగా, బెల్ట్ షాపుల్లో మాత్రం 24 గంటలూ అందుబాటులో ఉంచుతున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని నిర్వాహకులు ఒక్కో మద్యం బాటిల్‌పై ఎంఆర్‌పీకి అదనంగా రూ.30 నుంచి రూ.50 వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో వైన్ షాపుల టార్గెట్లు పెంచుకునేందుకే కొందరు నిర్వాహకులు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**మత్తులో మునిగిపోతున్న యువత.**

తెల్లవారుజాము నుంచే మద్యం అందుబాటులో ఉండటంతో కూలీలు, యువత మద్యం వ్యసనానికి బానిసలవుతున్నారని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజంతా కష్టపడి సంపాదించిన డబ్బు మద్యానికే ఖర్చవుతుండటంతో పేద కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయని వాపోతున్నారు. గుడులు, పాఠశాలలు, జనవాసాల సమీపంలోనే అక్రమ విక్రయాలు కొనసాగుతుండటంతో మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు.

**అధికారుల మౌనం పై అనుమానాలు.**

ఇంత బహిరంగంగా అక్రమ విక్రయాలు సాగుతున్నా ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ అధికారులు మాత్రం పెద్దగా స్పందించడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. అప్పుడప్పుడు తూతూమంత్రంగా దాడులు నిర్వహించి చేతులు దులుపుకుం టున్నారని, లోపాయికారీగా మామూళ్లు అందుతున్నాయనే కారణంతోనే అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**కఠిన చర్యలు తీసుకోవాలి**

అక్రమ బెల్ట్ షాపులపై వెంటనే ప్రత్యేక దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామాలు, కాలనీలను మత్తు సంస్కృతి నుంచి రక్షించాలని కోరుతున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే మహిళా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## అంతర్జాతీయ తలసేమియా దినోత్సవం ర్యాలీ అవగాహన కార్యక్రమం

**డాక్టర్ వి నరేష్**

**మీడియా టుడే గరిడేపల్లి మే8:**

అంతర్జాతీయ తలసేమియా దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి ఆధ్వర్యంలో అవగాహన మరియు ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్, మరియు ఉప సర్పంచ్ సంజీవ, హాజరయ్యారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్యాధికారి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ ఈ వ్యాధి తల్లిదండ్రుల నుండి పిల్లలకు సంక్రమించే వారసత్వ జన్యుపరమైన రక్త రుగ్మత కలిగి శరీరంలో తగినంత హిమోగ్లోబిన్ లేదా ఆరోగ్యకరమైన ఎర్ర రక్తకణాలను తయారు చేయలేదు. దీనివల్ల తీవ్రమైన రక్తహీనత కలుగుతుంది జీవిత కాలంలో వ్యాధి దీనిని నిరంతరం చికిత్స రక్తమార్పిడి అవసరం కావచ్చు,ప్రధానంగా ఆల్ఫా మరియు బీటా తల సేమియా అనే రెండు రకాలు ఉంటాయి.ఉత్పత్తికి సంబంధించిన జన్యు రూపం వల్ల ఈ వ్యాధి వస్తుంది. దీని లక్షణాలు తీవ్రమైన అలసట, బలహీనత, లేత చర్మం, ఎముకల వైకల్యం, మరియు పెరుగుదల మందగించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. వివాహానికి ముందు దంపతులు జెనెటిక్ కౌన్సిలింగ్ రక్త పరీక్షలు చేసుకోవడం ద్వారా అరికట్టవచ్చు తెలిపారు. మరియు వడదెబ్బ గురించి కూడా అవగాహన కల్పించారు ప్రస్తుతం ఎండలు బాగా ఉన్నందున ఏమైనా పనులు ఉన్నట్లయితే ఉదయం 11 గంటల లోపు సాయంత్రం నాలుగు గంటల తర్వాత మాత్రమే బయటకు వెళ్లాలని సూచించారు. తరచూ ద్రవపదార్థాలను తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ అంజయ్య గౌడ్ ఏఎన్ఎం కవిత వెంకన్న, నర్సిరెడ్డి, మంగమ్మ ఆశ కార్యకర్తలు ఉమా, ఉపేంద్ర సైదమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కల్వకుర్తి ఎస్ఐగా కురుమూర్తి నియామకం

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గం ప్రతినిధి మే 08**

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి ఎస్ఐగా కురుమూర్తిని నియమిస్తూ గద్వాల జోగులాంబ ఐజి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.వెల్దండల్లో ఎస్ఐగా పనిచేస్తున్న కురుమూర్తిని కల్వకుర్తికి బదిలీ చేయగా,నాగర్ కర్నూల్ జిల్లా విఆర్ లో విధులు నిర్వహిస్తున్న గంగిరెడ్డి యుగంధర్ రెడ్డిని వెల్దండ పోలీస్ స్టేషన్కు ఎస్సైగా బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.కల్వకుర్తి ఎస్సైగా పనిచేసిన మాధవరెడ్డిని నారాయణపేటవిఆర్ కు బదిలీ చేశారు.



## జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) గా బాధ్యతలు స్వీకరించిన మధు మోహన్.



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 8)**

జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) గా సి.హెచ్.మధు మోహన్ శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మధు మోహన్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం వివిధ శాఖల పలువురు అధికారులు అదనపు కలెక్టర్ కు పుష్పగుచ్చాలు,మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆధునీకరించిన కల్లూరు ఏసీపీ కార్యాలయాన్ని ప్రారభించిన పోలీస్ కమిషనర్

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : ఆధునీకరించిన కల్లూరు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. శుక్రవారం సత్తుపల్లి కి చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ముందుగా ఏసీపీ వసుంధర యాదవ్ స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందన స్వీకరించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ అధికారులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోగల సత్తుపల్లిలో ఆధునిక సదుపాయాలతో,సౌకర్యవంతమైన వాతావరణంలో ఏసీపీ కార్యాలయాన్ని పునర్నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఏసీపీ కార్యాలయాల ఆధునీకరణ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించడం, కేసుల దర్యాప్తును వేగవంతం చేయడం, సైబర్ నేరాల కట్టడికి మరింత కృషి... రోడ్డు ప్రమాదాల నిర్మూలన, మాదకద్రవ్యాల కట్టడికి పటిష్టమైన చర్యలు చెప్పట్టినట్లు వివరించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్ )రామానుజం, ఇన్స్పెక్టర్ శ్రీహరి, సిఐ ముత్తులింగం, కల్లూరు డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభకు ఘన సన్మానం

**విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



**ములుగు జిల్లా మే 08(మీడియా టుడే)**

పదో తరగతిలో అద్భుత ప్రతిభ కనబరిచిన ములుగు జిల్లా విద్యార్థులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) కలెక్టరేట్‌లో ఘనంగా సన్మానించారు. ఈ ఏడాది (2026) పదో తరగతి ఫలితాల్లో ములుగు జిల్లా 99.30% ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచి సరికొత్త రికార్డు సృష్టించింది. జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి విద్యార్థులను శాలువాలతో సత్కరించి, వారికి అభినందనలు తెలిపారు.విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, చదువు ఒక్కటే శాశ్వత ఆస్తి అని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.రాష్ట్ర సగటు ఉత్తీర్ణత 95.15% ఉండగా, ములుగు జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేస్తూ, ఈ విజ యానికి కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు అధికారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటుడి.ఎఫ్.ఓ వికాస్ మీనా (I F S)అదనపు కలెక్టర్ (రెవెన్యూ): సి.హెచ్. మహేందర్ జిఆర్.డి.ఓ వెంకటేష్ డి.ఈ.ఓ సిద్ధార్థ రెడ్డి మరియు ఇతర అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాంబు డిస్పోజల్ టీం ను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే8(మీడియా టుడే):**



మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన బాంబు డిస్పోజల్ బృందం సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు .భద్రతా బలగాలతో కలిసి నిర్వహించిన సెర్చ్ ఆపరేషన్లలో మావోయిస్టులకు చెందిన 6 డంప్‌లు, 5 ఆయుధాలను స్వాధీనం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన బీడీ టీంను ఎస్పీ తన కార్యాలయంలో సత్కరించారు.అదేవిధంగా మావోయిస్టులు భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకొని ఏర్పాటు చేసిన 10 ఐఈడీలను గుర్తించి చాకచక్యంగా నిర్వీర్యం చేసిన సిబ్బంది ధైర్యసాహసాలను ఎస్పీ కొనియాడారు. క్లిష్ట పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించి భద్రతా చర్యలు విజయవంతంగా నిర్వహించడం గర్వకారణమని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించే సమయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, నిర్ణీత భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. స్వీయ రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రతిభ కనబరిచిన 12 మంది బీడీ టీం సిబ్బందికి ప్రశంసా పత్రాలు, రివార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆపరేషన్స్ రవి,బీడి టీం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ బిల్లులపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 05**

ఎమ్మెల్యేనియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల సమస్యలను పాయింట్‌వైజ్‌గా మంత్రిదృష్టికి తీసుకెళ్లి,వాటిని త్వరితగతిన విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆమనగల్ పట్టణంలో ఏసీపీ కార్యాలయం,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సహా పలు ప్రభుత్వ భవనాల నిర్మాణానికి, అలాగే నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో నూతన ఎమ్మార్వో కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన నిధులను,స్థలాలను మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు,మంత్రులుజూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి,జిల్లా కలెక్టర్లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ పేపర్ మిల్లును సందర్శించిన మంత్రి జూపల్లి



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి// కాగజ్‌నగర్, మే08 (మీడియా టుడే )**

పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం కాగజ్‌నగర్‌లోని పేపర్ మిల్లును సందర్శించారు. ఈ సందర్భంగా మిల్లుసిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం మిల్లులోని వివిధ విభాగాలను మంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు.కలప నుంచి కాగితం తయారయ్యే వివిధ దశలను మంత్రి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కలపను ముక్కలుగా చేయడం (చిప్పింగ్), ఆపై గుజ్జుగా మార్చడం, రసాయనాల వినియోగం నుంచి తుది దశలో పేపర్ రోల్స్ సిద్ధమయ్యే వరకు సాగే సంక్లిష్ట ప్రక్రియను, యంత్రాల పనితీరును మిల్లు సాంకేతిక నిపుణులు ఆయనకు వివరించారు. ,ఉత్పత్తి, కార్మికుల సంక్షేమం తదితర అంశాలపై ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె హరిత ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పశు చికిత్స మరియు అవగాహన సదస్సు



**జగదేవ్ పూర్ మండలం మే 8,(మీడియా టుడే)** పశు సంవర్ధక శాఖ నిర్దేశించిన 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా, జగదేవ్ పూర్ మండల కేంద్రంలో సమగ్ర పశుసంవర్ధక చికిత్స మరియు అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. పశువైద్యాధికారులు డాక్టర్ డి. శ్వేత మరియు డాక్టర్ ఎం. చందన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ మచ్చ గణేష్, నాయకులు బుద్ధ నాగరాజు, చంద్రశేఖర్ రెడ్డి మరియు వార్డు మెంబర్ భాస్కర్ పాల్గొన్నారు. అలాగే వైద్య సిబ్బంది ఎల్.ఎస్.ఏ మౌనిక, వి.ఏ.డి స్వామి, గోపాలమిత్రలు ఎం. సిహెచ్. కనక స్వామి, ఎండి. సర్వర్ ఖాన్ మరియు మండలంలోని పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఎర్రుపాలెం మండలం కండ్రిక గ్రామంలో ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, వేజండ్ల సాయి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో దాదాపు 60 మందికి పైగా వృద్ధులు మరియు గ్రామస్తులు పాల్గొని కంటి , గుండె మరియు ఫుల్ బాడీ చెకప్ లు చేయించుకోవడం జరిగింది, ఈ యొక్క వైద్య శిబిరంలో గ్రామ సర్పంచ్ భూక్య రాము, గ్రామ ఉపసర్పంచ్, వేజీశీడ్ల శ్రీనివాసరావు, గ్రామ సెక్రెటరీ సైదా రెడ్డి , గ్రామ పాలకవర్గశీ, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో దళిత క్రైస్తవుల శాంతి ర్యాలీ

### 1950 జీవోను వెనక్కి తీసుకోవాలి - దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : దళిత క్రిస్టియన్ హక్కుల సాధన కోసం శాంతి ర్యాలీ ని క్రైస్తవులు శుక్రవారం విజయవంతం చేశారు. 8 వ తారీకు శుక్రవారం ఉదయం 7 గంటలకు పెవిలియన్ గ్రౌండ్ నుండి ప్రారంభమై ఎన్ టి ఆర్ సర్కిల్ వరకు తెలంగాణ దళిత క్రైస్తవ హక్కుల సాధన కమిటీ ఖమ్మం జిల్లాలోని అన్ని పాస్టర్స్ ఫెలోషిప్స్ ఆధ్వర్యంలో పల్లా రాజశేఖర్ సి ఎస్ ఐ పీస్ కమిటీ చైర్మన్ అధ్యక్షతన అత్యంత ఘనముగా జరిగినది.ఈ ర్యాలీ కి ముఖ్య అతిథిలు గా సి ఎస్ ఐ బిషప్ పద్మారావు పాల్గొని ఈ ర్యాలీ నిర్వహించడం వలన కోట్లాది మంది దళిత క్రైసవులందర కి మేలు జరుగుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దయ చేసి దళిత క్రిస్టియన్ లకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ముఖ్య నాయకులు పాల్గొని ఏకమై కలసి మన హక్కుల కోసం పోరాటం చేసి సాధించుకోవాలని మాల మహానాడు జి. వీరభద్రం, ఎం ఆర్ పి ఎస్ జాతీయ నాయకులు, నందిపాటి మనోహర్ కె వి పి ఎస్ ఖమ్మం జిల్లా నాయకులు , ఖమ్మం జిల్లా క్రైస్తవ ముఖ్య నాయకులు చల్లగుండ్ల.రమేష్ బాబు , వేముల సత్యం , పి. జేకర్యా హనుమంతరావు ,పి. సైమన్, నేలాల బాలస్వామి,టి. మధు, లాజర్ నాయక్ , బోడా దానియేలు ,టైటస్ నాయక్, దేవిడ్ చిన్ని, కె .ఎలీషా శ్రీనివాస్ , జె.ఎస్. రాధాకృష్ణ,సి ఎస్ ఐ డయాసిస్ యూత్ సెక్రటర్ ఏర్పుల కిషోర్,సి ఎస్ ఐ పాస్టర్ రెవరెండ్ విశ్వం జాన్, సామ్యూల్, సి ఎస్ ఐ చర్చి సెక్రటరీ జంగం.సుధాకర్ ,ఆర్ సి ఎం ఫాదర్ రాజారావు, ఎల్డర్ ప్రసాద్ ,హెబ్రోన్ ఎల్డర్ ప్రభాకర్ రావు , కొమ్ము బాబురావు, పాల్ సంజీవ రావు, పాల్ బాలస్వామి, మధిర నియోజకవర్గ నాయకులు పి.రాజ రత్నం,ఖమ్మం నియోజక వర్గం నాయకులు జి.రత్నం, ప్రభు ప్రకాష్, పాలేరు నియోజకవర్గ సెక్రటరీ కె. సామ్యూల్ పిన్ని , కారేపల్లి మండల ప్రేమ్ సాగర్, రూరల్ మండలం పాల్ రాజ్, వేణు మోజెస్, సురేష్, అబ్రాహాము (తిరుమలాయపాలెం),జీవరత్నం, (రఘునాథ పాలెం),అబ్రహాం (బోనకల్), త్యాగరాజు (కామేపల్లి), కొణిజర్ల మండలం ప్రసాద్ ఖమ్మం పట్టణ ప్రముకులు రవి కిరణ్, పల్లా కిషోర్, పాస్టర్ ఆడమ్, ఎం.సంజీవరావు,జాకబ్, సాల్మన్ బాబు ,చిరంజీవి ,ప్రశాంత్,నియోజక వర్గం,మండలం,పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత జావీద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ రఘురాం రెడ్డి

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం: నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావీద్ కుటుంబ సభ్యులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం పరామర్శించారు. జావీద్ నివాసానికి చేరుకున్న ఎంపీ, అక్కడ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం జావీద్ కుమార్తెలు షెహలా జావీద్, మదిహలను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.?ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. మహమ్మద్ జావీద్‌తో తనకు ఎంతో కాలంగా సన్నిహిత, వ్యక్తిగత అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నిరంతరం శ్రమించిన నిబద్ధత గల నాయకుడని కొనియాడారు. పార్టీ బలోపేతానికి చేసిన కృషి వెలకట్టలేనిదని, జావీద్ మరణం పార్టీకి, నగరానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు దీపక్ చౌదరి, డీసీసీ సెక్రటరీ ముక్రం అలీ ఖాన్, నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా యువజన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి

## రాష్ట్ర మంత్రి శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క)

**.క్రమశిక్షణతో కష్టపడే ప్రతి యువ కార్యకర్తను పార్టీ గుర్తిస్తుంది**



**ములుగు జిల్లా (చల్వాయి)మే 8, 2026(మీడియా టుడే)**

ములుగు జిల్లా చల్వాయిలో జరిగిన జిల్లా యువజన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర మంత్రి శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కోసం కష్టపడుతున్న యువ నాయకులను ఆమె అభినందించారు. క్రమశిక్షణతో కష్టపడే ప్రతి యువ కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని, భవిష్యత్తులో వారికి ముఖ్యమైన బాధ్యతలు ఉంటాయని మంత్రి హామీ ఇచ్చారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులుగా గెలుపొందిన యువ నాయకులను, అలాగే కొత్తగా ఎన్నికైన మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులను మంత్రి శాలువాలతో సత్కరించారు. గతంలో క్రియాశీలకంగా పనిచేసిన యూత్ కాంగ్రెస్ నాయకులకు ఇప్పటికే నామినేటెడ్ పదవులు ఇచ్చామని, కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుందని సీతక్క గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు కీలక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు పైడాకుల అశోక్ ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.ఇస్సార్ ఖాన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు.కుంజా సూర్య: యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.భానోత్ రవిచందర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్.మారం సుమన్ రెడ్డి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు.రేగ కల్యాణి ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్.వసంత శ్రీనివాస్ యాదవ్ (రవాణా శాఖ స్టేట్ డైరెక్టర్), గొల్లపల్లి రాజేందర్ గౌడ్ (కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు), మరియు ఇతర సీనియర్ నాయకులు ఈ సమావేశంలో పాల్గొని యువతను ఉత్సాహపరిచారు.

## ప్రణాళికాబద్ధంగా ఏసంగి ధాన్యం కొనుగోలు కలెక్టర్

**రైతుల వద్ద నుండి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం - జిల్లాలో రోజుకు 480 లారీల ధాన్యం తరలించడం**

**రవాణా అంశాలలో వేసవి ఉష్ణోగ్రతతో పాటు ఇతర రాష్ట్రాలలో కొనసాగుతున్న ఎన్నికల సందర్భంగా హమాలీల కొరత.**

**జిల్లాలో రెండూ ప్రైవేట్ గోదాములను అద్దెకు తీసుకుని కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా నిల్వ చేసే విధంగా చర్యలు**

**ధాన్యం తూకంలో పారదర్శకంగా జరిగేందుకు పటిష్ట చర్యలు - మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్**



మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 8

రైతు సంక్షేమంలో భాగంగా మెదక్ జిల్లాలో 533 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ఒక ప్రకటనలో తెలిపారుశుక్రవారం జిల్లాలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై కలెక్టర్ గారు ఒక ప్రకటన విడుదల చేస్తూ రైతుల వద్ద నుండి చివరి గింజ వరకు కొనుగోలు చేసే విధంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో సంబంధిత నగదును జమ చేసే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వేసవి దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళలలో ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియ కొనసాగించడం జరుగుతుందని, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో ఇప్పటి 67,489,480 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చెసి 62.87 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడము జరిగింది అని తెలిపినారు.అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్ల తో కప్పి ఉంచాలని కేంద్రాల నిర్వహకులకు తెలియజేయటం జరిగింది.ధాన్యం కొనుగోలు, రవాణా అంశాలలో వేసవి ఉష్ణోగ్రతతో పాటు ఇతర రాష్ట్రాలలో కొనసాగుతున్న ఎన్నికల సందర్భంగా రైస్ మిల్లుల నందు హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న ధాన్యం త్వరగా ఆరబెట్టి రైస్ మిల్లులకు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని, వరి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అందుబాటులోపరికరాలులిజిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు.టార్పాలిన్లు 15540, తూకం వేసే యంత్రాలు 668 ప్యాడీ క్లీనర్లు 278 తేమ శాతం చూసే మెషిన్లు 664 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించాలని కలెక్టర్ సూచించారు.

## తాండ్ర జిల్లా పరిషత్పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా మార్చిన సీఎంకి ధన్యవాదాలు

### రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు.కాయితి ఆశాదీప్ రెడ్డి



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 08**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్' టి పి ఎస్ కార్యక్రమంలో భాగంగా, స్థానిక తాండ్ర జిల్లా పరిషత్ పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తూ,తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా( టీపీఎస్)మార్చినందుకు తాండ్ర గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి గ్రామ ప్రజల తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.కార్పొరేట్ విద్య: ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా, ఇంగ్లీష్ మీడియంలో, ఉచితంగా నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో,సమగ్ర విద్యా విధానం: ప్రీ-ప్రైమరీ (చీబతీంవతీఎ) నుండి 12వ తరగతి వరకు విద్యను అందించేలా,సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, రవాణా సౌకర్యాలను కల్పిస్తుండటంతో గ్రామీణ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లోని పేద విద్యార్థులకు కూడా ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అందుబాటులోకి వస్తోందని, దీనివల్ల ప్రైవేట్ స్కూళ్లకు ఫీజులు కట్టే భారం తప్పుతుందని గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.తాండ్ర జెడ్పి స్కూల్ ని తెలంగాణ పబ్లిక్ స్కూల్ టిపిఎస్ మార్చడానికి సహకరించిన ప్రభుత్వ పెద్దలు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి,కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి.తెలంగాణ పంచాయతీ ట్రిబ్యునల్ చైర్మన్ సూదిని రాంరెడ్డి, సూదిని మనోహర్ రెడ్డి కి, మరియు కాయితి సాయి రెడ్డి గ్రామ వార్డు నెంబర్ తో పాటు గ్రామ ప్రజల సీఎంకి కృతజ్ఞతలు తెలిపారు.

## బిజీ వెంకటాపూర్ ఆదర్శ గ్రామంగా మార్పు దిశగా అడుగులు



**జగదేవ్ పూర్ మండలం మే 8, (మీడియా టుడే)**
గ్రామాభివృద్ధి అనేది మనందరి సామూహిక బాధ్యత అని, అందరం కలిసికట్టుగా కృషి చేస్తేనే "ఆదర్శ గ్రామం" సాధ్యమవుతుందని సిద్ధాంతకర్తలు పిలుపునిచ్చారు. జగదేవ్ పూర్ మండలంలోని బిజీ వెంకటాపూర్ గ్రామంలో బాల వికాస్ సంస్థ ఆధ్వర్యంలో ఆదర్శ గ్రామ నిర్మాణంపై గ్రామ నాయకులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చెక్కల పరమేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. తమ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు బాల వికాస్ సంస్థ ముందుకు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రతి వీధి నుండి ప్రజలను ఈ పథకంలో భాగస్వాములను చేస్తామని, గ్రామ పంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గత 40 ఏళ్లుగా తెలంగాణ మరియు ఇతర రాష్ట్రాల్లో లక్షలాది మందికి లబ్ధి చేకూరుస్తున్న బాల వికాస్ ప్రతినిధులు మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా, ఐక్యమత్యంతో పనిచేస్తేనే మార్పు సాధ్యమని సూచించారు. "మన గ్రామం - మన బాధ్యత" అనే భావనను ప్రజల్లో పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోకల బాబు ముదిరాజ్, వార్డ్ మెంబర్లు చెక్కల బాలరాజు, సుధాకర్, కారింగుల బాలమణి, పంచాయతీ సెక్రటరీ తిరుపతి, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ మహిళా సంఘాలు మరియు సుమారు 30 మంది ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## డప్పు చప్పుడుతో వెళ్లి బొట్టు పెట్టి మోదీ సభకు పిలిచి సంగారెడ్డి బీజేపీ జిల్లా అధ్యక్షురాలి వినూత్న ఆహ్వానం



**రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, మే 8 :**
ఈ నెల 10వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ పరేడ్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభకు వస్తున్నారు. మూడో సారి ప్రధాని అయినా తరువాత మొట్టమొదటి సారిగా నరేంద్ర మోదీ తొలి సారిగా తెలంగాణ కు రావడం పట్ల.. బీజేపీ నాయకత్వం భారీ జనసమీకరణ మీద దృష్టి పెట్టింది. ఈ క్రమంలో ఇవాళ సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంలో ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి, సంగారెడ్డి బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి స్థానికులను వినూత్న ఆహ్వానంతో స్వాగతం పలికారు. సంగారెడ్డి జిల్లా నుంచి భారీగా జనసమీకరణ కోసం బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కేవలం రాజకీయ ప్రచారంగా కాకుండా, ఒక ఇంటి శుభకార్యంలా ప్రతి ఇంటికీ వెళ్లారు. డప్పు చప్పులతో ఆడబిడ్డలకు, డాక్టర్స్, లాయర్స్, పెద్దలకు నుదుటన బొట్టు పెట్టి, ఎంట్రీ పాస్ లను ఇచ్చి సాదరంగా సభకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, బీజేపీ నాయకులు బలరాం, పద్మావతి, తదితరులు ఉన్నారు.

**రాజకీయాలకతీతంగా సభకు రండి**

**ఎమెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి**

' తెలంగాణ అభివృద్ధి విషయంలో కేంద్ర బీజేపీ సర్కార్ చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రాజకీయాలకతీతంగా, దేశ ప్రధాని మన రాష్టానికి వస్తున్న వేళ.. ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నదే మా సంకల్పం. ప్రధాని ఆ రోజున సుమారు రూ. 8 వేల కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం చేయనున్నారు. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా పరిధిలో రూ. 2360 కోట్లతో జహీరాబాద్ ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ కింద శంకుస్థాపన చేయనున్నారు. అందుకే ప్రతి ఒక్కరినీ గౌరవంగా బొట్టు పెట్టి పిలుస్తున్నాం. పెద్ద ఎత్తున్న ఈ సభ కు విజయవంతం చేయాలి.' అని అంజిరెడ్డి అన్నారు.

## మెదక్ ప్రభుత్వ ఐటీఐలో 11న 'ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళ'

**మెదక్ జిల్లా (మీడియా టుడే) ప్రతినిధి, మే 8**
?మెదక్, పట్టణంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ (ITI) కళాశాల ప్రాంగణంలో ఈ నెల 11.05.2026 (సోమవారం) నాడు "ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా" నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ మరియు కన్వీనర్ గుమ్మకొండ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.?ఈ మేళాలో మెదక్ జిల్లాతో పాటు హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుండి పలు ప్రముఖ పరిశ్రమలు, కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేసుకోనున్నాయి. కావున మెదక్ పట్టణంలోని మరియు జిల్లావ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు, ఐటీఐ ఉత్తీర్ణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ముగిసిన చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు



**నడిగూడెం, మే 8 (మీడియా టుడే);-**
మండల పరిధిలోని కలివిరాల గ్రామంలో చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా మూశాయి ఐదు రోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో భక్తులు పూజారులు పూజలు నిర్వహించారు చివరి రోజు కావడంతో కోలాట బృందంతో స్వామివారి ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కుందూరి రామిరెడ్డి కమిటీ సభ్యులు గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి చింతలపాటి శ్రీనివాస్ పాతకొట్ల వెంకన్న నక్క చంద్రం మాజీ సర్పంచ్ నీలిమా గాంధీ సోమ గాని రామయ్య వెంకటరెడ్డి చింతకుంట్ల వెంకటరెడ్డి గ్రామస్తులు తదితరులు ఉన్నారు

# కాళేశ్వరం పేరిట గత ప్రభుత్వం వృథా ఖర్చు

**తుమ్మిడిహెట్టి పునరుద్ధరణకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ కృషి**

**మహారాష్ట్ర ప్రభుత్వంతో త్వరలోనే చర్చలు**

**తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకరించాలి**

**ఇటు ప్రధాని నరేంద్ర మోదీ, అటు మహారాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి**

**తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ ప్రతిపాదిత ప్రాంతాన్ని క్షేత్ర స్థాయిలో సందర్శించిన మంత్రులు**

**ప్రాణహిత నదికి జలహారతి పట్టిన మంత్రులు జూపల్లి, వివేక్**



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే08( మీడియా టుడే)**
తెలంగాణలో సాగునీటి రంగానికి పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం తుమ్మిడిహెట్టిని సందర్శించిన మంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి ప్రాణహిత నదికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, జలహారతి ఇచ్చారు. తుమ్మిడిహెట్టి ప్రతిపాదిత సైట్ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బరాజ్ ఎత్తు, సామర్థ్యం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులు, మహారాష్ట్ర లో ఉన్న శివిని గ్రామ పరిధిలోని ముంపు పరిధి, అటవీ, పర్యావరణ అనుమతులు, తదితర అంశాలపై సాగునీటి పారుదల శాఖ అధికారులతో చర్చించారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలకులు పక్కనబెట్టిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు (తుమ్మిడిహెట్టి బరాజ్) పునరుజ్జీవం పోయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2008లో రూ.38,500 కోట్ల అంచనా వ్యయంతో 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో డా. బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టుకు భూమిపూజ చేశారని గుర్తుచేశారు. "అప్పట్లోనే 106 కి.మీ మేర కెనాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి, 71.5 కి.మీ మేర భూసేకరణ పూర్తి చేశారని, 46 కి.మీ మేర పనులు కూడా పూర్తయ్యాయని వెల్లడించారు. అయితే, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పక్కనబెట్టి, కాళేశ్వరం పేరుతో లక్షల కోట్లు ఖర్చు చేసి ఖజానాకు భారీ గండి కొట్టింది అని మండిపడ్డారు. గ్రావిటీ ద్వారా నీటిని మళ్లించే అవకాశం ఉన్నా, గత ప్రభుత్వం పంపుల ద్వారా నీటిని ఎత్తిపోయడంతో ఆర్థిక భారం పెరగడమే కాకుండా విద్యుత్ బిల్లులు కూడా భారంగా మారాయని మంత్రి ధ్వజమెత్తారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగిపోవడంతో ఇప్పుడు ఆ నీటిని వాడుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మిస్తే ఒక్క యూనిట్ విద్యుత్ ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీటిని తరలించవచ్చని, తద్వారా సిర్పూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, చెన్నూరు రైతాంగానికి గొప్ప మేలు జరుగుతుందని స్పష్టం చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద 150 మీటర్ల మేర బరాజ్ నిర్మాణానికి అంగీకరించాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరనున్నట్లు మంత్రి చెప్పారు. "మహారాష్ట్రలోని శివిని గ్రామానికి ఎలాంటి ముంపు సమస్య ఉండదు. భూములు కోల్పోయే వారికి మెరుగైన పరిహారం, సదుపాయాలు కల్పిస్తాం. ఈ ప్రాజెక్టు వల్ల రెండు రాష్ట్రాల్లోనూ భూగర్భ జలాలు పెరుగుతాయి" అని వివరించారు.

**బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు చొరవ చూపాలి**

ఈ నెల 10న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు రానున్న నేపథ్యంలో, రాష్టానికి చెందిన కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు ఈ ప్రాజెక్టు అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి జూపల్లి కోరారు. 'వికసిత్ భారత్' అని నినదించే కేంద్ర ప్రభుత్వం, పెద్ద మనసుతో తెలంగాణ రైతుల పక్షాన నిలబడి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

**రాజకీయాలకు తావులేదు**

రాష్ట్ర ప్రజల ప్రయోజనాల దృష్ట్యా చేపడుతున్న ఈ ప్రాజెక్టు విషయంలో ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. సాగునీటి రంగాన్ని గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందరూ సహకరించాలని కోరారు.

కమిషన్ ల కోసం కెసిఆర్ ప్రాణహిత తరలించారుకెసిఆర్ ఓ తుగ్లక్ సీఎంరాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారురాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిప్రాణహిత ప్రాజెక్టు ను కెసిఆర్ కమిషన్ల కోసమే తుమ్మిడి హెట్టి నుండి కాళేశ్వరం కు తరలించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కు తీవ్ర అన్యాయం చేశారనిరాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పనా, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.కేసీఆర్ తుగ్లక్ సీఎం అని, బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపించారు.కెసిఆర్ హయాంలో చిన్న కాంట్రాక్టర్ మేఘా కృష్ణారెడ్డి ప్రపంచ స్థాయి కి ఎదిగారని ఎద్దేవా చేశారు. మహారాష్ట్ర తో తుమ్మిడి హెట్టి ఒప్పందం చేసుకుని కాళేశ్వరం కట్టారని , పదివేల కోట్లు ఖర్చు చేసిన దానికి ఇరవై అయిదు వేల కోట్లిస్తే కంప్లీట్ అయ్యేదని , లక్ష కోట్ల తో కాళేశ్వం కడితే ఒక్క టీఎంసీ కూడా సరిగ్గా వాడలేదన్నారు.ప్రాణహిత ప్రాజెక్ట్ తో 16లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని ,ఉమ్మడి ఆదిలాబాద్ కి 2 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని ,తుమ్మిడి హెట్టి ప్రాజెక్ట్ నిర్మాణం తో మహారాష్ట్రకు ఎటువంటి నష్టం లేదని స్పష్టం చేశారు. మహా సీఎం ఫడ్నవీస్ ఒప్పుకోవాలని ,త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రాణహిత ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేస్తారని తెలిపారు.మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకునేలా తెలంగాణా బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కృషి చేయాలి రైతులకి న్యాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, పాల్వాయి హరీష్ బాబు, కలెక్టర్ హరిత, ఎస్పీ నిఖిత పంత్ తదితరులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో నమ్రతకు పీహెచ్.డీ.



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 8 :**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఇ. నమ్రత డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'గది ఉష్ణోగ్రత వద్ద విష వాయు సంవేదక అనువర్తనాల కోసం టైటానియం డయాక్సైడ్ (ఆటూ2)-డోప్ చేసిన లోహ-కర్బన చట్రాలు (మీఫ్) ఉత్పన్నాలు, పోర్ఫిరిన్ ఆధారిత మీఫ్‌ల సంశ్లేషణ, లక్షణ నిర్ధారణ'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.ఎస్.సురేంద్ర బాబు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ నమ్రత చేసిన డాక్టరల్ పరిశోధనలో, సాధారణ పరిస్థితులలో ప్రమాదకర వాయువులను, ముఖ్యంగా అమ్మోనియాను గుర్తించడానికి ఒక వినూత్నమైన విధానాన్ని అందిస్తుందని తెలియజేశారు. పర్యావరణ భద్రత, ప్రజారోగ్యంపై దృష్టి సారిస్తూ, ఆమె తన పరిశోధనలో టైటానియం డయాక్సైడ□(TiO2)ను లోహ-కర్బన చట్రాలు (మీఫ్), పోర్ఫిరిన్ ఆధారిత నిర్మాణాలతో అనుసంధానించి అధునాతన సెన్సింగ్ పదార్థాలను అభివృద్ధి చేసినట్టు వివరించారు. ఈ నూతన మిశ్రమ పదార్థాలు సాంప్రదాయ పదార్థాలతో పోలిస్తే మెరుగైన సున్నితత్వం, ఎంపిక సామర్థ్యం, వేగవంతమైన ప్రతిస్పందన, దీర్ఘకాలిక స్థిరత్వాన్ని ప్రదర్శిస్తాయన్నారు. గది ఉష్ణోగ్రత వద్ద అమ్మోనియాను సమర్థవంతంగా గుర్తించడంలో జింక్-డోప్ చేసిన టైటానియం డయాక్సైడ్ / జింక్ ఆక్సైడ్ మిశ్రమం, పోర్ఫిరిన్ ఆధారిత హైబ్రిడ్ల యొక్క అద్భుతమైన పనితీరును ఈ అధ్యయనం ప్రస్ఫుటీకరించినట్టు తెలిపారు. ఇది వాస్తవ ప్రపంచ అనువర్తనాల కోసం తక్కువ ఖర్చుతో కూడిన, శక్తి సామర్థ్యం గల పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. డాక్టర్ నమ్రత పరిశోధన, పర్యవేక్షణ, పారిశ్రామిక భద్రత, ఆరోగ్య సంరక్షణ నిర్ధారణ వంటి రంగాలలో ఉపయోగపడే అవకాశం ఉన్న తదుపరి తరం గ్యాస్ సెన్సార్ టెక్నాలజీలకు గణనీయంగా దోహదపడుతుందని తెలిపారు. డాక్టర్ నమ్రత సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**రాష్ట్ర ఆబ్కారీ - మధ్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి,**

**జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు - కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి,**



**మే08 ( మీడియా టుడే )**
అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆబ్కారీ - మధ్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్ క్లబ్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె. హరిత, ఎస్.పి. నితికా పంత్, జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కామ్డే అనిల్, కాగజ్ నగర్ మున్సిపల్ చైర్ పర్సన్ షాహిన్ సుల్తానా లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రికి మాట్లాడుతూ జిల్లాలో రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. బోరిగాం శివారులో నిర్మించిన 2 పడక గదుల ఇండ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. కాగజ్ నగర్ పట్టణానికి మొదటి విడతలు 630 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, మొదటి విడతలో రానివారు నిరాశ చెందవలసిన అవసరం లేదని, అర్హత గల వారికి రెండవ విడతలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. కాగజ్ నగర్ పట్టణ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, రహదారి విస్తరణ, మురుగు కాలువల వ్యవస్థ, సి సి రహదారుల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న వంతెనల పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొమురం భీం ప్రాజెక్టు ఆనకట్ట పనులు సి డబ్ల్యు సి నివేదిక రాగానే ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. కాగజ్ నగర్ పట్టణ అభివృద్ధికి 18 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు. మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందజేయడంలో ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. సిర్పూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రాణహిత నదిపై బరాజ్ నిర్మాణం చేపడితే ఈ ప్రాంతానికి సాగునీరు అంది భూములు సస్యశ్యామలం అవుతాయని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు అందరూ సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. కాగజ్ నగర్ పట్టణ అభివృద్ధికి అదనంగా నిధులు మంజూరు చేయాలని, పోడు భూములను సాగు చేయకుండా అటవీ అధికారుల అడ్డుపడుతున్న సమస్యను పరిష్కరించాలని, కార్మికుల సంక్షేమం కోసం సిర్పూర్ పేపర్ మిల్ యాజమాన్యం దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం 288 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి.డి. టి.ఎన్. ప్రకాష్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి వెంకన్న మృతి బాధాకరం మండల కార్యదర్శి వేపూరి సుధీర్

**నడిగూడెం,మే 08(మీడియా టుడే):-**




మండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకన్న మృతి బాధాకరమని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి వేపూరి సుధీర్ అన్నారు శుక్రవారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన వెంకన్న మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి వెంకన్న పార్టీకి వెలకట్టలేని సేవ చేశాడని తన సేవలు అరవలేని అని వారి ఆశయాలను మేము ముందుకు తీసుకెళ్తామని పార్టీ కోసం పార్టీని నమ్ముకున్న వారి కోసం అహర్నిశలు కృషి చేశారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొక్క లక్ష్మీ వీణ బిక్షపతి మాజీ ఎంపీటీసీ శెట్టి జ్యోతి సతీష్ గ్రామ శాఖ అధ్యక్షులు పోలంపల్లి వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ కొత్తపల్లి రమేష్ ఉపేందర్ సురేష్ స్టాలిన్ సురేందర్ తదితరు నివాళు లర్పించారు

# తెలంగాణలో అరాచక పాలన

## రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువు :ప్రవీణ్ కుమార్

**నడిగూడెం, మే 08(మీడియా టుడే)**



.తెలంగాణలో శాంతిభద్రతలు అదుపు తప్పయని, రాష్ట్రం లో అరాచక పాలన నడుస్తుందని, అరాచక పలనకు ప్రజలు గద్దె దించాలని కోరుకుంటున్నారని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక మాజీ డిజిపి భార్య హత్యకు గురి కావటం నమ్మలేని నిజమని, శాంతిభద్రతలు గాడి తప్పాయని అనటానికి ఇదే నిదర్శనమని, ఇటీవల కరీంనగర్ లో జ్యూవెలరీ షాప్ లో పట్టపగలే దొంగతనం జరిగిన ఇంతవరకు దొంగలను పట్టుకోలేకపోవడం విచారకరమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ కి మూటలు పంపే శ్రద్ధ, రాష్ట్రంలో శాంతి భద్రతలపై లేవని అన్నారు. 2022లో వరంగల్లో బీసీ డిక్లరేషన్ చెప్పిన విధంగా బీసీలకు కాకుండా రాష్ట్రంలో అగ్రకులాల వారికే కాంట్రాక్టులు దక్కుతుందని అన్నారు. టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఓటుకు నోటు కేసులో దొరికిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను ఏ విధంగా అయితే జైల్లోఉన్నాడో, ఇప్పుడు బిఆర్ఎస్ నాయకులు అందరిపై తప్పుడు కేసులు బనాయించి అందరిని జైల్లో వేయాలని చూస్తున్నాడని అన్నారు. అదేవిధంగా బిజెపి కాంగ్రెస్ బంధం కూడా ఒక్కటేనే అన్నారు. కరీంనగర్ లో పాడి కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడి అన్యాయమని అన్నారు. రాష్ట్రం భారీ నీటిపారుదల శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నియోజకవర్గం లో ఎంతమంది బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సోదరులకు కాంట్రాక్టులు ఇచ్చారు తెలపాలని అన్నారు. రేవంత్ రెడ్డి రాష్ట్ర హోం మంత్రి పదవికి రాజీనామా చేయవలసిందే నని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని సిట్ లు ఎన్ని కమిషన్ వేసిన అవన్నీ నిరర్థకంగానే ఉన్నాయని అన్నారు. అదేవిధంగా కోదాడ మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ కోదాడలో గతంలో దళిత బిడ్డ లాక్ ఆప్ డెత్, 06వ తారీఖున రోడ్డుపై భర్త భార్యను చంపటం, రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో లేవు అనటానికి ఈ సంఘటన ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పళ్ళ నర్సిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు భువనగిరి ఉపేందర్, కాసాని ఉపేందర్, మండల టిఆర్ఎస్ సమన్వయకర్త అనంతుల ఆంజనేయులు, మండల మైనార్టీ నాయకులు జలీల్ అహ్మద్, ఉద్యమకారుడు దున్న ప్రవీణ్, టిఆర్ఎస్ నాయకులు మేకల గంగరాజు, తంగేళ్ల మహేష్, ఎస్ కే జాన్ షరీఫ్, కంభంపాటి నాగేశ్వరరావు, బీరవెజల్లి జగన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతి యువకులకు ఉచిత ఇంటర్నెట్ సేవలు

**ఆసిఫాబాద్ (మీడియా టుడే) మే 8**

జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో కొలువుల కోసం సన్నదం అవుతున్న నిరుద్యోగ యువతి యువకులకు కోసం భాజపా జిల్లా యూత్ అధ్యక్షులు గాజుల రాజేంద్రప్రసాద్ తన స్వంత ఖర్చులతో ఇంటర్నేట్ (వైఫై)నీ అందిస్తున్నారు,గత సంవత్సరం ప్రారంభించగా మళ్ళీ ఈ సంవత్సరం కూడా ఉచితంగా వైఫై సేవలను అందిస్తున్నారు,దీనిని గ్రంథాలయానికి వచ్చి ఉద్యోగాలకోసం ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు

# జ్యోతిబాపూలే విగ్రహ ఆవిష్కరణ పోస్టర్లు ఆవిష్కరణ

## ఈ నెల 18న జ్యోతిబాపూలే విగ్రహ ఆవిష్కరణ

**ఆసిఫాబాద్( మీడియా టుడే)మే 8**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఖిరిడి గ్రామంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామంలో జ్యోతిరావ్ పూలే విగ్రహ ఆవిష్కరణ పోస్టర్లను కిరిడి గ్రామ మాలి సంఘం నాయకులు నగో మారుతి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాలి సంఘం నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహాత్మ బిరుదు పొందిన జ్యోతిబాపూలే విగ్రహా విష్కరణ కార్యక్రమం 18న సాయంత్రం 5 గంటలకు వాంకిడి మండలం కిరిడి గ్రామంలో జరుగుతుందన్నారు. సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు ముఖ్య అతిథులు నాయకుల ప్రసంగాలు, 9 గంటల నుంచి సప్తకన్జేరి సత్యపాల్ మహారాజ్ కీర్తన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మాలి కులస్తులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బహుజన సోదరులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాలి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్లే శ్రీనివాస్ డబ్బా గ్రామ సర్పంచ్ సంతోష్ ఉపసర్పంచ్ తాకిరే మౌనిక వరప్రసాద్ మాలి సంఘం మండల అధ్యక్షుడు నీకోడే సందీప్ మరియు గ్రామస్థులు నాగేష్ గణేష్ శంకర్ సంతోష్ మల్లేష్ బాపు తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 13 నుండి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ప్రారంభం

## పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు - కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నిజామాబాదు, మే 08 (మీడియా టుడే ప్రతినిధి):**

ఈ నెల 13 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వీ.సీ హాల్ లో కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం సమీక్ష జరిపారు. ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 17,789 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకానున్నారని కలెక్టర్ తెలిపారు.మొదటి సంవత్సరం పరీక్షలకు 11,425 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 6364 మంది హాజరుకానున్నారని వివరించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 39 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షలు రెండు సెషన్లలో జరుగుతాయని, ప్రతీరోజు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఫస్టియర్ పరీక్షలు, తిరిగి సాయంత్రం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు సెకండియర్ పరీక్షలు కొనసాగుతాయని అన్నారు. వార్షిక పరీక్షల తరహాలోనే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను కూడా సజావుగా, పకడ్బందీగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రతీ అంశాన్ని కూలంకషంగా పరిశీలిస్తూ తుది ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ముఖ్యంగా ప్రైవేటు సెంటర్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. పోలీస్, ఆర్టీసీ, రెవెన్యూ, పోస్టల్, మెడికల్ అండ్ హెల్త్ తదితర లైన్ డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రశ్నపత్రాలను ఆయా రూట్ ల వారీగా పోలీసు బందోబస్తు మధ్య తీసుకెళ్లాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తు ఉండేలా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా రక్షిత మంచినీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని, తగినంత గాలి, వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లతో ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లను ఎగ్జామ్ సెంటర్లలో అందుబాటులో ఉంచాలని, మూడు పరీకా కేంద్రాలకు కలుపుకుని ఒకటి చొప్పున 108 అంబులెన్స్ లను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షలు కొనసాగే సమయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్షలు ప్రారంభం అయ్యే నిర్ణీత సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు ఎలాంటి ఆందోనళకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయా పరీక్షా కేంద్రాల్లో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించాలని అన్నారు. కాపీయింగ్ ను నిరోధించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాలని అన్నారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవికుమార్, నిజామాబాద్ ఏసీపీ బి.ప్రకాష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిర్ణిత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ - అత్యాధునిక వసతులతో లక్ష్మీపురం లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం.**

**చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన.**

**మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ప్రభుత్వం నిర్మాణం చేపట్టిందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారుశుక్రవారం మధిర నియోజకవర్గం వర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. బోనకల్ మండలం లక్ష్మీపురం లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ ప్రాంతాలను తిరిగుతూ పనుల నాణ్యతను క్షేత్రస్థాయిలో భవనాల నమూనా మ్యాప్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద లింక్, అంతర్గత రోడ్డు, విద్యుత్ సరఫరా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ**

మధిర నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థకు పోటీ ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన మౌళిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో ఉత్తమైన చదువు అందించే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించేందుకు సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేసి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఖమ్మం జిల్లా పరిధిలో ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు అయి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో



పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని నిర్మాణంలో పేదపిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులను పూర్తి చేసి సకాలంలో అందించేలాగ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. త్వరితగతిన వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని, నిర్ణిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య, బోనకల్ మండల తహసీల్దారు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాల కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలి

## - మాల మహానాడు డిమాండ్ - చేవెళ్ల డిక్లరేషన్ హామీలు అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి




**మణుగూరు,మే 08 (మీడియా టుడే):**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు పలు కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు కేటాయించడం స్వాగతిం చదగ్గ విషయమేనని, అయితే చేవెళ్ల డిక్లరేషన్‌లో దళితులకు ఇచ్చిన హామీలు ఇంకా అమలు కాకపోవడం బాధాకరమని మాల మహానాడు నాయకులు పేర్కొన్నారు.మణుగూరులోని మాల మహానాడు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మండల అధ్యక్షుడు వేర్పుల నరేష్, ప్రధాన కార్యదర్శి బూర్గుల సతీష్ మాట్లాడుతూ, తక్షణమే మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.2,000 కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మాలలు కృషి చేశారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాలలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. వర్గీకరణ కారణంగా విద్య, ఉద్యోగ అవకాశాల్లో నష్టం జరుగుతోందని, మాల కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం వల్ల ఆర్థికంగా వెనుకబడే పరిస్థితి ఏర్పడుతోందన్నారు.ముఖ్యమంత్రి వెంటనే మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి, సమాజాభివృద్ధికి కట్టుబడి పనిచేసే వారికి అవకాశం కల్పించాలని కోరారు. మాలల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశం లో మాల మహానాడు నాయకులు మద్దెల భద్రయ్య,వేర్పుల సురేష్,బూర్గుల సంజీవరావు, తోట ప్రసాద్,వేల్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం రవాణా విషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం అదరపు కలెక్టర్



**మెదక్ జిల్లా( మీడియా టుడే) ప్రతినిధి మే 8**

ధాన్యం రవాణా విషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. రైతులు ఆందోళన పడాల్సిన పని లేదు ధాన్యాన్ని చివరికి గింజ వరకు కొంటాం రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని శుక్రవారం మెదక్ మున్సిపల్ పరిధిలోని అవుసులపల్లి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం తూకం, పలు రికార్డులు,ట్యాబ్ ఎంట్రీ,లోడింగ్ పక్రియను, తేమశాతాన్ని పరిశీలించారు. అకాల వర్షాలతో ధాన్యాన్ని కాపాడడానికి టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,రైతులు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు.లోడింగ్ ప్రక్రియను అతి త్వరగా చేపట్టాలని, లేబర్ ను, లారీలను అందుబాటులో ఉంచుకోవాలని, నిబంధనల మేరకు తేమ శాతం ఉండాలని, నిర్వాహకులకు సూచించారు. మిల్లర్లు ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను త్వరగా చేసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్., డిఎం సివిల్ సప్లై జగదీష్, కొనుగోలు సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మర్కుక్ పోలీస్ స్టేషన్‌కు వాటర్ ప్యూరిఫైయర్ బహూకరణ

**శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం**

**- సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్**




**మర్కుక్ మే 8 (మీడియా టుడే)**

మర్కుక్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు వాటర్ ప్యూరిఫైయర్ ( నీటి శుద్ధి యంత్రం) అందజేసిన దామరకుంట సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్,ఉప సర్పంచ్ దేవి విజయ రామేష్ ,వరదరాజపురం సర్పంచ్ కిష్టయ్య, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం నిరంతరం పాటుపడుతున్న పోలీసులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని, వేసవికాలం ఎండల తీవ్రత దృశ్య ప్రతి ఒక్కరికి చల్లని మంచినీరు అందించాలనే లక్ష్యంతో, పోలీస్ స్టేషన్ కు వచ్చేవారికి, పోలీస్ సిబ్బందికి స్వచ్ఛమైన మంచినీరు అందించాలని వాటర్ ప్యూరిఫైయర్ యంత్రం అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బండారి రాజిరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**- నాచారం ప్రధాన రహదారిపై నిర్వహించిన కార్యక్రమంల**

**పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు**




**ఉప్పల్, మే 8 (మీడియా టుడే ప్రతినిధి):** ఉప్పల్ నియోజకవర్గ తొలి శాసనసభ్యులు కీర్తిశేషులు బండారి రాజిరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా నాచారం ప్రధాన రహదారిలోని ఉదయ్ కుమార్ సినీ ఫ్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, రామచందర్, నరసింహ, శ్రీనివాస్, గణేష్, రవి, ఖాదర్, బిల్డర్ శివ, యాదగిరి, వనం జయరాజ్, ఈశ్వర్, మహేష్, హరిప్రసాద్, శేఖర్, పెంటయ్య, వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవతలు అందరికి సమానం

**M R P Sఅధ్యక్షులు మొండి రమేష్**

**జగదేకపూర్ మే 8 (మీడియా టుడే)**



జగదేవపూర్ మండలం అనంత సాగర్ గ్రామంలో దుర్గామాత బోనాల పండుగ సందర్భంగా దళిత మాదిగ కులస్తులు దుర్గామాతకు బోనాలు తీసుకుపో తుండగ అదే గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు దళితులను దుర్గామాత గుడిలోకి రావద్దు అంటూ అడ్డుకున్నారు.ఈ సంఘటనపై స్పందిస్తూ అనంత సాగర్ గ్రామంలో T MAS SC ST న్యాయవాద బృందం మరియు వీ౹రూ మర్కుక్ మండల నాయకులు KVPS నాయకులు గ్రామ దళితులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో వీ౹రూ మండల అధ్యక్షులు మొండి రమేష్ మాదిగ మాట్లాడుతు దళితులను గుడిలోకి రాకుండ అడ్డుకోవడన్ని తీవ్రంగా ఖండించారు.మరోసారి కులం పేరుతో తక్కువ చేసి మాట్లాడిన జాతి ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడిన సహించబోమని హెచ్చరించారు. మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని గ్రామ సర్పంచ్ గారితో హామీ తీసుకోవడం జరిగిందన్నారు.వీ౹రూ నాయకులు ఎల్కంటి రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు మరోసారి జరుగవద్దని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఖవ్రూ నాయకులు,గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**- శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసిన**

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు**



**ఉప్పల్, మే 8 (మీడియా టుడే ప్రతినిధి):** తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 59వ జన్మదినం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దయానంద్, మూట కొండస్వామి, దొమ్మాటి కిరణ్ కుమార్, రామోజీ నరసింహ చారి, ఆర్‌కే భూపాల్, శివకుమార్ నేత, జగన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతామని తెలిపినట్లు వారు పేర్కొన్నారు.

# సెన్సస్-2027 నిర్వహణలో సమన్వయం కీలకం

**డీసీఓ భారతి హోళీకేరి - జనగణన ప్రక్రియలో పొరపాట్లకు తావు లేకుండా చర్యలు.**

**వీడియో కాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే8(మీడియా టుడే):** సెన్సస్--2027 కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ (డీసీఓ) భారతి హోళీకేరి అధికారులకు సూచించారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఛార్జ్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీసీఓ భారతి హోళీకేరి మాట్లాడుతూ సెన్సస్--2027 దేశ ప్రణాళికా రూపకల్పనకు కీలకమని తెలిపారు. పెండింగ్ పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంచాలని, డేటా నమోదు సమయంలో లోపాలు రాకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సాంకేతిక సహాయం అవసరమైన వారికి తగిన సహకారం అందించాలని తెలిపారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం పూర్తి చేసి వారికి సమగ్ర శిక్షణ అందించాలని ఆదేశించారు. మాన్యువల్స్, సూపర్వైజర్ కిట్స్, మ్యాప్స్ పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఐడీఓసీ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లాలో సెన్సస్--2027 ఏర్పాట్లు విస్తృత స్థాయిలో కొనసాగుతున్నాయని తెలిపారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల ఎంపిక, శిక్షణ, ఫీల్డ్ స్థాయి పర్యవేక్షణను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.సెన్సస్ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, డేటా ఖచ్చితత్వంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో సిపిఓ సంజీవరావు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారులకు 'ఎర్రని' భరోసా

**'లైట్ అప్ రెడ్'కు విశేష స్పందన - ఎరుపు రంగు విద్యుత్ కాంతుల్లో వెలిగిపోయిన ఖమ్మం**

**-చిన్నారుల కోసం రక్తదానం చేసిన తుమ్మల యుగంధర్, డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** తలసేమియా వ్యాధితో పోరాడుతున్న చిన్నారులకు మేమంతా ఉన్నామంటూ ఖమ్మం నగరం గొంతు కలిపింది. టీఎస్ సీఎస్ ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఇచ్చిన పిలుపుతో ఖమ్మం నగరం ఎరుపు రంగు విద్యుత్ కాంతులతో వెలిగిపోయింది. 'లైట్ అప్ రెడ్' కార్యక్రమంలో భాగంగా శుక్ర, శనివారాల్లో రాత్రి వేళల్లో తలసేమియా చిన్నారులకు భరోసాగా నిలిచేందుకు పలు భవనాలు ఎరుపు వెలుగులు విరజిమ్మాయి.

**ఎరుపు రంగు విద్యుత్ కాంతుల్లో భవనాలు**

ఖమ్మంలోని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయం, డాక్టర్ కూరపాటి చిల్డ్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, టీఎస్ సీఎస్ బిల్డింగ్, ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల భవనాలు ఎరుపు రంగు విద్యుత్కాంతులతో తలసేమియా చిన్నారులకు మేము సైతం భరోసాగా నిలుస్తాం అంటూ వెలుగులు విరజిమ్మాయి.

**ఆత్మీయంగా వేడుకలు.**

ప్రపంచ తలసేమియా దినోత్సవ వేడుకలను తలసేమియా సొసైటీలో డాక్టర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి చిన్నారులకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన ఆటపాట, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకోగా, 'ఖమ్మం టెడ్డి టీం' చిన్నారులతో కలిసి ఆడిపాడి వారిని అలరించారు.

**రక్తదానంతో స్ఫూర్తి**

ప్రపంచ తలసీమియా వేడుకల్లో భాగంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో తుమ్మల యుగంధర్, డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ స్వయంగా రక్తదానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. వీరితో పాటు 'యువం ఫౌండేషన్' సభ్యులు సుమారు 50 మంది యువకులు రక్తదానం చేశారు.

**తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ**

గత 13 ఏళ్లుగా డాక్టర్ ప్రదీప్ కుమార్ తలసేమియా చిన్నారుల కోసం చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని అన్నారు. చిన్నారులకు ఉచిత వైద్యం అందించడంతో పాటు, రక్తదాన శిబిరాలు నిర్వహించి ప్రతి నెలా రక్తాన్ని అందిస్తూ వారికి ఆత్మబంధువుగా నిలిచారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో నేను కూడా ప్రతి ఏడాది రక్తదానం చేస్తానని ప్రకటించారు. ఖమ్మం నుండే మొదటి అడుగు వేసేలా ప్రభుత్వం హెచ్‌బీ ఏ2 పరీక్షలు నిర్వహించే విధంగా కృషి చేస్తానన్నారు. అతిథులు ఖమ్మం ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ రెహానా బేగం, సెక్రటరీ డాక్టర్ కోటేశ్వరరావు, ట్రెజరర్ డాక్టర్ కూరపాటి ప్రీతి మాట్లాడుతూ తలసేమియా బాధితులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. డాక్టర్ ప్రదీప్ కుమార్ చేస్తున్న విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సీఎస్ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సనాఉల్లా,డాక్టర్ సిద్ధార్థ్, వాలంటీర్లు నరేష్, అభిషేక్, మల్లేష్ , నజీర్, మోతిలాల్, సిరాజ్ ,సుచరిత,లక్ష్మి, సుగుణ, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ బిజెపి నేతల పై డీజీపీకి బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 08 :** రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలపై డీజీపీకి బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. కరీంనగర్‌లో గురువారం మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంతో పాటు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వాహనంపై బీజేపీ కార్యకర్తలు దాడి చేసిన విషయం తెలిసిందే..ఈ అంశంపై డీజీపీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ నేతలపై దాడులను అరికట్టాలని, శాంతిభద్రతలను కాపాడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.బండి సంజయ్,ముఖ్యమంత్రి చీకటి ఒప్పందాలు, వ్యాపారాలు అందరికి తెలుసని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్‌కు అహకారం పెరిగిందన్నారు. 'మీ భాషపై మీ భాషలో చెబితే దాడులు చేస్తారా. కౌశిక్ రెడ్డి ఏమి తప్పు మాట్లాడారో చెప్పాలి. వచ్చేది మా ప్రభుత్వం. అప్పుడు బండి సంజయ్ గుజరాత్ వెళ్లి దాక్కోవాలి.అన్ని ఆధారాలను డీజీపీకి ఇచ్చాం. రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతాం అని వివేకానంద గౌడ్ హెచ్చరించారు.

**శాంతిభద్రతలు దిగజారిపోయాయి:**

**పల్లా రాజేశ్వర్ రెడ్డి.**

తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారిపోయాయని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. వెనుకబడిన రాష్ట్రాలలో ఏ విధంగా ఉన్నదో అదే తెలంగాణలో ఉందన్నారు.నచ్చని రాజకీయ పార్టీల నేతల కార్యాలయాలు, ఇళ్లపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. కరీంనగర్‌లో పోలీసుల చేతగానితనాన్ని డీజీపీకి వివరించినట్లు తెలిపారు.కౌశిక్ రెడ్డిని చంపాలని వచ్చారన్నారు. బండి సంజయ్ రెచ్చగొడితేనే కార్యకర్తలు వచ్చారని ఆయనపై కేసు నమోదు చేయాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి స్వయం ఉపాధి అవకాశాలు

**ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణిరెడ్డి**



**మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి: నాగారం మే 08**

మహిళలు స్వయం ఉపాధి రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి సాధించి సమాజంలో గౌరవప్రదంగా ఎదగడానికి ప్రభుత్వం అన్ని విధాల అవకాశాలు కల్పిస్తుందని ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఘట్కేసర్ సర్కిల్ - 06 పరిధిలోని నాగారం డివిజన్ - 05 లో గల ఎస్ఎల్ఎఫ్ - 07 వద్ద ఏర్పాటు చేసిన రోలింగ్ మరియు పాలిషింగ్ సెంటర్ ను ఆమె ప్రారంభించారు. ఈ సెంటర్ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాల పెంపు దిశగా ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళా సంఘాల అభివృద్ధి, స్వయం ఉపాధి రంగంలో ఉన్న ప్రతి మహిళలో సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో యు సి డి ప్రాజెక్ట్ ఆఫీసర్ సురేష్, సంబంధిత అధికారులు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఐలపురం నాగరాజు ముదిరాజ్

**ఇంద్రేశం మున్సిపాలిటీ సమస్యలపై మంత్రి కి వినతి**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 8 :** పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో, ఇంద్రేశం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలాపురం నాగరాజు ముదిరాజ్ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ కు పుష్ప గుచ్ఛం అందచేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మియాపూర్ నుండి పటాన్ చెరు, ఇంద్రేశం వీకర్ సెక్షన్ కాలనీ, జిహెచ్ఎంసి కాలనీ ప్రాంతాల ప్రజలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రికి ప్రత్యేకంగా వినవించారు. ప్రస్తుతం ఈ ప్రాంతాల ప్రజలు ఉద్యోగాల నిమిత్తం హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో, అలాగే విద్యార్థులు స్కూల్స్, కాలేజీలకు వెళ్లేందుకు, మహిళలు అవసరాల కోసం ప్రయాణించేందుకు తీవ్ర రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. విజ్ఞప్తిపై మంత్రి సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖ అధికారులతో వెంటనే మాట్లాడి, త్వరలోనే వీకర్ సెక్షన్ కాలనీ, జిహెచ్ఎంసి కాలనీ ప్రజలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంద్రేశం మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# బొడ్రాయి మహోత్సవ కార్యక్రమంలో -మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

**మహబూబ్‌నగర్.మే08(మీడియా టుడే):-**



మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం కేంద్రంలోని అంచన్ పల్లి గ్రామంలో శుక్రవారం బొడ్రాయి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పర్గి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. యాభై వెయ్యి రూపాయలు, అదేవిధంగా జంగంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు పది వేయిల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధికి పార్టీ ఎప్పుడు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తూ ప్రజలు పూర్తిస్థాయిలో సుఖ సంతోషాలతో గ్రామనికి చెందిన ప్రజలు చల్లగా చూడాలని కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగంరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ తనయుడు పట్లోళ్ల మహేష్ రెడ్డి. ఆలయ కమిటీ చైర్మన్ శీలం పెంటయ్య ర్యాకం కేశవులు. కోస్గి వెంకటేష్ పండు, పగిడ్యాల వెంకట్ కుందేటి లాలు శీలం ఆంజనేయులు. కోస్గి వెంకన్న తదితరాలు పాల్గొన్నారు.

# మే 10న జరగబోయే ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలి

**:దేశం కోసం మోడీ మోడీ కోసం మనం అనే నినాదంత**

**ప్రతి కార్యకర్త పనిచేయాలి**

**కోదాడ, మే 08 (మీడియా టుడే)-:**



ప్రధానమంత్రి దేశంలో మూడోసారి వెన్నకైన తర్వాత మొదటిసారి మే 10న హైదరాబాదుకు వస్తున్నారు. హైదరాబాదులోని పేరడే గ్రౌండ్ లో జరగబోయే ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని బిజెపి సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు అన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటేష్ బాబు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ గాలి వీస్తుందని రాబోయే రోజులలో తెలంగాణలో కూడా నరేంద్ర మోడీ గాలి వీస్తాదని అన్నారు. ఆదివారం హైదరాబాదులో జరిగే నరేంద్ర మోడీ బహిరంగ సభను జయప్రదం చేయడానికి ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని గుర్తు చేశారు. దేశం కోసం మోడీ- మోడీ కోసం మనం అనే నినాదంతో తెలంగాణలో బిజెపి పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పని చేయాలని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, నూనె సులోచన, కోదాడ మండల పార్టీ అధ్యక్షుడు గాదరి పుల్లారావు, అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్, ఓరుగంటి పురుషోత్తం, చిలుకూరు శ్రీనివాసరావు, జల్లా జనార్ధన్ రావు, భూమ శ్రీను, వాంకుడోత్ రమేష్ నాయక్, వార్డ్ మెంబర్ కొండయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మొసపోవద్దు

**పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరికొనుగోలు కేంద్రం ప్రారంభం**

**కుల్కచర్ల/ చౌడాపూర్,మే08 (మీడియా టుడే):**



మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిం చారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు.. రైతులు వారు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు కొనుగోలు కేంద్రలోనే అమ్ముకోవాలి దళారులను నమ్మి మొసపోవద్దుఅని అన్నారు ప్రభుత్వం నిర్ణయించిన ధర దొడ్డు రకం వడ్లకు 2389/-రూపాయలు సన్న వడ్లకు 2389o500 వందల రూపాయల బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందిఅని అన్నారు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఏల్పాటి అశోక్ కుమార్,గ్రామ సర్పంచ్ రజిత నర్సింలు సహకార సంఘ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ రెడ్ క్రాస్ డే సందర్భంగా రక్తదానం

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 08 :**




కరీంనగర్ లో శుక్రవారం వరల్డ్ రెడ్ క్రాస్ డే పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ లో రెడ్ క్రాస్ జెండా ను చైర్మన్ పెండ్యాల కేశవ రెడ్డి జెండా ఎగురవేయడం జరిగింది. కార్యక్రమము అనంతరం ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఫ్రూట్స్ డిస్ట్రిబ్యూషన్ పంపిణి జరిగినది. ఈ కార్యక్రమంలో చైర్మాన్ పెండ్యాల కేశవ రెడ్డి, ట్రెజరర్ పోరెడ్డి శ్రీహరి రెడ్డి, కమిటీ సభ్యులు ఇంజనీర్ కోల అన్న రెడ్డి మరియు ఎలగందుల మునీందర్ పాల్గొన్నారు. ఈ రోజు కరీంనగర్ ఎం.ఎల్.ఏ గంగుల కమలాకర్ జన్మదినం పురస్కరించుకొని మాజీ కార్పొరేటర్ కోల మాలతి, న్యా యావాది కోల సంపత్ రెడ్డి మరియు లిబర్టీ ఇన్సురెన్స్ ఏరియా మేనేజర్ . పి శ్రీనివాస్ మరియు సేల్స్ మేనేజర్ ఎండీ నసీరిద్దీన్ బ్లడ్ డోనేషన్ చేసినారు.

# జేబీఐఈటీలో ఘనంగా ప్లేస్‌మెంట్ డే--2026

**మొయినాబాద్, మే 8 (మీడియా టుడే)**




రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ లోని భాస్కర్ ఇంజినీరింగ్ కాలేజీలు ప్లేస్‌మెంట్ డే--2026ను ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి అతిథులను సాధారంగా ఆహ్వానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీసీఎస్ రీజన్ హెడ్ రిచర్డ్ కింగ్ చత్రగడ్డ, చేవెళ్ల జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. జీదీజూ కార్యదర్శి జె.వి. కృష్ణారావు మాట్లాడుతూ.. 2026 బ్యాచ్‌లో 95 శాతం ప్లేస్‌మెంట్లు, 5 శాతం ఉన్నత విద్యలతో 100 శాతం విజయాన్ని సాధించామని తెలిపారు. 40 కంపెనీలు క్యాంపస్‌ను సందర్శించగా, అత్యధిక ప్యాకేజ్ రూ.15 లక్షలు, సగటు ప్యాకేజ్ రూ.5 లక్షలుగా నమోదయ్యాయని చెప్పారు. 2022--2026 మధ్య 3750కి పైగా ప్లేస్‌మెంట్లు సాధించామని వెల్లడించారు. అమెజాన్, ుజూ, ఇన్ఫోసిస్, ుజూ, కియా ఇండియా తదితర సంస్థలు విద్యార్థులను ఎంపిక చేశాయి. ఈ సందర్భంగా అతిథులు విద్యార్థులకు క్రమశిక్షణ, నైతిక విలువలు, సాంకేతిక నైపుణ్యాల ప్రాధాన్యతను వివరించారు. జీదీ×జు ప్రిన్సిపల్ పి.సి. కృష్ణమాచారి స్వాగతం పలికగా డైరెక్టర్ ప్రొఫెసర్ సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు.

# మే 10 వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రధానమంత్రి సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు రావాలని పిలుపు

**-కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 08 :**

మే 10 వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరుకావాలని 12డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ అన్నారు.ఆమె కరీంనగర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మే 10.న సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరుగుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు రావాలని, వచ్చి జయప్రదం చేయగలరని కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ వేదికపై భారతదేశ గౌరవాన్ని మరింత ముందుకు తీసుకెళుతున్నటువంటి నాయకులు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా ముందుకు వెళుతున్నటువంటి పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆమె అన్నారు.మే 10 న.సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరుగుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలందరూ విచ్చేసి జయప్రదం చేయగలరని చొప్పరి జయశ్రీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మంత్రాల అనుమానంతో వ్యక్తి హత్య నలుగురికి జీవిత ఖైదు

**మీడియా టుడే గరిడేపల్లి మే8:**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో 2015లో జరిగిన దారుణ హత్య కేసులో నలుగురు దోషులకు జీవిత ఖైదు విధిస్తూ హుజూర్‌నగర్ కోర్టు తీర్పు వెలువరించింది. శుక్రవారం గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. పొనుగోడు గ్రామానికి చెందిన యెడిపాల వీరారెడ్డి, లింగారెడ్డి కుటుంబాల మధ్య భూ వివాదాలు కొనసాగుతున్నాయి. లింగారెడ్డి కుమారుడు అనారోగ్యానికి గురికావడానికి వీరారెడ్డి మంత్రాలు చేస్తున్నాడనే అనుమానంతో 19 జూలై 2015న వీరారెడ్డిని హత్య చేసి, మృతదేహాన్ని గన్ని బ్యాగులో పెట్టి పొనుగోడు రిజర్వాయర్‌లో పడేశారు.వీరారెడ్డి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం నిందితులు యెడిపాల లింగారెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సైదిరెడ్డిని అరెస్టు చేసి, ఘటనలో ఉపయోగించిన రెండు బైకులు, ఐరన్ రాడ్లు, హాక్స్‌బ్లేడ్, పార తదితర వస్తు వులను స్వాధీనం చేసు కున్నారు. కేసులో సాక్ష్యాధారాలను బలంగా ప్రవేశ పెట్టడంతో మొదటి అదనపు జిల్లా ఢ సెషన్స్ జడ్జి డాక్టర్ పి.శివరామ్ ప్రసాద్



నలుగురిని దోషులుగా తేలుస్తూ జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి రూ.1,500 జరిమానా విధిం చారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో 45 రోజుల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని న్యాయస్థానం పేర్కొంది.

# జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**అధికారుల సమన్వయ కృషితో జిల్లాను అగ్రగామిగా నిలపాలి - అక్షర మాలలో వెలిగిన ములుగు జిల్లా**

**పదో తరగతి ఫలితాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**




**ములుగు జిల్లా మే08(మీడియా టుడే)**

జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్య లక్ష్యంగా, అధికారుల సమన్వయంతో ములుగు జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలని, ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ములుగు జిల్లా అక్షర మాలలో వెలిగి ఇతర జిల్లాలకు ఆదర్శప్రాయంగా నిలవడం గర్వకారణంగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, డి ఫ్ ఓ వికాస్ మీనా లతో కలిసి జిల్లా అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి,ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాలలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అన్ని శాఖల ఉన్నత అధికారులతో సవివరంగా పురోగతిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధిని సాధించడంతో పాటు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందని, ఇందులో భాగంగా ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలను నేరుగా పరిష్కరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల స్థితిగతులపై పూర్తిస్థాయిలో ప్రత్యేక అధికారిని నియమిస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో క్లియర్ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. నూతన గ్రామపంచాయతీ భవనాలకు అంచనాలను సిద్ధం చేసి యుద్ధ ప్రతిపాదికన పూర్తిచేయాలని, గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. మౌలిక వసతులైనటువంటి కరెంటు, డ్రైనేజీ, తాగునీటి వంటి అత్యవసర పనులకు మాత్రమే నిధులకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పాఠశాలలు, వసతి గృహాలు పున ప్రారంభం అయ్యేలోపు వాటిలోని సమస్యలను మరమ్మత్తు పనులను గుర్తించి వెంటనే పరిష్కరించాలన్నారు. అటవీ ప్రాంతాలలో ఉండే గ్రామాలలో కనీస సౌకర్యాల విషయంలో అటవీ అధికారులు గిరిజనులను ఇబ్బందులకు గురి చేయవద్దని త్వరలోనే ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అంతరించిపోయే వృక్షజాతులు, వివిధ రకాల పండ్ల మొక్కలతో ప్రత్యేకంగా పార్క్ ఏర్పాటు చేసే విధంగా చూడాలని, ఎక్కువ సంఖ్యలో ఇప్ప చెట్లను పెంచే విధంగా చూడాలన్నారు. మేడారం మహా జాతరలో అద్భుతాలు సృష్టించిన మహిళా సంఘాల సభ్యులు అదే స్ఫూర్తితో రాబోయే గోదావరి పుష్కరాలకు కూడా ప్రత్యేక స్టాల్స్ నిర్వహించుకోవడానికి ముందుకు రావాలని డి ఆర్ డి ఏ ద్వారా వారికి సహాయ సహకారాలు ప్రోత్సాహం అందించడం జరుగుతుందని తెలిపారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులను అప్రమత్తంగా ఉండే విధంగా సూచనలు జారీ చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఉద్దేశిస్తూ మంత్రి మాట్లాడుతూ అక్షరమాలలో ములుగు జిల్లాను ర్యాంకులతో వెలిగించినందుకు కృషిచేసిన విద్యార్థులను, తల్లిదండ్రులను ఉపాధ్యాయులను, అధికారులను అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు ఉండే డిమాండ్ కలిగిన మంచి సబ్జెక్టులలో ఉన్నత విద్యను అభ్యసించాలని, అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుతూ తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమంలో వస్తున్న దరఖాస్తులు, ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వస్తున్న దరఖాస్తుల విషయంలో క్రమం తప్పకుండా ప్రతి మూడు రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించడం జరుగుతుందని తద్వారా ఫిర్యాదుదారులకు జవాబుదారితనం లభిస్తుందని పేర్కొన్నారు. అన్ని శాఖల వారీగా పెండింగ్లో ఉన్న ఫైల్స్ వెంటనే క్లియరెన్స్ చేసుకోవాలని అధికారులు తూ.చా తప్పకుండా సమయపాలన పాటిస్తూ సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్.జి, ఆర్డీవో వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎం పి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జగదీశ్ రెడ్డికి గరిడేపల్లిలో ఘన స్వాగతం


**మీడియా టుడే గరిడేపల్లి మే8:**

మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి కు శుక్రవారం మండల కేంద్రం గరిడేపల్లిలో బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. బీఆర్ఎస్ యువ నాయకుడు పిల్లుట్ల రఘు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి మాజీ మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయ స్వాగతం తెలిపారు.ఇటీవల బిఆర్ఎస్ నాయకులు బెల్లంకొండ అమర్ తల్లి మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి హుజూర్‌నగర్‌కు వెళ్తుండగా గరిడేపల్లి వద్ద బీఆర్ఎస్ శ్రేణులు వారికి ఘన స్వాగతం పలికాయి.ఈ సందర్భంగా పిల్లుట్ల రఘు మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజల్లో మరింత బలపడుతోందని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకుడిగా జగదీశ్ రెడ్డికి ప్రజల్లో విశేష



ఆదరణ ఉందని పేర్కొన్నారు. ఆయన వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 08 :**

రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ స్థానిక గ్రీన్ హౌస్, మంకమ్మ తోటలో వాసుదేవా హాస్పిటల్ మరియు అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 137-ఏ, కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం, మధుమేహ నిర్ధారణ పరీక్షలు, కంటి పరీక్షలు మరియు మెడికల్ క్యాంప్ నిర్వహించబడింది.ఈ క్యాంపులో సుమారు 100 మందికి షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించగా, 20 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వాసుదేవా హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ గారు తమ సొంత ఖర్చులతో ఉచితంగా మందులు మరియు షుగర్ పరీక్షలు నిర్వహించడం విశేషం.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ , డాక్టర్ సాయి మేఘన, డాక్టర్ సాయి ప్రీతం, డాక్టర్ సాయికుమార్, డాక్టర్ సునీల్ రాజ్, డాక్టర్ అశోక్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్, పులాల శ్యామ్, సాగర్ రెడ్డి, సోమవారపు వెంకన్న, సుధాకర్, ఈద కుమారస్వామి, నాగేశ్వరరావు, నాజియా, అనూష రెడ్డి, ప్రసాద్, పండుగ నాగరాజు, అచీవర్స్ వెంకటేశ్వర్లు మరియు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన డిఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన వసంత కుమారి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే8:**
జిల్లా నూతనంగా డిఆర్వోగా బాధ్యతలు స్వీకరించిన వసంత కుమారి శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నుమర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందచేశారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ డిఆర్వో వసంత కుమారికి శుభాకాంక్షలు తెలియజేసి,జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాల అమలులో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ప్రజలకు పారదర్శకంగా,సమర్థవంతంగా సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు.డిఆర్వో వసంత కుమారి జిల్లాలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

# ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో అంగన్వాడీలది కీలక పాత్ర

### టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే ప్రతినిధి.**



ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలు చేయ డం లో అంగ న్వాడి టీచర్లు, కార్యకర్తలది కీలక పాత్ర అన్నారు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సంగారెడ్డి పట్టణం లోని మహిళా ప్రాంగణం లో అంగన్వాడీ కార్యకర్తల కు స్మార్ట్ ఫోన్లను అందించే కార్యక్రమం లో నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్స్ అందించారు.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు కార్యక్రమాలు పక్కాగా అమలు చేసే విషయం లో అంగన్వాడి లది కీలక పాత్ర అన్నారు. అంగన్వాడీ లకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆన్లైన్ సేవలు పక్కాగా అమలు చేసి సంగారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, కౌన్సిలర్ లు సంగీత మహేష్ , శ్రీకాంత్ గౌడ్ , సిడిపివో లు చంద్రకళ, జయరామ్ నాయక్ లు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఫలాలు అందరికీ చేరా

**: ఎంపీ ఈటల రాజేందర్**

**ప్రభుత్వ పథకాల అమలులో కేంద్ర, రాష్ట్ర అధికారుల సమన్వయం అవసరం**

**- మేడ్చల్ జిల్లా 'దిశ' సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు దిశానిర్దేశం**



**మీడియా టుడే,?**
**మేడ్చల్ జిల్లా ప్రతినిధి(మే 08):**
ప్రభుత్వ పథకాల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేసి, క్షేత్రస్థాయిలో సామాన్య ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ శాఖల వారీగా అభివృద్ధి పనులను సమీక్షించి, అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**వైద్యం మరియు విద్యపై ప్రత్యేక దృష్టి:**
జిల్లాలో వైద్య సేవలను మరింత చేరువ చేయాలని, 10 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతాల్లో కొత్త పీహెచ్‌సీలను ఏర్పాటు చేయాలని ఎంపీ ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అన్ని ఆసుపత్రుల్లో అమలు చేస్తూ, వలస కార్మికులకు అత్యవసర చికిత్స అందేలా చూడాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మెరుగైన వసతులు కల్పించి, గర్భిణీలు, పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. అలాగే, ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత విద్య అమలయ్యేలా విద్యా శాఖ పర్యవేక్షించాలని సూచించారు.

**యువతకు ఉపాధి.. కార్మికులకు కనీస వేతనం:**
యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇచ్చి ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు వచ్చేలా చూడాలని, బ్యాంకులు బలహీన వర్గాలకు మరియు స్వయం సహాయక సంఘాలకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలని కోరారు. పరిశ్రమల్లో కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలు అందేలా కార్మిక శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లేవనెత్తిన అంశంపై స్పందిస్తూ ఎంపీ అధికారులను ఆదేశించారు.

**మౌలిక వసతులు మరియు నిధుల వినియోగం:**
జిల్లా ఖనిజ నిధులు, సీఎస్ఆర్ నిధులను కేవలం విద్య, వైద్యం మరియు అత్యవసర మౌలిక సదుపాయాల కోసమే వినియోగించాలని ఎంపీ స్పష్టం చేశారు. చెరువుల సంరక్షణ, జాతీయ రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేయాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా మున్సిపల్ అధికారులతో కలిసి పనిచేయాలని సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో స్థానిక ప్రజలకే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి (మేడ్చల్), మర్రి రాజశేఖర్ రెడ్డి (మల్కాజిగిరి), బండారి లక్ష్మారెడ్డి (ఉప్పల్), మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఐఏఎస్, మున్సిపల్ చైర్మన్లు కంటం శిరీష కృష్ణా రెడ్డి, శ్రీదేవి, జాలం రవి మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# గంగ కత్వ కాలువ ఆధునీకరణ కు ప్రభుత్వం సమ్మతి

**జగ్గారెడ్డి కోరిక మేరకు రూ.42 కోట్ల విడుదలకు ప్రభుత్వం అంగీకారం**

**3000 ఎకరాలకు గంగ కత్వ ద్వారా సాగునీరు**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే ప్రతినిధి.**
దశాబ్దాలుగా ఆధునీకరణ కు నోచుకోని నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువలి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆ శాఖ ఉన్నతాధికారుల తో సెక్రటేరియట్ లో సమావేశమైన జగ్గారెడ్డిగంగ కత్వ ఆధునీకరణ పనులకు త్వరలో సీఎం రేవంత్ రెడ్డి తో శంఖుస్థాపనసదాశివపేట మండలం సూరారం గ్రామం నుండి మొదలయ్యే నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువ ఆధునీకరణ కు జగ్గారెడ్డి చొరవతో ఎట్టకేలకు మోక్షం లభించింది. నిజాం కాలం లో నిర్మించిన ఈ కాలువ ఇప్పటివరకు మరమ్మత్తు కు నోచుకోలేదు. దశాబ్దాల పాటు మరమ్మత్తుల కోసం అధికారులు ప్రతిపాదనలు పంపుతున్న పనులకు మోక్షం కలుగలేదు. గంగ కత్వ ఆయకట్టు రైతులు , స్థానిక నేతల కోరిక మేరకు జగ్గారెడ్డి రెండు నెలల క్రితం నీటి పారుదల శాఖ అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆధునీకరణ పనుల కోసం వెంటనే కొత్త ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. కాలువ ఆధునీకరణ పనులకోసం నీటి పారుదల శాఖ అధికారులు రూ.42 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. ఆ ప్రతిపాదనలకు ప్రభుత్వం తాజాగా ఆమోదం తెలిపింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులతో సెక్రటేరియట్ లో జగ్గారెడ్డి సమావేశం అయ్యారు. గంగకత్వ కాలువకు చేపట్టబోయే ఆధునీకరణ పనులపై ఈ సమావేశం లో చర్చించారు. గంగ కత్వ కాలువ సదాశివపేట మండలం సూరారం గ్రామం లో ప్రారంభం అయ్యి 11 గ్రామాలను కలుపుతూ సదాశివపేట మండలం లోని మాచిరెడ్డి పల్లి గ్రామం వరకు సుమారు 15 కిలో మీటర్ల పొడవునా విస్తరించి ఉంది. గంగకత్వ కాలువ కు 33 చెరువుల నుండి ఫీడర్ చానల్స్ ఉన్నాయి. ఆధునీకరణ పనుల్లో భాగంగా కాలువకు లైనింగ్ పనులు చేపడతారు. కాలువ పైన అవసరం ఉన్న చోట కొత్త బ్రిడ్జి ల నిర్మాణం, పాత వాటికి మరమ్మత్తు పనులు చేస్తారు. దీనితో పాటు కాలువ పొడవునా తుములకు రిపేర్లు చేస్తారు. ఈ కాలువ పనులు పూర్తయితే 3000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చు.

**సీఎం రేవంత్ రెడ్డి తో శంకుస్థాపన**
సీఎం రేవంత్ రెడ్డి త్వరలో సంగారెడ్డి కి రానున్న నేపథ్యం లో గంగకత్వ పనులకు సైతం సీఎం తో శంకుస్థాపన చేయించేందుకు జగ్గారెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు త్వరత గతిన ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో జరిగిన సమావేశం లో అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా గంగ కత్వ పనులకు శంకుస్థాపన జరుగుతుందని జగ్గారెడ్డి అధికారులకు వివరించారు.

# ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు

**అధికార పార్టీ నాయకులు, అధికారుల అండతోనే అక్రమ నిర్మాణాలు**

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సర్కిల్ మే 08**
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర రెవిన్యూ పరిధిలోని చీర్యాల బాలాజీ ఎంక్లేవ్ లో చెరువులు, కుంటల కబ్జాలు ఆగడం లేదు. అక్రమ నిర్మాణ దారులు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ ను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అధికార పార్టీ నాయకుల సహకారంతోనే అక్రమణలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాటిని అడ్డుకోవాల్సిన అధికారులు వారికి వంతపాడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. చీర్యాల పెద్ద చెరువు సర్వే నెం. 220/3, 335, 336 గల నెంబర్లలోని ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. బిల్డర్లు బరితెగించి అక్రమ నిర్మాణాలు చేపడుతూ అమాయక ప్రజలకు అమ్ముతూ కోట్లలో సొమ్ము కాజేస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదంతా అధికార పార్టీ నాయకుల అండదండలతోనే అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయా! అని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా స్థానికులు ఫిర్యాదు చేస్తే అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారు. మళ్ళీ యధాతథంగా నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

**కలెక్టర్ ఆదేశాలు దిక్కరణ**
ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లలో గృహ నిర్మాణాలు చేపట్టవద్దని నిబంధనలు ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమార్కులకు అడ్డూ అదుపు లేకుండాపోతోంది. ప్రస్తుతం అక్కడ పదుల సంఖ్యలో ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. రెవెన్యూ అధికారులు అధికార పార్టీ నాయకులకు బయపడి అక్రమాలను కట్టడి చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత మూడు నెలలుగా ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఇరిగేషన్ అధికారులు నిర్ధారించిన రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంలో ఆంతర్యమేమిటని రెవెన్యూ, మున్సిపల్ అధికారులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లలో అక్రమ నిర్మాణాలు కొనసాగితే వర్షాకాలంలో వరద ముప్పు వచ్చే ప్రమాదముందని, హైడ్రా అధికారులు జోక్యం చేసుకొని అక్రమ నిర్మాణాలను తొలగించి చెరువులను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# రాష్ట్రంలో మొట్టమొదటి సోలార్ ప్రాజెక్ట్ జిల్లాలో ఆదర్శంగా నిలవాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ -మహిళలు ప్రభుత్వ అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలి**

**పాల ఉత్పత్తిని పెంచి, ఇందిరా మహిళా డైరీ లాభదాయకంగా నడిపేందుకు కృషి చేయాలి**



**మీడియా టుడే మధిర:**
లాభంతో కూడిన వ్యాపారం సృష్టించుకొని మరొకరికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని, ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం ఎర్రుపాలెం మండలం, రాజుపాలెం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద నిర్మాణంలో ఉన్న ఒక మెగావాట్ సామర్థ్యపు సోలార్ పవర్ ప్లాంట్ పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. సౌర విద్యుత్ ప్లాంట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులు, సాంకేతిక అంశాలు, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ప్రస్తుత పనుల పురోగతిని కలియతిరుగుతూ పరిశీలించారు. ఇంజనీర్స్, ప్లాంట్ నిర్మాణం, భవిష్యత్ విద్యుత్ సరఫరా అంశాలను జిల్లా కలెక్టర్ కు అధికారుల వివరించారు. ఖమ్మం జిల్లా మహిళ సమైక్య సభ్యురాలకు ప్లాంట్ నిర్వాహణ, ఆదాయం, వ్యయం, ఋణం తీర్చడం, పొదుపు, ఇతర మహిళాలకు ఉపాది అదాయం కల్పించడం పై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా పునరుత్పాదక శక్తిని ప్రోత్సహించడంతో పాటు మహిళా సాధికారతకు బలమివ్వడం పథకం యొక్క ముఖ్య లక్ష్యమని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చే త్వరలో ప్రారంభించుకొనే పవర్ ప్లాంట్‌కు అవసరమైన అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు. ప్లాంట్ నిర్వహణ ఎలా చేయాలనే దానిపై పూర్తి అవగాహన మహిళ సంఘాలకు కల్పించాలని సూచించారు. ప్రాజెక్ట్ పై ఉన్న భయాన్ని పోగొట్టి, నమ్మకం కలిగేట్టు శిక్షణ ఇవ్వాలన్నారు. మండల సమాఖ్యకు రోజువారీ నిర్వహణపై షెడ్యూల్ ఇవ్వాలన్నారు. రిజిష్టర్ల నిర్వహణ, రీడింగ్స్ నమోదు, ప్రతిరోజు చేపట్టాల్సిన పనులపై పూర్తి అవగాహన రావాలన్నారు. సమైక్యలకు ఆదాయ మార్గం ప్రత్యేక దృష్టి పెట్టి సోలార్ ప్యానెల్స్ శుభ్రంగా ఉంచాలని, అన్ని నిర్వహణ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రాజెక్ట్ ఖర్చులో బ్యాంక్ ఋణ సౌకర్యం కల్పిస్తూ ఇందులో సబ్సిడీ కూడా ప్రభుత్వం ఇస్తుందని కలెక్టర్ అన్నారు. నాలుగు సంవత్సరాల వరకు లోన్ నిర్వహణ ఉంటుందని, ఋణం తీరిన తర్వాత నుండి మహిళా సమైక్య సభ్యులకు ఆదాయం వస్తుందని తెలిపారు. చైతన్య మండలి మహిళా సమాఖ్యలు పదిమందికి ఉపాధి, ఆదాయం కల్పిస్తూ, నిర్వహణను పకడ్బందీగా చేపట్టి, రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఆనతరం ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా డెయిరి ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సందర్శించారు. పాల సేకరించే విధానం, నాణ్యత ప్రమాణాల ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా మహిళలకే పాడి పశువులు అందించి, పాల సేకరణ నుంచి ప్యాకింగ్, బై ప్రోడక్ట్ (వెన్నె, మజ్జిగ, పెరుగు, నెయ్యి, స్వీట్స్) ఉత్పత్తి, మార్కెటింగ్ చేసి లాభాలు పొంది మహిళలు పంచుకోనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా శక్తి యూనిట్ ల గ్రౌండింగ్ తో పాటు అవి విజయవంతంగా నడిచేందుకు అవసరమైన సహాయ, సహకారాలు, చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని, దీని కోసం మహిళలకు వ్యాపార దృక్పథం, అధికంగా లాభాలు ఎక్కడి నుంచి రాబట్టాలనే ఆలోచన సరళి రావాలని, తక్కువ రిస్క్ తో వ్యాపారాలు ఎలా చేయాలి వంటి అంశాలు మహిళలకు నేర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు..ఈ కార్యక్రమంలో డిఆర్డీవో కొండపల్లి శ్రీరామ్, రెడ్కో డిస్ట్రిక్ట్ మేనేజర్ పి. అజయ్ కుమార్, డిఆర్డీవో ఎపిడి జయశ్రీ, ఏడిఏ విజయచందర్, ఎర్రుపాలెం తహసీల్దారు ఉషాశారద, ఏఎంసి చైర్మన్ బండారు నర్సింహారావు, సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, చైతన్య మహిళా సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం ఐటీడీఏలో పాలకమండలి సమావేశాలపై నిర్లక్ష్యం



**ములుగు జిల్లా (ఏటూరునాగారం)మే08(మీడియా టుడే)**
ఏటూరునాగారం ఐటీడీఏలో పాలకమండలి సమావేశాలు నిర్వహించకపోవడంపై గిరిజన సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. 2019 తర్వాత ప్రతి నాలుగు నెలలకు ఒకసారి జరగాల్సిన పాలకమండలి సమావేశాలు ఇప్పటివరకు నిర్వహించకపోవడంతోగిరిజన సమస్యలు పేరుకుపోతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రత్యేకించి విద్యాశాఖకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కాక గిరిజన విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. మరోవైపు ఇంజినీరింగ్ విభాగాల్లో అధిక సంఖ్యలో ఖాళీలు ఉండటంతో అభివృద్ధి పనుల పర్యవేక్షణ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు మెరుగుపర్చాల్సిన అవసరం ఉన్నప్పటికీ పాలకమండలి సమావేశాలు లేకపోవడం వల్ల నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని అంటున్నారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం ఇప్పటికీ కలగానే మారిందని అభిప్రాయపడుతున్నారు

# ప్రధాని మోదీ పర్యటనతో తెలంగాణలో బీజేపీ మరింత బలోపేతం

## -కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , మే 08 :**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని కరీంనగర్ 12 డివిజన్ కార్పొరేటర్ చొప్పరీ జయశ్రీ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారంపై వీరిద్దరికి అవగాహన లేనట్లు మాట్లాడుతున్నట్టు ఉందన్నారు. శుక్రవారం కరీంనగర్ లో విలేకరుల సమావేశంలో చొప్పరి జయశ్రీ మాట్లాడుతూ.ఈ పన్నెండు ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి అందించిన సహకారంపై తాము ఎప్పుడు చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు.హైదరాబాద్‌లో ప్రధాని మోదీ సభ తరువాత తెలంగాణలో బిజెపి పార్టీ మరింత బలోపేతం అవుతామని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.ఇది ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమం కాదన్నారు.ఇది అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశమని ఆమె పేర్కొన్నారు. రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులకు మోదీ నేరుగా తెలంగాణలో శంకుస్థాపన చేయనున్నారని ఆమె తెలిపారు.ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల కంటే ముందే ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన ఖరారు అయిందని ఆమె అన్నారు. తమిళనాడులో రాజ్యాంగ బద్ధంగా ఏ ప్రభుత్వం అయినా ఏర్పాటు చేయవచ్చని కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ అన్నారు.

# 800 ఏళ్ల పురాతన శివాలయం పునర్నిర్మాణం కోసం ధర్మాగ్రహ దీక్ష

## అశోక్ నగర్ మట్టి కోటలో వేద పండితులతో ఆలయ శుద్ధి కార్యక్రమం

**వరంగల్ జిల్లా బ్యూరో మే 08,మీడియా టుడే.**
ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామంలో ఉన్న కాకతీయుల కాలం నాటి సుమారు 800 ఏళ్ల పురాతన శివాలయం కూల్చివేత ఘటనపై గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మట్టి కోట పరిసరాల్లో ఉన్న ఈ చారిత్రాత్మక శివాలయాన్ని అక్రమంగా కూల్చివేశారని ఆరోపిస్తూ, అదే స్థలంలో ఆలయాన్ని వెంటనే పునర్నిర్మించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి "ధర్మాగ్రహ దీక్ష"ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు, "శివాలయం అనేది కేవలం రాళ్లతో నిర్మించిన కట్టడం మాత్రమే కాదు. అది హిందూ సంస్కృతి, సంప్రదాయం, భక్తి, విశ్వాసాలకు నిలువెత్తు ప్రతీక. కాకతీయుల చరిత్రను మోస్తున్న ఈ పురాతన శివాలయాన్ని కూల్చివేయడం హిందూ సమాజ మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిన చర్య. ప్రభుత్వం వెంటనే స్పందించి కూల్చివేసిన అదే స్థలంలో నిధులు విడుదల చేసి శివాలయ పునర్నిర్మాణాన్ని చేపట్టాలి" అని డిమాండ్ చేశారు.అలాగే, "నర్సంపేట ప్రజల చిరకాల ఆధ్యాత్మిక ఆకాంక్ష అయిన ఈ ఆలయ పునర్నిర్మాణం పూర్తయ్యే వరకు నా ధర్మాగ్రహ దీక్ష శాంతియుతంగా కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు.దీక్షా కార్యక్రమం అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయ శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య గంగాజలంతో ఆలయ ప్రాంగణాన్ని శుద్ధి చేసి, శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. "హర హర మహాదేవ", "జై శ్రీరామ్" నినాదాలతో



ఆలయ పరిసరాలు మార్మోగాయి.ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, శివభక్త సంఘాలు, హిందూ ఐక్య వేదిక సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. గ్రామ ప్రజలు పురాతన దేవాలయాల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.శివాలయ కూల్చివేతకు బాధ్యులైన కాంట్రాక్టర్ మరియు జేసీబీ డ్రైవర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ఆలయ పునర్నిర్మాణంపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఉద్యమం కొనసాగుతుందని నాయకులు హెచ్చరించారు."చరిత్రను కాపాడాలి... శివాలయాన్ని పునర్నిర్మించాలి"అనే నినాదంతో అశోక్ నగర్ గ్రామంలో కొనసాగుతున్న ఈ ధర్మాగ్రహ దీక్ష స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# రోడ్డును ఇష్టానుసారంగా ఆక్రమిస్తే కఠిన చర్యలు



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 8**
ఆర్మూర్ పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ అధికారుల హెచ్చరిక ఆర్మూర్ పట్టణంలో రోడ్లపై దుకాణ సముదాయాల బోర్డులు, బండ్లు, వాహనాలు ఇస్తానుసారంగా పార్కింగ్ చేయవద్దని ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు సూచించారు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో రహదారులపై అక్రమంగా బండ్లు, దుకాణాల బోర్డులు, ఇస్తాను సారంగా ఏర్పాటు చేయవద్దని మున్సిపల్ అధికారులు ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. రోడ్లపై పండ్ల బండ్లు, వ్యాపార ప్రకటనల బోర్డులు, వాహనాలు పార్కింగ్ వల్ల ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నందుకు అధికారులు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్, ట్రాఫిక్ అధికారులు మాట్లాడుతూ రహదారులపై ఎలాంటి అక్రమణలు చేయకుండా దుకాణాల పరిధిలోనే దుకాణాల బోర్డులు, వ్యాపార సామాగ్రి ఉంచాలని తెలిపారు. వాహనాలను రోడ్లపై కాకుండా నిర్ణీత ప్రదేశాల్లో పార్కింగ్ చేయాలని అధికారులు తెలియజేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలతో పాటు జరిమానాలు విధిస్తామని అధికారులు హెచ్చరించారు.

# స్వేరోస్ సీనియర్ లీడర్ గురవయ్య కుటుంబానికి "భీమ్ హోం" హామీ

**చిలుకూరు :- ఏప్రిల్ 8(మీడియా టుడే )**
ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ పరామర్శ, నివాళి స్వేరోస్ సంస్థ క్రియాశీలక కార్యకర్త, ఆటో డ్రైవర్ కందుకూరి గురవయ్య స్వేరో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఆయన కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గారు పరామర్శించి, గురవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, "గురవయ్య లాంటి నిస్వార్థ కార్యకర్తలు స్వేరోస్ ఉద్యమానికి పునాదిరాళ్లు. ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూనే, సొంత ఖర్చులతో రాష్ట్రమంతా తిరిగి స్వేరో భావజాలాన్ని ప్రచారం చేశారు. భార్య మరణించినా ఇద్దరు పిల్లలను ఒంటరి తండ్రిగా పెంచిన ఆయన త్యాగం మరువలేనిది" అని కొనియాడారు. అలాగే పిల్లల చదువు బాధ్యత కూడా స్వేరోస్ సంస్థ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. "గురవయ్య ఆశయ సాధన కోసం మనమంతా పనిచేయడమే ఆయనకు నిజమైన నివాళి. ఆయన కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం" అని ప్రవీణ్ కుమార్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గయ్య స్వేరో , సీనియర్ నాయకులు చడపంగు రవి, జిల్లా అధ్యక్షుడు బొల్లికొండ వీరాస్వామి, నాయకులు కందుకూరి ఉపేందర్ , ముదిగొండ చిరంజీవి, కందుకూరి శ్రీను, ముదిగొండ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.




# 40 ఏళ్ల క్రితం రాయించుకున్న పత్రాలకు విలువ లేదా

## -దాచారం గుడి భూమి వివాదం

## -ఎల్లమ్మ ఆలయ భూమిపై న్యాయం కోరుతున్న గౌడ కులస్తులు..


**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 08 :**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండలంలోని దాచారం గ్రామంలో గౌడ సంఘానికి చెందిన ఎల్లమ్మ ఆలయ భూమి వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది.గ్రామ శివారులోని సర్వే నంబర్ 235లో ఉన్న 4.19 ఎకరాల భూమిని 30-12-1986న గ్రామ పెద్దల సమక్షంలో డబ్బులు ఇచ్చి పత్రం రాయించుకున్నామని గౌడ కులస్తులు తెలిపారు.దీనికి సంబంధించిన పత్రాలను ఆర్డీవో,కలెక్టర్‌కు అందజేసినా ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అప్పట్లో దాచారం గ్రామానికి చెందిన మంద రాజేశం గ్రామంలోని అన్ని కులాల పెద్దల సమక్షంలో రూ.2,500 తీసుకుని భూమి పత్రం రాసిచ్చాడని,ఇప్పుడు అదే భూమి నాదేనంటూ తిరగబడడం సరికాదని గ్రామ



పెద్దలు పేర్కొన్నారు.గత 40 సంవత్సరాలుగా ఈ భూమిలో ఉన్న సుమారు 500 తాడి చెట్లు,200 ఈత చెట్ల ద్వారా గౌడ కులస్తులు ఉపాధి పొందుతున్నారని తెలిపారు.ఆనాటి నుండి ఈనాటి వరకు ఈ భూమి తమ స్వాధీనంలోనే ఉందని,ఎల్లమ్మ గుడికి సంబంధించిన భూమిని వెంటనే గౌడ కులస్తుల ఆధీనంలోకి అప్పగించాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై గ్రామంలోని ఆనాటి పరిస్థితులు తెలిసిన స్థానిక ఉపసర్పంచ్ కూడా మీడియా సమావేశంలో మాట్లాడుతూ,ఈ వ్యవహారం గ్రామ పెద్దల సమక్షంలోనే జరిగిన విషయమని తెలిపారు.అధికారులు వెంటనే స్పందించి ఎల్లమ్మ ఆలయ భూమిపై తగిన చర్యలు తీసుకుని గౌడ కులస్తులకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు.

# శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి

**రాయికల్-మీడియా టుడే-మే 8:**
శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని జగిత్యాల డిఎస్పి పురుషోత్తం రెడ్డి అన్నారు. రాయికల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో బక్రీద్ పండుగ సందర్భంగా శుక్రవారం శాంతి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డిఎస్పి మాట్లాడుతూ సూచించిన ప్రత్యేక ప్రదేశంలో కుర్బాన్ చేయాలి. సోషల్ మీడియాలో అపోహలు వ్యాప్తి చేయవద్దని...రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించకూడదని స్పష్టం చేశారు. ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని...చట్టాన్ని ఎవ్వరూ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించారు.



జిల్లా సరిహద్దు ప్రాంతాలైన బెల్లాల్, బోర్నపల్లి ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రూరల్ సీఐ సుధాకర్ మాట్లాడుతూ జంతు వ్యర్థాలను మున్సిపల్ అధికారులు అందించిన కవర్లలో వేయాలని అనంతరం డంపింగ్ యార్డ్‌కు తరలించేందుకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, తహశీల్దార్ నాగార్జున, మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, ఎస్ఐ సుధీర్ రావు, ఏఈ నవీన్, కౌన్సిలర్లు రాకేష్ నాయక్, కల్లెడ చిన్న ధర్మపురి, పుర్రె శ్రీధర్, పల్లికొండ గంగాధర్, హిందూ, ముస్లిం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాయికల్-మీడియా టుడే-మే 8:**




రాయికల్ మండలం అల్లీపూర్ లో 33/11కేవీ నిర్వహణ పనుల కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు అల్లీపూర్, కిష్టంపేట్, సింగారావుపేట్, శ్రీరాంనగర్, కుర్మపల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ నవీన్ తెలిపారు. రైతులు విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరని కోరారు.

వీఎస్‌టీ కాలనీ పార్కులో అవగాహన కార్యక్రమం

# మాదకద్రవ్యాలు, మహిళల భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై చైతన్యం



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ పరిధిలోని వీఎస్‌టీ కాలనీ పార్కులో మాదకద్రవ్యాల నివారణ, మహిళల భద్రత, ట్రాఫిక్ అవగాహన, ఆన్‌లైన్ మోసాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధనంజయ్, ఎస్ఐ వెంకటయ్య ప్రజలకు పలు సూచనలు చేశారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. కాలనీ వాసులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కల్లాల నుండి ధాన్యం మక్కలను త్వరితగతిన మిల్లులకు తరలించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా**
ప్రతినిధి మీడియా టుడేమే8:కల్లాల నుండి ధాన్యం, మక్కలను త్వరిత గతిన మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మఅధికారులనుఆదేశించారు.శుక్రవారం చిట్యాల మండలం దూత్ పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని లారీ ల పైనే ఆధార పడకుండా అధికారులు కొద్ది మొత్తం ఉంటే ట్రాక్టర్ ల ద్వారా మ్యాపింగ్ చేసిన మిల్లుకు తరలించాలని తెలిపారు.వాతావరణ సూచనల ప్రకారం కల్లాలలో గన్ని సంచులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.అనంతరం చిట్యాల మండల శివారులోని బాల మురుగన్ పత్తి మిల్లును పరిశీలించి మక్కలు నిల్వ చేసుకునే విధానం పరిశీలించి వే బ్రిడ్జిని తనికి చేశారు. ఓ పి ఎం ఎస్ లో నమోదు ఎంటర్ అవడం లేదన్న సమస్యను రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పత్తి మిల్లు లో నిల్వ చేసే మక్కలను వర్షానికి తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొన్ని చోట్ల ఆన్లైన్ లో మక్క రైతుల వివరాలు ఓపిఎంఎస్ చూపించడం లేదని రైతులు జిల్లా కలెక్టర్ కు తెలుపగా వ్యవసాయ శాఖ అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రాప్ బుకింగ్ సక్రమంగా జరగక పోతే రైతులు ఇబ్బందులు పడవలసి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి మక్కా రైతుల పంట వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. మక్కలు అమ్ముకునే రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. చిట్యాల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ను తనికి చేసిన కలెక్టర్ కొనుగోలు చేసిన మక్కల బస్తాల బరువును కాంటా వేసి పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.మక్కల రైతులు తమ స్వంత ఖర్చులతో మక్కలను గోదాములకు తరలిస్తే ప్రభుత్వం గన్ని సంచుల ఖర్చు, రవాణా ఖర్చు అందిస్తుందని తెలిపారు.మార్క్ ఫెడ్ అధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని కల్లాలలోని ప్రతి దాన్య గింజ మిల్లులకు తరలించే వరకు కృషి చేయాలని సూచించారు.సిగ్నల్ సమస్య వల్ల ఆన్లైన్ లో నమోదు కావడం లేదని తెలిసి కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేసి ఆన్లైన్ నమోదుప్రక్రియనుపరిశీలించారు. అనంతరం మొగుళ్ళ పల్లి మండల కేంద్రంలోని ఆధునిక వ్యవసాయ గిడ్డంగిని పరిశీలించి నిల్వల వివరాలు గిడ్డంగి విస్తీర్ణం అడిగి తెలుసుకన్నారు. రేగొండ మండలం రూపిరెడ్డి పల్లిలో గల సహకార సంఘం భవనాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఎస్ఓ కిరణ్ కుమార్, సహకార అధికారి వాలియ నాయక్, వ్యవసాయ అధికారి బాబురావు, మార్క్ ఫెడ్ అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# జనగణన ఎలిమినేటర్లకు సెన్సస్ ఆఫ్ ఇండియా నుండి వచ్చిన మెటీరియల్ కిట్లను మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి వైస్ చైర్మన్ రాజా రమేష్ చేతుల మీదుగా పంపిణీ

**08.05.2026 హాలియా టౌన్ నల్లగొండ జిల్లా, మీడియా టుడే**



హాలియా మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరం నందు గౌరవ మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అధ్యక్షతన 11/5/2026 సోమవారం రోజున ప్రారంభం కాబోయే జనగణన కార్యక్రమంలో ఇండ్ల గుర్తింపు కార్యక్రమం మొదలు కానుంది. దీనిలో భాగంగా సెన్సస్ ఆఫ్ ఇండియా నుండి మెటీరియల్ కిట్లు రావడం జరిగింది.ఇట్టి మెటీరియల్ కిట్లను గౌరవ మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,హాలియా మున్సిపల్ కమిషనర్,కే రవీందర్ రెడ్డి చేతుల మీదుగా జనగణన ఎన్ని మరేటర్లకు పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి హాలియా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ హాలియా పట్టణ ప్రజలు మే 11 నుండి జూన్ 9 వరకు జరిగే జనగణనలో భాగంగా మీ ఇంటికి వచ్చే ఎనిమిరేటర్లకు సహకరిస్తూ జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరినారు.ఇట్టి కార్యక్రమంలో జనగనన సూపర్వైజర్లు, ఎన్ని మరేటర్లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

# నిరుపేదలకు ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

## పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### ఒక లక్ష 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసి పంపిణీ



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 8 :** ఆపత్కాల సమయంలో నిరుపేదలకు ఆపన్న హస్తం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం ఎస్ ఎన్ కాలనీకి చెందిన నగారిగారి మరియమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ క్రమంలో మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి మంజూరైన ఒక లక్ష 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసి పత్రాలను శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో రామేశ్వరంబండ కౌన్సిలర్ అంతి రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలు




**భైంసా మే 08 మీడియా టుడే ప్రతినిధి భైంసా పట్టణం**
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల11 నుండి 17 వరకు విద్యా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కర్రోళ్ల బుచ్చయ్య తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కార్యక్రమాలు ఉంటాయని వారోత్సవాలలో విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి ఉపయోగపడే కార్యక్రమలు ఉంటాయని వీటితో పాటు మెడికల్ క్యాంప్, గ్రంథాలయ జ్ఞానోత్సవం,అవగాహన కార్యక్రమాలు నిర్వహిసున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ వైద్యశాలలో సాధారణ ప్రసవం తల్లి బిడ్డ క్షేమం



**మునగాల మే 8 (మీడియా టుడే)-:** మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల నందు శుక్రవారం మునగాల గ్రామానికి చెందిన గర్భిణీ మహిళ దేవిరెడ్డి స్వప్న కు వైద్యశాల నందు విధులు నిర్వహిస్తున్న నర్సింగ్ ఆఫీసర్ జ్యోతి ఆధ్వర్యంలో ప్రాథమిక వైద్యశాల సిబ్బంది సాధారణ డెలివరీ చేయగా స్వప్న బాబుకు జన్మనిచ్చిందని తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని నర్సింగ్ఆఫీసర్ జ్యోతి తెలిపారు, గర్భిణీ మహిళా దేవి రెడ్డి స్వప్న శుక్రవారం ఉదయం నొప్పులతో వైద్యశాల నందు అడ్మిట్ కాగా, వెనువెంటనే స్పందించిన నర్సింగ్ ఆఫీసర్ జ్యోతి తన సిబ్బందితో కలిసి సాధారణ డెలివరీ చేయగా మూడు 3.8కేజీల బాబుకు స్వప్న జన్మనిచ్చిందని ,గతంలో కూడా ప్రభుత్వ వైద్యశాల నందు స్వప్నకు మొదటిసారి సాధారణ ప్రసవం ద్వారా పాపకు జన్మనిచ్చినట్లు ఆమె తెలిపారు , సాధారణ ప్రసవం ద్వారా తన భార్య కుమారుడు ఎంతో ఆరోగ్యంగా ఉన్నారని దేవిరెడ్డి స్వప్న భర్త దేవి రెడ్డి శ్రవణ్ రెడ్డి అన్నారు, వైద్యశాలలో సదుపాయాలు మరియు వైద్య సిబ్బంది గర్భిణీ మహిళల పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని వైద్య సహాయం అందిస్తున్న తీరు అభినందనీయమని, వేల రూపాయలు ప్రైవేటు వైద్యశాలలో ఖర్చుపెట్టే కన్నా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు మన గ్రామంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది సేవలను నియమించుకోవాలని కోరుతూవైద్యశాల నర్సింగ్ ఆఫీసర్ జ్యోతి, ఎమ్ ఎల్ హెచ్ పి పూజ మరియు వైద్య సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు,

# జ్ఞాన సరస్వతి దేవి విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన

## స్వర్ణభారతి ట్రస్ట్ సేవలు అభినందనీయం

### ఎంఈఓ సలీం షరీఫ్



**కోదాడ, మే 08 (మీడియా టుడే)-:** కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోఏర్పాటు చేయనున్న జ్ఞాన సరస్వతి దేవి విగ్రహ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని ట్రస్ట్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులకు జ్ఞానాన్ని ప్రసాదించే చదువుల తల్లి విగ్రహాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయడం శుభపరిణామమని, స్వర్ణభారతి ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు.?ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులలో ఆధ్యాత్మికతతో పాటు విద్యావ్యాప్తికి స్ఫూర్తినిచ్చేందుకు సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ, రాజశేఖర్,ప్రధాన కార్యదర్శి ఓరుగంటి కిట్టు, కొశాధికారి ఇరుకుళ్ళ చెన్నకేశవరావు,యదా సుధాకర్, సంధానకర్తలు వెంపటి వెంకటరమణ, పత్తి నరేందర్, గౌరవ సలహాదారులు, సరస్వతి విగ్రహ నిర్మాణం కమిటీ అధ్యక్షులు పందిరి సత్యనారాయణ , స్వర్ణ భారతి స్వయంసేవక్ సభ్యులు కొత్తూరు శ్రీనివాసరావు, దేవరశెట్టి శంకర్,మహంకాళి సత్యనారాయణ, యువజన విభాగం నాయకులు గుడుగుంట్ల సాయి,వెంపటి ప్రసాద్, బాగ్దాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ జనగణనలో ప్రతి ఒక్కరు చురుగ్గా పాల్గొనాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే8:**
స్వీయ జనగణనలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. 2027 జనగణనలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా స్వీయ గణన చేసుకునేందుకు ఈ నెల 10వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉన్నందున, అందరూ ఈ అవకాశాన్నివినియోగించుకోవాలని సూచించారు.ప్రజలు హ్ట్ప్జూం://ఒవ.ఏవఅంబం.వ్రశీజ.ఱఅ? వెబ్‌సైట్ ద్వారా ఇంటి వద్ద నుండే సులభంగా స్వీయ గణన చేసుకోవచ్చని తెలిపారు. మొబైల్ ఫోన్ ద్వారానే ఈ ప్రక్రియ పూర్తి చేయవచ్చని, నచ్చిన భాషను ఎన్నుకోవచ్చని తెలిపారు. గత నెల 26వ తేదీ నుండి ప్రారంభమైన స్వీయ గణన కార్యక్రమం ఆన్లైన్ ఈ నెల 10వ తేదీతో ముగుస్తుందని పేర్కొన్నారు.జనగణన ప్రక్రియలో భాగంగా ముందుగా స్వీయ గణన, అనంతరం గృహాల లెక్కింపు, తదుపరి పూర్తి జనగణన నిర్వహిస్తారని వివరించారు. ఈ నెల 11వ తేదీ నుండి ఎన్యుమరేటర్లుఇంటింటికి వెళ్లి హౌస్ లిస్టింగ్ చేపడతారని తెలిపారు.దేశ ప్రణాళిక, భవిష్యత్ అభివృద్ధి, అన్ని ప్రాంతాలకు సమాన వనరుల పంపిణీకి జనగణన కీలకమని కలెక్టర్ తెలిపారు. అద్దె ఇళ్లలో నివసిస్తున్నవారు కూడా తమ ప్రస్తుత నివాసం నుండే వివరాలు నమోదు చేసుకోవచ్చని సూచించారు.జనగణన సందర్భంగా అందరూ తమ కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను ఖచ్చితంగా అందించాలని కోరారు. ఈ వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, జనాభా లెక్కలకుమాత్రమే ఉపయోగించబడతాయని స్పష్టం చేశారు. కుటుంబానికి ఒక ప్రత్యేక ఎన్యుమరేషన్ ఐడి ఇవ్వబడుతుందని, దీని ఆధారంగా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని తెలిపారు.జిల్లా ప్రజలందరూ స్వీయ గణనలో పాల్గొని, జిల్లా మరియు దేశ అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు.

# వడదెబ్బ తగలకుండా జాతీయ ఉపాధి హామీ కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్. మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయించిన**

**చించల్పేట్ గ్రామ సర్పంచ్ గుడిసె అనసూయ అనంత రాములు - ఉప సర్పంచ్ బేగరి బాల్రాజ్**



**వికారాబాద్ మీడియా టుడే మే 8 :-**
నవాబుపేట మండలం పరిధిలోని చించల్పేట్ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పనులకు వెళుతున్న కూలీలకు వడదెబ్బ తగిలితే ఇబ్బందులకు గురవుతారని చించల్పేట్ గ్రామ సర్పంచ్ గుడిసె అనసూయ రాములు మాట్లాడుతూ. జాతీయ ఉపాధి హామీ పనికి వెళ్లే కూలీలు వడదెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఫీల్డ్ అసిస్టెంట్లతో తెలియజేశారు ప్రతి కూలికి ఓఆర్ఎస్ ప్యాకెట్స్ మజ్జిగ ప్యాకెట్లు అదేవిధంగా త్రాగునీటిని అందించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ తెలియజేశారు గ్రామంలో ఉపాధి హామీకి వెళుతున్న కూలీలు ఉదయము తొందరగా వెళ్లి పనులు ముగించుకొని చెట్ల కింద కూర్చోవాలని అదేవిధంగా ఎవరికైనా తల తిరిగినట్లు అయిన అనారోగ్యాలకు కారణమైతే వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్ కి తెలియజేయాలని అన్నారు. 70 సంవత్సరాలు పైబడిన వారు ఉపాధి హామీ పనులకు వెళ్లకూడదని వారికి ఏమైనా సమస్యలు వస్తే చాలా కష్టం అవుతుందని దీని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలు సహకరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చించల్పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాండురంగారెడ్డి, గ్రామ కార్యదర్శి జగదీష్. ఫీల్డ్ అసిస్టెంట్ దాసు, అనంతరెడ్డి, రామ్ రెడ్డి, అద్నాన్, గ్రామ ప్రజలు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ సాయి డెంటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**తిమ్మారెడ్డిపల్లి గ్రామ ప్రజల ఆరోగ్యమే నా లక్ష్యం...!!**

**నవాబు పేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకట్ రెడ్డి**

**గ్రామ సర్పంచ్ అంతగిరి పల్లి ప్రభాకర్**

**ప్రజలకు ఆరోగ్య సేవలు అందించిన శ్రీ సాయి డెంటల్ కళాశాల వైద్యులు**



**వికారాబాద్ మీడియా టుడే మే 8 :-**
తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ అంతగిరి పల్లి ప్రభాకర్. కాంగ్రెస్ పార్టీ నవాబుపేట మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సాయి డెంటల్ కళాశాల వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ శిబిరంలో ముఖ్యంగా దంత సమస్యలు, నోటి ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి వైద్యులు ప్రజలకు అవగాహన కల్పించారు. పళ్ళ నొప్పి, దంత క్షయం, దవడ సమస్యలు వంటి వాటిపై ప్రత్యేకంగా పరీక్షలు చేసి తగిన చికిత్స సూచనలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు, భవిష్యత్తులో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. డాక్టర్ శుచయ్ వివేక్ మాట్లాడుతూ.. యావపూర్ గ్రామంలో 105 మంది చికిత్స నిమిత్తం రావడం జరిగింది. అందులో 8 మందికి స్కేలింగ్, 12మందికి ఫిల్లింగ్ చేయటం జరిగింది. ఇంకా దంతాల పట్ల ఎలాంటి సమస్యలు ఉన్నా వికారాబాద్ లోని దంతాకళాశాలకు వచ్చి మెరుగైన సేవలు అందుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంతగిరిపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా తరచుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే శ్రీ సాయి డెంటల్ కళాశాల వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు ఈ కార్యక్రమాన్ని ఎంతో అభినందించారు. గ్రామానికి వచ్చి ఉచితంగా వైద్య సేవలు అందించినందుకు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ తరహా శిబిరాలు తరచుగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో. ఉపసర్పంచ్. తంగేడుపల్లి మల్లేష్., డాక్టర్ వివేక్, డాక్టర్ కేజీయ, డాక్టర్ శిశ్వ డాక్టర్ సుఫియాన్, డాక్టర్ నూరైన్, డాక్టర్ నౌషిన్, డాక్టర్ సబ, వీఆర్వో రవీందర్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, అటెండర్ అశోక్, గ్రామ వార్డు మెంబర్లు ఎంకేపల్లి సుమలత,కొత్త కాపు సుదర్శన్ రెడ్డి, అనంతగిరిపల్లి మహేందర్, మంగలి ప్రవళిక, లావణ్య, కే శ్రీనివాస్, ఎనక పల్లి లక్ష్మి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దుద్దుకూరి ఎల్లయ్య మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు: బత్తినేని



**కోదాడ , మే 08 (మీడియా టుడే)-:**
మున్సిపల్ పరిధిలోని తమ్మర బండ పాలెం స్థానిక సుందరయ్య కాలనీకి చెందిన దుద్దుకూరి ఎల్లయ్య మరణం తమ్మరు కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖకు తీరని లోటని కోదాడ మండల సిపిఐ కార్యదర్శి బత్తినేని హనుమంతరావు అన్నారు ఎల్లయ్య గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సందర్భంగా శుక్రవారం మృతిని నివాస గృహానికి కమ్యూనిస్టు పార్టీ నాయకులు వెళ్లి పార్థివ దేహం పై ఎర్రజెండా కప్పి పూలమాలలతో ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ఎల్లయ్య ఎనలేని కృషి చేశాడని గుర్తు చేశారు ఎల్లయ్య కుటుంబం అంతా కమ్యూనిస్టు పార్టీ ఆశయాలకు కట్టుబడి ఉందని తెలిపారు ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాదు అల్వాల్ పురం గ్రామ సర్పంచ్ పోతురాజు సత్యనారాయణ సిపిఐ వార్డు కౌన్సిలర్ రాయపూడి కాటంరాజు కొండా కోటేశ్వరరావు నిడిగొండ రామకృష్ణ బత్తినేని శ్రీనివాసరావు ఎస్కే బాబు మేస్త్రి నిలిగొండ శ్రీనివాసరావు అల్వాల గురవయ్య బొమ్మ కంటి రాంబాబు అల్వాల శ్రీను నిడిగొండ రాంబాబు పస్తం లింగయ్య,ప్రస్తం ఎల్లయ్య శీను, సద్దాం నిడికొండ రాంబాబు, మధ్యాహ్నపు శ్రీను పాస్తు సుందరయ్య, తదితరులు నివాళులర్పించారు

# ముగిసిన అఖండ హరినామ సప్త



**భైంసా మే 8 మీడియా టుడే ప్రతినిధి భైంసా** మండలం కుంసర గ్రామంలో ఏడు రోజులుగా భక్తి శ్రద్ధలతో కొనసాగిన అఖండ హరినామ సప్త శుక్రవారం ముగిసింది. గ్రామంలోని భజన మండళ్లు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి గీతాలు, హరినామ సంకీర్తనలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు.సప్త ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు, మహా హారతి, నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు మహాప్రసాద వితరణ చేపట్టారు. సమీప గ్రామాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పలు గ్రామ ప్రజలు తెలిపారు.అఖండ హరినామ సప్తవిజయవంతం కావడంలో గ్రామ యువత, మహిళా మండలి నిర్వాహక కమిటీ సభ్యులు విశేషంగా కృషి చేశారు అని తెలిపారు.

# ఉప్పల్ పీజేఆర్ ఆధ్వర్యంలో బండారి రాజిరెడ్డికి భావోద్వేగ నివాళులు

**- ఉప్పల్ గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే జ్ఞాపకం**




**ఉప్పల్, మే 8 (మీడియా టుడే ప్రతినిధి):** ఉప్పల్ నియోజకవర్గానికి దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి చేసిన సేవలను ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పూడూరి జితేందర్ రెడ్డి (ఉప్పల్ పీజేఆర్) అన్నారు.శుక్రవారం ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద బండారి రాజిరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని పూడూరి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, అభిమానులు, అనుచరులు కలిసి బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ముష్యం శ్రీనివాస్, అన్న బాలకృష్ణ, పిల్లి నాగరాజ్, చింతల నరసింహ రెడ్డి, పంగ మహిందర్ రెడ్డి, బూత్కూరి సాయి గౌడ్, కృష్ణమాచారి, జెట్టా కిషోర్, పంగా రాజేశ్వర్ రెడ్డి, రాజు లింగాయత్, సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సురేష్ నేత, అల్వాల్ నాగరాజ్, సుక్క కిరణ్, బొమ్మగోని ప్రవీణ్ గౌడ్, చిలుగూరి శ్రీకాంత్, గుండె సాయిలు, ఎమ్మడి రాంరెడ్డి, శ్యామల, జీనత్, నస్రీన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# జనాభా లెక్కలు పక్కాగా చెప్పాలి

## చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి






**చేవెళ్ల, మే 8(మీడియా టుడే):**
మున్సిపాలిటీలు, పట్టణాలు, గ్రామాల అభివృద్ధి ప్రజలు ఇచ్చే సరైన జనాభా వివరాలపైనే ఆధారపడి ఉంటుందని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి అన్నారు.జనగణన--2027 సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయం నుంచి శంకర్‌పల్లి చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటయ్యాక తొలిసారిగా రాష్ట్రంలో జనాభా లెక్కల ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ కుటుంబ వివరాలను నమోదు చేయించాలని కోరారు. ప్రజలు అందించే సమాచారం ఆధారంగానే పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు జరుగుతుందని పేర్కొన్నారు. జనాభా లెక్కల్లో నమోదు కావడం వల్ల రేషన్ కార్డులు తదితర పథకాల అమలులో ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం తప్పనిసరిగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేయించుకోవాలని సూచించారు. ర్యాలీలో మాజీ సర్పంచ్, కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, కమిషనర్ యాదగిరి, కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, అత్తెల్లి మనీషా అనంతరెడ్డి, కరికే మీనాక్షి సత్యనారాయణ, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మహిళా సంఘాల నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### - ట్రాఫిక్ డిసిపి శివమ్ ఉపాధ్యాయ

### - కీలక జంక్షన్లలో ట్రాఫిక్ పరిస్థితులపై డీసీపీ సమీక్ష

**చేవెళ్ల మే 08(మీడియా టుడే):**
ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీ శివమ్ ఉపాధ్యాయ హెచ్చరించారు. శుక్రవారం మొకిల, శంకర్‌పల్లి, చేవెళ్ల జంక్షన్లను సందర్శించిన ఆయన ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించారు. జంక్షన్ల వద్ద ట్రాఫిక్ రద్దీ, వాహనాల రాకపోకలను గమనించిన డీసీపీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. అనంతరం చేవెళ్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి డ్రింక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు విధానాన్ని పరిశీలించారు. స్టేషన్‌లోని ట్రాఫిక్ పరికరాలను తనిఖీ చేసి




వాటి వినియోగంపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చేవెళ్ల ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ సతీష్ కు డీసీపీ ఆదేశాలు జారీ చేశారు.

# కాకతీయుల కాలం నాటి శివాలయం ధ్వంసం ఘటనపై అశోక్‌నగర్‌లో ఉద్రిక్తత

## కూల్చివేసిన ఆలయ ప్రాంగణాన్ని సందర్శించిన బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి ఉమా మహేశ్వర్ రెడ్డి







**వరంగల్ జిల్లా బ్యూరో మే 08,మీడియా టుడే,**
వరంగల్ జిల్లా, ఖానాపూర్ మండలం, అశోక్‌నగర్ గ్రామం,ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో కాకతీయుల కాలం నాటి శివాలయాన్ని కూల్చివేసిన ఘటనపై రాజకీయ వేడి రాజుకుంది. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి ఉమా మహేశ్వర్ రెడ్డి శుక్రవారం అశోక్‌నగర్ గ్రామంలోని కూల్చివేసిన శివాలయ ప్రాంగణాన్ని సందర్శించారు.ఆలయ అవశేషాలను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, "పాఠశాల నిర్మాణం తప్పు కాదు. కానీ స్కూల్ నిర్మాణం పేరుతో శతాబ్దాల చరిత్ర కలిగిన దేవాలయాన్ని కూల్చివేయడం అత్యంత దుర్మార్గమైన చర్య" అని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆలయాన్ని పునర్నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.అశోక్‌నగర్‌లో ధ్వంసమైన ఈ శివాలయం కాకతీయుల కాలానికి చెందినదని, గణపతి దేవ మహారాజు కాలంలో నిర్మించబడిన చారిత్రక కట్టడమని ఆయన పేర్కొన్నారు. సుమారు 14 ఎకరాల విస్తీర్ణంలో మట్టి కోట మధ్యలో ఈ ఆలయం ఉండేదని, చుట్టూ చారిత్రక ఆనవాళ్లు ఉన్నప్పటికీ వాటిని సంరక్షించకుండా ధ్వంసం చేయడం బాధాకరమని అన్నారు."దేశంలోని ఇతర రాష్ట్రాల్లో పురాతన దేవాలయాలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటుంటే తెలంగాణలో మాత్రం దేవాలయాల కూల్చివేతలే జరుగుతున్నాయి" అని ఆయన ఆరోపించారు. గత 27 నెలల కాంగ్రెస్ పాలనలో అనేక దేవాలయాలు ధ్వంసమయ్యాయని, ఇటీవల సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం, హనుమాన్ ఆలయాల ఘటనల తర్వాత ఇప్పుడు అశోక్‌నగర్ శివాలయం కూల్చివేత చోటుచేసుకోవడం హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్య అని విమర్శించారు.ఈ ఘటనలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల అండతో కాంట్రాక్టర్ ఆలయాన్ని కూల్చివేశాడని ఆరోపించిన ఆయన, "కొన్ని ఆలయాలను దుండగులు ధ్వంసం చేస్తారు. కానీ ఇక్కడ ప్రభుత్వ యంత్రాంగం ముందుండి చారిత్రక ఆలయాన్ని నేలమట్టం చేయడం అత్యంత దురదృష్టకరం" అన్నారు.ఆలయ ప్రాంగణంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా మొత్తం ప్రాంతాన్ని రక్షిత చారిత్రక కట్టడంగా గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఈ శివాలయాన్ని పురావస్తు శాఖ ఎందుకు గుర్తించలేదో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.





# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**రాయికల్-మీడియా టుడే-మే 8:**
రాయికల్ మండలం మూటపల్లి గ్రామంలో 20లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి...12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్, డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం రంగు ధనుశ్రీ వంశీల ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై...చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న పిల్లలకు నాణ్యమైన విద్యా అంగన్వాడిలతో సాధ్యం అవుతుందని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని..రైతు భరోసా 2ఎకరాలకు నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయటం జరిగిందని అన్నారు. గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ సమస్య సత్వర పరిష్కారం కోసం అధికారులకు ఫోన్ ద్వారా తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగెం కీర్తన రమేష్, ఉపసర్పంచ్ రాజ్ కుమార్, ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, తహశీల్దార్ నాగార్జున, నాయకులు గన్నె రాజిరెడ్డి, కోల శ్రీనివాస్, బెజ్జంకి మోహన్, సురేందర్ నాయక్, ప్రసాద్, తిరుపతి, రాజేశం, ఆరె శ్రీనివాస్, పవన్, హనుమంత రెడ్డి, దామోదర్, వేణు, రాజేందర్ రెడ్డి, రఘు, నాసిర్, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.



# మురుగు నీరు వెళ్ళేందుకా... ఆపేందుకా..

**రాయికల్-మీడియా టుడే-మే 8:**



రాయికల్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న మురుగు కాలువ పనులు ఇష్టారీతిన జరుగుతున్నాయి. కాలువ మద్యలో విద్యుత్ స్తంభం ఉన్నాగాని నిర్మాణ పనులు చేయడం విడ్డురంగా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. అయ్యప్ప దేవాలయ సమీపంలో నిర్మిస్తున్న మురుగు కాలువ మధ్యలో విద్యుత్ స్తంభం ఉన్న కూడా తొలగించ కుండానే పనులు చేస్తున్నారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రి వెనుక నిర్మించిన మురుగు కాలువ మధ్యలో రెండు విద్యుత్ స్తంభాలు ఉండగా పనులు పూర్తి చేశారు....కాలనీ వాసులు పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటికి వాటిని తొలగించలేదు. ఇప్పుడు నూతనంగా నిర్మిస్తున్న పనులలో కూడా అధికారులు అదే నిర్లక్ష్యం చూపిస్తున్నారు. ఇకనైనా సంబంధిక అధికారులు స్పందించి మురుగు నీరు వెళ్లేలా నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మోదీ సభ జయప్రదం చేయాలి

### - బీజేపీ జిల్లా కార్యదర్శి గౌండ్ల కృష్ణ గౌడ్ పిలుపు

**చేవెళ్ల, మే 8 (ప్రజా జ్యోతి):**



హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో మే 10 న నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గౌండ్ల కృష్ణ గౌడ్ కోరారు. సభకు భారీ ఎత్తున కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చేలా నాయకులు ముందుండి పనిచేయాలని సూచించారు. శుక్రవారం చేవెళ్లలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. దేశ అభివృద్ధిలో ప్రధాని మోదీ నాయకత్వం కీలకమని పేర్కొన్నారు. ప్రజల్లో బీజేపీపై ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందని, మోదీ నాయకత్వానికి దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందని అన్నారు. సభ విజయవంతం కోసం గ్రామ స్థాయి నుంచే ఏర్పాట్లు చేపట్టాలని, ప్రతి కార్యకర్త బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. . పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఇళ్లు కట్టాలి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**అమరావతి, మే 8**
సంతృప్త స్థాయిలో అందరికీ ఇళ్లు ఇవ్వాలని... అవసరమైన వారికి ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి క్రమబద్ధీకరించడం వంటి అంశాలపై ప్రభుత్వ యంత్రాంగం ఫోకస్ పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. 2027 చివరి నాటికి రీ-సర్వే పూర్తి చేయడంతోపాటు... 22ఏ భూముల సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. 7వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో భాగంగా రెండో రోజున సీఎం చంద్రబాబు సంక్షేమ శాఖలు, రెవెన్యూ, హౌసింగ్, సమ్మర్ యాక్షన్ ప్లాన్ వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఆగస్టు 15లోగా 2.50 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు జరగాలి. డిసెంబర్ నాటికల్లా మరో 2.38 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. 2027 డిసెంబర్ నాటికి మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం. 2 లక్షల మందికి ఇంటి జాగాలు అవసరం అవుతాయని అంచనా. 3 సెంట్లు గ్రామాల్లో, 2 సెంట్లు అర్బన్ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉంది. లబ్దిదారులు అంగీకరిస్తే... ప్రస్తుతం ఉన్న వారికి అదే లే అవుట్లల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వండి. ఇబ్బందులు లేని చోట భూసేకరణ, సమీకరణతో ఇళ్ల స్థలాలు ఇవ్వండి. ప్రభుత్వ భూములు, కొండ ప్రాంతాల్లో నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలి. ఇళ్ల క్రమబద్ధీకరణలో ఏమైనా ఇబ్బందులు వస్తే కెబినెట్ కు పంపాలి... మేం ఆమోదిస్తాం. ఇళ్ల క్రమబద్ధీకరణ పూర్తి చేయగలిగితే... విజయవాడలో 60 వేల మందికి, విశాఖలో 30 వేల మందికి లబ్ది చేకూరుతుంది. గుంటూరులో 22ఏ భూముల సమస్యలను పరిష్కరించాలి. వచ్చే కలెక్టర్ల సమావేశంలోగా 22ఏ పెండింగ్ ఉండకూడదు. భూవివాదాల్లో అతిపెద్ద లిటిగెంట్ రెవెన్యూ విభాగమే. 4 లక్షలకు పైగా భూవివాదాల కేసులు పెండింగులో ఉన్నాయి. ఖాళీగా ఉన్న డీఆర్వోలు, ఆర్డీవోల స్థానాలకు త్వరలో పోస్టింగ్స్ ఇస్తాం. జిల్లా కార్యాలయాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపడదాం. రీసర్వే ప్రక్రియను 2027 మార్చిలోగా పూర్తి చేయాలి... పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా జారీ కావాలి."అని సీఎం ఆదేశించారు.

**కమిషన్ నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు**
"బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చాలనే డిమాండ్ ఉంది... దీనిపై కేంద్రంతో మాట్లాడతాం. కేంద్రం నుంచి అనుమతులు వచ్చేలోపు ఉద్యోగాలు మినహా ఎస్సీలకు వర్తింప చేసే ప్రతి ప్రయోజనాన్ని బుడగజంగాలకు వర్తింప చేయాలి. రాష్ట్రంలో బీసీ కులాల వెనుకబాటుతనంపై అధ్యయనం చేయడానికి ఓ ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేశాం. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల్లో తగిన రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు చేపడతాం. బీసీ హాస్టళ్లల్లో ఆర్వో యూనిట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం... హాస్టళ్లకు మరమ్మత్తులు చేపట్టాం. ముస్లిం జనాభా ఉన్న చోట 175 నియోజకవర్గాల్లోనూ రూరల్ ఆటోనగర్ లు ఏర్పాటు చేస్తే ఓ పారిశ్రామిక వాడ సిద్ధం అవుతుంది. వక్ఫ్ బోర్డు స్థలాల్లో ఈ పారిశ్రామికవాడలను మైనారిటీల కోసమే ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలి... జీవనోపాధి హబ్‌లుగా వీటిని అభివృద్ధి చేయాలి. జలధార, పశుగ్రాసం సహా వివిధ కార్యక్రమాలను కేంద్ర పథకాలతో ఇంటిగ్రేట్ చేసి అమలు చేయాలి. ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేలా అధికారులు కృషి చేయాలి. విద్య, వైద్యం, విద్యుత్ ఖర్చుల నుంచి ప్రజలకు ఊరట కలిగించేలా అధికారులు చొరవ చూపాలి. ప్రభుత్వ పథకాలు.. ప్రభుత్వ చేపట్టే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రజలకు లబ్ధి కలుగుతుందనే అవగాహన పెంచాలి. కలెక్టర్ల సమావేశాలు... సమీక్షలు... గంటల తరబడి మీటింగులు అన్నీ ప్రజల కోసమేననే అంశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. పేద, మధ్య తరగతి, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది. విద్య, వైద్యం, సామాజిక అభివృద్ధి విషయాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాం. ఎన్ఐటీ, ఐఐఎం, ఐఐటీ లాంటి ప్రఖ్యాత సంస్థల్లో బడుగులకు, పేదలకు సీట్లు దక్కించుకునేలా పని చేయాలి. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు అందరికీ సమన్యాయం జరగాలి. అన్ని వర్గాల యువతకూ నైపుణ్యాభివృద్ధి జరగాలి. 11 లక్షల మందికి పైగా కుటుంబాలను పీ4 కింద అడాప్ట్ చేసుకున్నాం. విద్యతో పాటు ఆర్థిక చేయూత, ఉపాధి ఉద్యోగం లాంటి అంశాలతో పాటు జీవన ప్రమాణాలు మెరుగుపడాలి. 10-20 ఫార్ములాతో పీ4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. మన రాష్ట్రానికి సౌర విద్యుత్ ఓ గేమ్ చేంజర్, ఎస్సీ,ఎస్టీలు, బీసీలకు రాయితీపై సోలార్ రూఫ్ టాప్ ఇస్తున్నాం. ప్రజలకు విద్య కోసం పెడుతున్న ఖర్చు తగ్గించాలి. విద్యా శాఖ ఇటీవల కాలంలో చక్కగా పని చేస్తోంది... ప్రభుత్వ స్కూళ్లల్లో అడ్మిషన్లు పెరిగాయి. ప్రజలు వైద్యంపై పెట్టే ఖర్చును కూడా గణనీయంగా తగ్గించాలి. మెరుగైన వైద్యం అందించాలి. విద్యుత్ ఛార్జీలు తగ్గేలా చేస్తే పేదవారికి మెరుగ్గా ప్రయోజనాలు అందుతాయి. సంక్షేమం, సాధికారిత అనేది నిరంతర కార్యక్రమంగా కొనసాగాలి. జల్ జీవన్ మిషన్ ద్వారా సురక్షితమైన తీర్చిదిద్దాలి.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103